ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 206 పేజీలు: 10+4 వెల: 6.50


హత్యాచారం కేసులో మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు

కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు సిబిఐకి అనుమతి

5లో

## అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలు ప్రోరోగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు23:** జూలైలో 23 నుంచి 9 రోజుల పాటు సాగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రోరోగ్ అయ్యాయి. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం సాయంత్రం ప్రోరోగేషన్ నోటిఫికేషన్ జారీ చేశారు. జూలై 23 నుంచి అసెంబ్లీ సమావేశాలు సాగగా, 24వ తేదీనుంచి మండలి సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలను సవరించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రభుత్వ తీర్మానం అమోదం పొందింది. ఐదు బిల్లులకు ఆమోదం లభించింది. రెండు స్వల్పకాలిక చర్చలు జరిగాయి. 65 గంటల 33 నిమిషాల పాటు నిర్వహించగా, రెండు ప్రశ్నలపై స్వల్పకాలిక చర్చ చేశారు. జూలై 23 నుంచి ఆగస్టు 2 వరకు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. తెలం గాణ పూర్తి స్థాయి బడ్జెట్ రూ.2,91,191 కోట్లతో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. కాగా, శాసనమండలి సమావేశాలు జులై 24 నుంచి ప్రారంభంకాగా, 6 రోజుల పాటు సాగింది. మొత్తం 20 గంటల పాటు సాగింది. 9 స్టార్డ్ ప్రశ్నలు,5 స్టార్డ్ ప్రశ్నలకు సమాధానం లభించింది. ఎమ్మెల్సీలు 45 ప్రసంగాలు చేశారు. 5బిల్లులకు శాసనమండలి చర్చించి ఆమోదించింది.



2లో

శుక్రవారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ ఆత్మీయ ఆలింగనం దృశ్యం

## ఉక్రెయిన్, రష్యా శాంతికి కదలండి

భారత్ చేయూత ఇస్తుంది: ప్రధాని మోడీ

కీవ్‌లో జెలెన్‌స్కీతో చర్చలు

# 'స్పీడ్'గా 19 ప్రాజెక్టులు

ప్రతిష్టాత్మక పనులపై సిఎం రేవంత్ స్వయంగా సమీక్ష

ఆలస్యం లేకుండా నేరుగా అవసరమైన నిర్ణయాలు

అభివృద్ధి పనుల సమాచారం ఎప్పటికప్పుడు ఆన్‌లైన్

ప్రాజెక్టులు, పనులకు ప్రత్యేక ప్రణాళికలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు23:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పనులు, కార్యక్రమాలను వేగవంతం చేసేందుకుఈ నిర్ణయం తీసుకుంది. 19 ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం 19 ప్రాజెక్టులపై స్పెషల్ ఫోకస్ పెట్టింది, ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపడంతో పనులను వేగంగా పూర్తి చేసే సంకల్పం తీసుకున్నారు. స్పీడ్ పరిధిలోకి తీసుకొస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిసియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) పేరుతో సరికొత్త కార్యాచరణ చేపట్టింది. దీనిని కూడా హైడ్రా తరహాలో తీసుకొచ్చింది. చేస్తున్న అభివృద్ధి పనుల సమాచారం ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచనున్నట్లు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 19 ప్రాజెక్టులు,పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా వీటిని సమీక్షిస్తారు. సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సమావేశమవుతారు.

ఈ పనులన్నింటినీ నిర్ణీత వ్యవధిలో సమర్థవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. 'స్పీడ్' నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా పనులు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సిఎం సమావేశమవుతారు.

రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ప్రమాణికమైన మౌలిక సదుపాయాల కల్పనలో వివిధవిభాగాల మధ్యఉన్న అడ్డంకులు, అవరోధాలన్నింటినీ అధిగమించేందుకు 'స్పీడ్' ప్రత్యేకచొరవ ప్రదర్శిస్తుంది. >>2



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర క్రీడామంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయిన సిఎం రేవంత్, డి.సిఎం భట్టి

## స్పోర్ట్స్ వర్సిటీకి సాయం చేయండి

క్రీడా సంస్థల అప్‌గ్రేడేషన్ డిపిఆర్‌ను ఆమోదించండి: కేంద్ర క్రీడలమంత్రి మన్సుఖ్ మాండవీయతో సిఎం రేవంత్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు 23:** జాతీయ,అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులన్నీ తెలంగాణలో ఉన్నాయని, భవిష్యత్తులో నిర్వహించనున్న ఒలింపిక్స్‌తో పాటు ఇతర అంతర్జాతీయ, జాతీయ క్రీడలు నిర్వహించే అవకాశాన్ని >>2

## నా ఇల్లు అక్రమమైతే కూల్చేయండి

● హైడ్రా కమిషనర్‌ను ఆదేశిస్తున్నా ● బిఆర్ఎస్ బురదజల్లితే సహించను ● ప్రభుత్వ స్థలాల రక్షణకే హైడ్రా ● రేషన్, హెల్త్ కార్డులు వేర్వేరు ● మీడియాతో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** హిమాయత్‌సాగర్ ప్రాంతంలో ఎఫ్‌టిఎల్ పరిధిలో తనకు ఫామ్‌హౌస్ ఉందని బిఆర్ఎస్ వాళ్లు బురద జల్లుతున్నారని, తన ఇల్లు అక్రమంగా ఉంటే వెంటనే కూల్చివేయాలని హైడ్రా కమిషన్‌ను ఆదేశిస్తున్నానని మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అధికారులకు బదులు బిఆర్ఎస్‌వాళ్లే వెళ్లి కొలవాలని ఆక్రమమని తేలితే కూల్చేసుకోండని కెటిఆర్,హరీశ్‌రావులకు సవాల్ విసిరారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త టేపు కొనుక్కొండి రండి, నా ఇల్లు ఎఫ్‌టిఎఫ్, బఫర్ జోన్‌లో ఉంటే కూల్చేయండి అన్నారు. హైడ్రా ప్రభుత్వ స్థలాల రక్షణ విషయంలో, కీలకంగా వ్యవహరిస్తుందని, హైడ్రాను తాము ఓ మంచి ఉద్దేశంతో తెచ్చామని, ఎఫ్‌టిఎల్ భఫర్ జోన్‌లలో కట్టడాల మీద కోర్టు అనేక సార్లు సూచనలు చేసినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. అవన్నీ గత ప్రభుత్వం హయాంలో జరిగిన నిర్మాణాలేనని, ఎఫ్‌టిఎల్,బఫర్ జోన్ పరిధిలోని నిర్మాణాలను అనమతించేది లేదన్నారు.

మార్పు కావాలి అంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమవుతుందని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటితో మీ కళ్ల ముందుకు వెళ్తున్నామన్నారు. రూ.719వేల కోట్ల రాష్ట్ర ప్రభుత్వ అప్పుల్లో ఉన్న వంద రోజుల్లో ఐదు హామీలు అమలు చేశామన్నారు. హామీలు ఇవ్వక ముందు మూడు లక్షల కోట్లు అప్పు ఉందని అనుకున్నామన్నారు. క్యాబినెట్ మంత్రులు కూర్చుని అప్పులు ఎన్ని అని చూస్తే రూ.7.19వేల కోట్లు ఉంది అన్నారు. ధనిక రాష్ట్రం అని కెసిఆర్ >>2



## రుణ మాఫీకి ప్రత్యేక యాప్

వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** కుటుంబ నిర్ధారణ లేని వ్యవసాయ రుణాల మాఫీ నిమిత్తం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో 2 లక్షల రూపాయలలోపు కుటుంబ నిర్ధారణ లేకుండా 4,24,873 ఖాతాలు ఉన్నాయని, వాటి సమాచారాన్ని ఈ యాప్ ద్వారా సేకరించనున్నట్లు చెప్పారు. అధికారులు రైతుల వద్దకు వెళ్లడంతో పాటు, రైతు వేదికలు, కార్యాల >>2

## రూ. 300కే ఫైబర్ కనెక్షన్!

టి ఫైబర్ వడ్డీ రహిత రుణం రూ. 1779 కోట్లు ఇవ్వాలని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కోరిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు23:** తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లోని 63లక్షల గృహాలు,పట్టణ ప్రాంతాల్లోని 30లక్షల గృహాలకు నెలకు రూ.300కే ఫైబర్ కనెక్షన్ కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర టెలికం,కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలియజేశారు. కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం కలిశారు. టి-ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు,మండలాలు,జిల్లాలకు ఆప్టికల్ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా కనెక్టివిటీని కల్పించడం తమ ఉద్దేశమని కేంద్ర మంత్రి సింధియాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు.

65,500 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ (గవర్నమెంట్ టు గవర్నమెంట్),జీ2సీ(గవర్నమెంట్ టూ సిటిజన్) కనెక్టివిటీ కల్పించడంతో పాటు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 63లక్షల గృహాలు,పట్టణ ప్రాంతాల్లో 30లక్షల గృహాలకు నెలకు కేవలం రూ.300కే ఇంటర్నెట్,కేబుల్ టివి, ఈ-ఎడ్యుకేషన్ సేవలు అందించాలని తమ ప్రభుత్వం యోచిస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి సిఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో 300 రైతు వేదికలకు టి-ఫైబర్ ద్వారా రైతు నేస్తం కార్యక్ర మాన్ని ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోందని తెలిపారు. సాంఘీక సంక్షేమ పాఠశాలలకూ టి- ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తున్నా మని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రూ.1779 కోట్ల పెట్టుబడులతో ప్రతిపాదించిన టి-ఫైబర్ ప్రాజెక్టు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.530 కోట్లను వివిధ ఆర్థిక సంస్థల ద్వారా సమీకరించిందని కేంద్ర మంత్రికి సిఎం తెలియజేశారు. మొత్తం పెట్టుబడి >>2

## పిసిసిపై ఢిల్లీలో జోరుగా కసరత్తు



మహేష్ కుమార్ గౌడ్



మధుయాష్కి గౌడ్

బిసి నేతపైనే పార్టీ అధిష్ఠానం మొగ్గుచూపుతున్నట్లు సమాచారం

మహేష్ కుమార్ గౌడ్, మధుయాష్కి గౌడ్ పేర్లపై చర్చ

కేబినెట్ విస్తరణపైనా కసరత్తు

ఖర్గే, రాహుల్‌తో సిఎం రేవంత్ రెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు23:** తెలంగాణ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడి మార్పుపై దాదాపు సస్పెన్షన్‌కు తెరపడిందని అంటున్నారు. బిసి నేత వైపే అధిష్ఠానం మొగ్గు చూపిందనిఅంటున్నారు. బిసినేత,ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్‌కు అప్పగించినట్లేనని భావిస్తున్నారు. మరో బిసి నేత,అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన మధుయాష్కీగౌడ్‌క ఇస్తారని అంతా భావించారు. అంతకు ముందు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేరు సైతం వినిపించింది. అయితే ముఖ్యమంత్రిగా రెడ్డి, డిప్యూటీ సిఎంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఇప్పటికే కీలక బాధ్యతల్లో ఉండటంతో బిసి సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్‌గౌడ్‌కు పార్టీ పగ్గాలు ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తోందని ప్రచారం జరుగుతోంది.

ఢిల్లీలో ఎఐసిసి కార్యాలయంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే,అగ్రనేత రాహుల్ గాంధీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారంనాడు భేటీ అయ్యారు. సమావేశంలో డిప్యూటీసిఎం భట్టి,పలువురు మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. పిసిసి అధ్యక్షుడి మార్పు, మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు, పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు సమాచారం. పిసిసి కొత్త అధ్యక్షుడి ఎంపిక,మంత్రివర్గ >>2

## ఈస్ట్ హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

15వేల ఎకరాల్లో ఫార్మాహబ్ ఏర్పాటు

ఔటర్ వరకు మెట్రో రైలు: క్రెడాయ్ ప్రాపర్టీ షోలో మంత్రి శ్రీధర్‌బాబు

సంఘీ సిటీ స్టాల్‌ను ప్రారంభించి అభినందించిన మంత్రి




శుక్రవారం ఉప్పల్‌లో క్రెడాయ్ ప్రాపర్టీషోలో సంఘీ సిటీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు. చిత్రంలో 'వార్త' సిఎండి గిరీష్ సంఘీ, ఆశిష్ సంఘీ, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త :** గ్రేటర్ హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఉప్పల్ భగాయత్‌లోని నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, క్రెడాయ్ సంస్థ అధ్యక్షుడు వి.రాజశేఖర్‌రెడ్డి, ఎలక్ట్ ప్రసిడెంట్ జైదీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండారి జగన్నాథరావు, ఉపాధ్యక్షులు సిజి మురళీ, ఎం.శ్రీకాంత్, ప్రదీప్‌రెడ్డి, రాంబాబు, కోశాధికారి మనోజ్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులు నితీష్ రెడ్డి, క్రాంతికిరణ్‌రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఇటీవల అమెరికా పర్యటన విజయవంతం అయ్యిందని, రాష్ట్రానికి 31వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఐటి, ఫార్మా రంగాలను అభివృద్ధి చేస్తున్నామని, ఈస్ట్ హైదరాబాద్‌లో ఫార్మా హబ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఫార్మా సిటి ఏర్పాటు ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యం సాధించిన యువత అందుబాటులో ఉంటారని, రియల్ ఎస్టేట్ రంగానికి వీరు ఎంతో ఉపయోగపడుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రెడాయ్ లెక్కల ప్రకారం ఒక్క ప్రాపర్టీ షో నిర్వహిస్తే రూ.270 కోట్ల కొనుగోలు జరిగాయని, 6.8 మిలియన్ చదరపు గజాలు కొనుగోలు చేశారని తెలిపారు.

**అవుటర్ రింగ్ రోడ్డు వరకు మెట్రో :**

హైదరాబాద్ నగరం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నగరం చుట్టూ ఉన్న అవుటర్ రింగ్ రోడ్డు అన్ని వైపులకు మెట్రో రైలు విస్తరిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఇప్పటికే హైటెక్‌సిటి ప్రాంతం అభివృద్ధి చెందిందని, ఈస్ట్, నార్త్, సౌత్ వైపు కూడా రహదారులు, ఫైవ్‌స్టార్‌హోటల్స్, ఇతరమాల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వచ్చే మార్చి లోగా >>2

## జనాదరణలో చంద్రబాబు టాప్-5

తొలుత యుపి సిఎం ఆదిత్యనాథ్, తరువాత వరుసగా కేజ్రీవాల్, మమత, స్టాలిన్

3లో



## నేపాల్ నదిలో పడిపోయిన భారత్ ప్రయాణికుల బస్సు

18 మంది దుర్మరణం, కఠ్మాండుకు వెళ్తుండగా దుర్ఘటన

5లో





పోలెండ్ నుంచి రైలులో వచ్చిన ప్రధాని మోడీకి కీవ్ స్టేషన్ వద్ద ఘనంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం

# ఉక్రెయిన్, రష్యా శాంతికి కదలండి

**కీవ్, ఆగస్టు 23:** ఉక్రెయిన్ రష్యా మధ్య నెలకొన్న వివాదాన్ని చర్చలు, దౌత్యమార్గాల్లోనే పరిష్కరించుకోవాలని భారత్ వైఖరిని ప్రధానిమోడీ స్పష్టం చేసారు. ఇరుదేశాలు సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఇందుకోసం అన్నివిధాలా సాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని వెల్లడించారు యుద్ధం కొనసాగుతున్న వేళ ఉక్రెయిన్‌లో పర్యటించిన ప్రధానిమోడీ ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో అనేక విషయాలపై చర్చించినట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భాగస్వామ్య పక్షాలమధ్య వాస్తవిక సంప్రదింపులు అవసరమని పునరుద్ఘాటించింది. మోడీ వెంట విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తోపాటు జాతీయభద్రతా సలహాదారు అజిత్‌దోవల్ కూడాఉన్నారు. ఉక్రెయిన్‌లో సాధ్యమైనంత సత్వరమే శాంతిని నెలకొల్పేందుకు అన్ని విధాలుగా సహరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మోడీ స్పష్టంచేసారని తెలిపారు. భేటీ సందర్భంగా సైనిక స్థితిగతులు, ఆహార ఇంధనభద్రతతోపాటు శాంతిని నెలకొల్పే మార్గాలపై ఇరువురునేతలు సుదీర్ఘంగా చర్చించినట్లు విదేశాంగమంత్రి తెలిపారు. మరోవైపు గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో తన భాగస్వామ్యం కొనసాగించాలని భారత్‌ను ఉక్రెయిన్ కోరిందని విదేశాంగమంత్రి తెలిపారు. సమస్య పరిష్కారం కోసం ఇరుపక్షాలు పరస్పరం చర్చించుకోవాల్సిన అవసరం ఉందని భారత్ తన అభిప్రాయం చెప్పిందని జైశంకర్‌అన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించుకునేందుకు ఇరువురునేతలు తమ సంసిద్ధతను వ్యక్తంచేసారని చెప్పారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జులైలో మోడీ జరిపిన చర్చల వివరాలను జెలెన్‌స్కీకి వివరించారని అన్నారు.

**రెండుదేశాలమధ్య నాలుగు ఒప్పందాలు**

జెలెన్‌స్కీతో భేటీ క్రమంలో భారత్ ఉక్రెయిన్‌ల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరాయి. వ్యవసాయం, ఆరోగ్యం, సంస్కృతి, మానవతా సాయం అంశాలపై పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలతోపాటు వాణిజ్యం, ఆర్థిక అంశాలు, రక్షణ రంగం, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, విద్య అంశాలపై ఇరువురునేతలమధ్య చర్చలు జరిగాయని యుద్ధానికి సంబంధించే ఎక్కువ మాట్లాడుకోవడంజరిగిందనివిదేశాంగశాఖ వెల్లడించింది.

# 10 గంటలు రైలుప్రయాణం

**కీవ్, ఆగస్టు 23:** పోలండ్‌లోపర్యటన ముగించిన ప్రధానిమోడీ అత్యంత భద్రతతో కూడిన ప్రత్యేక రైలులో సుమారు 10గంటలపాటు ప్రయాణించి కీవ్‌కు చేరుకున్నారు. కీవ్‌లోని భారత సంతతి ప్రజలు రైల్వేస్టేషన్‌వద్దమోడీకి భారత పతాకాలు చేతబూని స్వాగతం పలి కారు. ఉక్రెయిన్‌లోని ఇస్కాన్ బృందసభ్యులు కూడా మోడీ పర్యటనకు హాజరయ్యారు. అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మోడీకి స్వాగతం పలికారు. వారిద్దరూ ఆత్మీయ ఆలింగనంచేసుకున్నారు. 1991లో సోవియట్ యూనియన్‌నుంచి విడిపోయి ఉక్రెయిన్‌గా ఏర్పడితన తర్వాత భారత ప్రధాని ఆ దేశం సందర్శించడం ఇదే తొలిసారి. జెలెన్‌స్కీ స్వాగతం పలికి మోడీని తమ అధ్యక్షభవనం లోకి తోడ్కొని వెళ్లారు. తర్వాత చిన్నారుల గౌరవార్థం నిర్మించిన డాక్యుమెంటరీని జెలెన్ స్కీతో కలిసి ప్రధానిమోడీ వీక్షించారు. అలాగే రాజధాని నగరం క్యీవ్‌లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రధాని నివాళులర్పించారు. ఈసందర్భంగా భారత సంతతికి చెందిన కుటుంబాలు ప్రధాని మోడీతో కరచాలనంచేసేందుకు పోటీపడ్డారు. తమతమ మొబైల్ కెమేరాల్లోప్రధానితో వీడియోలు తీసుకున్నారు. పోలెండ్‌నుంచి రెయిల్ ఫోర్స్ వన్‌లో ప్రధాని మోడీ కీవ్‌కు చేరారు. పదిగంటలపాటు ఆయన రైలులోప్రయాణించారు.

# 'స్పీడ్'గా 19 ప్రాజెక్టులు

>> ఆలస్యం జరగకుండా నేరుగా ముఖ్యమంత్రి స్థాయిలో అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. పట్టణాలకే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల్లోని అభివృద్ధి పనులపై స్పీడ్ దృష్టి కేంద్రీకరిస్తుంది. స్పీడ్ కార్యక్రమంలో భాగంగా తమ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు,పనులపై సంబంధిత విభాగాలు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తాయి. ఏ గడువులోగా ఎంత పని జరుగుతుందనే నిర్ణీత కాల వ్యవధిని ఇందులో పొందుపరుస్తారు. ఎప్పటి వరకు ఏయే పనులు పూర్తవుతాయనే పనుల అంచనాలను ప్రస్తావిస్తారు. ఏ రోజుకు ఎంత పని జరిగిందనే అప్‌డేట్ డేటాను ఈ పోర్టల్‌లో పొందుపరుస్తారు. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ఆయా విభాగాలు ప్రత్యేక విధానం అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్రమం తప్పకుండా పనితీరును సమీక్షించు కొని పర్యవేక్షణకు ఏర్పాటు చేసుకోవాలని ఆదే శించింది. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతని ఎప్పటిక ప్పుడు తెలుసుకునేందుకు వీలుగా ప్రణాళిక విభాగం ప్రత్యేకంగా ఆన్‌లైన్‌పోర్టల్‌ను నిర్వ హిస్తుంది.

**స్పీడ్ ప్రోగ్రామ్‌లోకి 19 ప్రాజెక్టులు**

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, శాటిలైట్ టౌన్ల అభివృద్ధి, మెట్రో రైలు విస్తరణ, జిహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ, రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు, రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు, ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం, మహిళా శక్తి పథకం అమలు, జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణం, రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సంస్థాగత అభివృద్ధి, ఐటిఐలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, కొత్త ఉస్మానియా హాస్పిటల్, 15 కొత్త నర్సింగ్, 28 కొత్త పారా మెడికల్ కాలేజీలు, హెల్త్ టూరిజం ప్రమోషన్, ఎకో టూరిజం ప్రాజెక్టులప్రమోషన్, టెంపుల్ సర్క్యూట్స్ టూరిజం, యాంటీ డ్రగ్స్ స్ట్రాటజీ అమలు.

# స్పోర్ట్స్ వర్సిటీకి సాయం చేయండి

>> తెలంగాణకు ఇవ్వాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా క్రీడా శాఖపై తమకున్న లక్ష్యాలను, ఆకాంక్షలు, తెలంగాణకు ఉన్న ఘనతను కేంద్ర మంత్రికి సిఎం వివరించారు. ఒలింపిక్స్‌తో పాటు పలు అంతర్జాతీయ క్రీడల్లో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి సిఎంతీసుకొచ్చారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్, సరూర్‌నగర్ స్టేడియం, ఎల్బీస్టేడియం, కెవిబిఆర్ ఇండోర్ స్టేడియం, ఓయు క్యాంపస్, జింఖానా గ్రౌండ్, హుస్సేన్‌సాగర్ తదితరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు, సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్స్, షూటింగ్ రేంజ్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్ ఇతర క్రీడలకు వసతులు ఉన్నాయని కేంద్ర మంత్రికి వివరించారు. రాజధాని హైదరాబాద్‌లో వివిధ కేటగిరిల ఫైవ్ స్టార్ హోటళ్లుఉన్నాయని, విమాన, రైలు సర్వీసులతో అనుసంధానమై ఉందని తెలిపారు. 2002లో నేషనల్‌గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్‌లో నిర్వహించిన విషయాన్ని కేంద్రమంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి గుర్తు చేశారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో ఒలింపిక్స్, ఆసియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్ తెలంగాణలో నిర్వహించే అవకాశం ఇప్పించాలని, 2025, జనవరిలో నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. తెలంగాణ యువతలోని క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు సిఎం తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో అన్ని రకాల క్రీడలకు సంబంధించి శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి సిఎం తీసుకెళ్లారు.

ఈ నేపథ్యంలో స్పోర్ట్స్ యూని వర్సిటీకి అవసరమైన ఆర్థిక సహాయం అంద జేయాలని కేంద్ర మంత్రికి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ఖేలో ఇండియా పథకంకింద నిధులు విడుదలను పెంచాలని కేంద్రమంత్రిని సిఎం కోరారు. గచ్చిబౌలిలోని జిఎంసీ బాలయోగి స్టేడియం, సెంట్రల్ వర్సిటీలోని షూటింగ్‌రేంజ్, ఎల్‌బి స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలలో మౌలిక వసతుల అభివృద్ధికి తాము ఇప్పటికే పంపంచిన డిపిఆర్‌లను ఆమోదించాలని కేంద్రమంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు.

## గవర్నర్ జిష్ణుదేవ్‌తో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు23:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి కలిశారు. శుక్రవారం సాయంత్రం రాజ్‌భవన్‌కు ఇంద్రసేనారెడ్డి వెళ్లి గవర్నర్‌ను మర్యాదపూర్వకంగాకలిశారు. జిష్ణుదేవ్‌వర్మ త్రిపురకు చెందిన వ్యక్తికావడం విశేషం. ఆయన అక్కడ డిప్యూటీ సిఎంగా బాధ్యతలు నిర్వహించారు.



శుక్రవారం హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో క్రెడాయ్ ప్రాపర్టీషోను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

# ప్రత్యేక ప్రణాళిక

>> కాగ్నిజెంట్ విస్తరిస్తారని, దీని ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహీంద్రను చైర్మన్‌గా నియమించారని, సిఎం రేవంత్‌రెడ్డి నగరాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఆయన తెలిపారు.

**స్కిల్ యూనివర్సిటీతో యువతకు నైపుణ్యం :**

నగర శివారులో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా నిపుణులైన వృత్తి నిపుణులు అందుబాటులోకి వస్తారని, వివిధ రంగాలకు వీరి సేవలు ఎంతో అవసరమని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నారని, ఐటి రంగం అభివృద్ధికి ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. క్రెడాయ్ సంస్థ అధ్యక్షుడు వి.రాజశేఖర్‌రెడ్డి, ఎలక్ట్ ప్రసిడెంట్ జైదీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండారిజగన్నాథరావులు మాట్లాడుతూ ఈస్ట్ హైదరాబాద్ వైపు పెట్టుబడులు పెట్టేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముందుకు వస్తున్నారని, ప్రభుత్వం కూడా టాక్స్‌లు, ఇతర అంశాలపై వారికి చేయూత అందించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇది మూడో ప్రాపర్టీ షో అని, ప్రజల నుంచి మంచి స్పందన ఉందని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ప్రాపర్టీ షోలో ప్రజలు తమకు నచ్చిన ప్రాంతంలో ఇళ్లు కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు.

**ప్రాపర్టీషోలో అకట్టుకున్న సంఘీ సిటి స్టాల్ :**

ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన ప్రాపర్టీషోలో సంఘీ గ్రూపు ఏర్పాటు చేసిన స్టాల్‌ను రాష్ట్ర మంత్రి డి.శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, వార్త సిఎండి డా.గిరీష్‌సంఘీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘీ సిటీ స్టాల్‌ను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. మంత్రి శ్రీధర్‌బాబుకు డా.గిరీష్‌సంఘీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సంఘీ సిటి అంబుజా పేరుతో అందిస్తున్న సేవలను వివరించారు. మంత్రి శ్రీధర్‌బాబు సంఘీ సిటి గ్రూపును అభినందించారు. సంఘీ సిటి స్టాల్ పలువురిని ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# జోరుగా కసరత్తు

>>విస్తరణపై గతంలో పలుమార్లు చర్చలు జరిగినా కొలిక్కి రాలేదు. ముఖ్యనాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదా పడుతూ వచ్చింది. మంత్రివర్గంలోకి ఆరుగురిని తీసుకునే అవకాశం ఉండగా, ప్రస్తుతం నలుగురికి చోటు కల్పించవచ్చని తెలుస్తోంది. మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వాకిటి శ్రీహరి ముదిరాజ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్‌రావు, వివేక్ వెంకటస్వామిలలో నలు గురికి అవకాశం లభించవచ్చని భావిస్తున్నారు. పిసిసి అధ్యక్ష పదవికి బిసిల నుంచి మహేశ్ కుమార్ గౌడ్, మధుయాష్కీగౌడ్, ఎస్సీల నుంచి సంపత్ కుమార్, లక్ష్మణ్‌కుమార్, ఎస్టీలనుంచి ఎంపీ బలరాంనాయక్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఎస్సీలకు అవకాశం ఇవ్వాలనుకుంటే వర్గీకరణ తీర్పునేపథ్యంలో లక్ష్మణ్‌కుమార్‌కు, ఎస్టీలకు ఇవ్వాలనుకుంటే బలరాంనాయక్‌కు, బిసిలకైతే మహేశ్ కుమార్‌గౌడ్‌కు ఎక్కువ అవకాశంఉన్నట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని మంత్రివర్గం, పిసిసిచీఫ్, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్...ఇలాఅన్ని పదవులపై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ప్రత్యేక యాప్

>> యాప్లో అందుబాటులో ఉండి ఫిర్యాదులు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఆధార్ వివరాలు సరిగ్గా లేని 1,24,545 ఖాతాల్లో 41.322 ఖతాలను సరిచేయడం జరిగిందన్నారు. రుణ మాఫీ అయిన రైతులకు తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని బ్యాంకులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. అగస్టు 15 లోపు 18 వేల కోట్ల రూపాయలకు గాను 10,400 కోట్ల రూపాయల మేర మాఫీ చేసి, తిరిగి కొత్త రుణాలు ఇవ్వడం జరిగింద న్నారు. 2లక్షల రూపాయలకు పైగా ఉన్న రుణా లను దశలవారీగా మాఫీ చేస్తామని వివరించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 078924
2nd Prize Rs.7000/- 80983
3rd Prize Rs.3500/-
06642 17958 19695 42016 46023
47429 56934 64012 76424 96133
4th Prize Rs.200/-
1481 1849 4332 4884 5850
6600 7377 8313 8654 9345
5th Prize Rs.100/-
0136 1355 1686 3716 4109
4695 4905 5464 5975 9351
6th Prize Rs.50/-
0137 1811 3613 4397 6332 8094
0315 1862 3617 4442 6366 8221
0421 2068 3661 4501 6417 8285
0480 2365 3775 4640 6541 8747
0522 2390 3848 4691 6547 8884
0663 2440 3859 4762 6645 9120
0669 2753 3948 5189 6669 9153
0766 2758 4059 5321 6721 9228
0771 2894 4084 5389 6793 9494
0800 2921 4124 5646 7038 9602
0847 2922 4201 5716 7052 9609
1015 2928 4212 5803 7363 9689
1194 2968 4273 5853 7535 9707
1418 3012 4274 5897 7767 9808
1428 3065 4296 5993 7793 9880
1541 3075 4324 6268 7901
1678 3126 4369 6329 8026

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 934175
2nd Prize Rs.7000/- 30640
3rd Prize Rs.3500/-
02146 14061 26209 29305 48183
52184 75933 87514 88302 95376
4th Prize Rs.200/-
0367 2481 3733 4362 4779
4879 5453 8753 8970 9141
5th Prize Rs.100/-
1483 1771 2271 2858 4158
6135 6362 8856 8868 9341
6th Prize Rs.50/-
0072 1336 2994 4377 6437 8415
0281 1411 3014 4503 6456 8516
0326 1751 3125 4557 6723 8571
0383 1839 3126 4661 6733 8583
0498 1876 3177 4678 6762 8632
0511 1901 3299 4921 6835 8641
0783 2045 3319 5191 7237 8780
0928 2059 3345 5304 7404 8894
0954 2087 3370 5331 7534 8921
0957 2243 3411 5440 7768 8996
1012 2253 3487 5932 7839 9268
1039 2306 3512 5970 7928 9286
1163 2368 3568 6064 7957 9428
1182 2648 3715 6082 7967 9512
1238 2650 3968 6218 7981 9660
1252 2719 4043 6230 8046
1316 2874 4206 6333 8055

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 542737
2nd Prize Rs.7000/- 90975
3rd Prize Rs.3500/-
03939 09380 20066 40325 43034
47641 53851 67795 83908 86461
4th Prize Rs.200/-
2779 2792 3623 4746 5062
5524 5958 7462 7963 9507
5th Prize Rs.100/-
4467 4706 5355 5649 5947
6078 6251 8337 9182 9989
6th Prize Rs.50/-
0629 1986 4126 5232 7199 8726
0633 1992 4191 5245 7205 8746
0689 2238 4300 5349 7442 8759
0804 2291 4392 5358 7478 8768
1093 2321 4404 5455 7643 8794
1096 2346 4548 5680 7664 8855
1115 2588 4622 5713 7668 8952
1118 2677 4698 5790 7743 9173
1268 2705 4826 5817 8005 9273
1435 2961 4835 6148 8040 9418
1557 3196 5015 6215 8078 9740
1609 3211 5023 6369 8151 9797
1638 3348 5042 6662 8230 9934
1654 3507 5082 6715 8253 9956
1731 3543 5113 6755 8280 9983
1789 3736 5132 6822 8658
1860 4088 5231 7178 8677

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 915718
2nd Prize Rs.7000/- 50896
3rd Prize Rs.3500/-
00653 01171 08202 15181 24720
25052 34847 49701 57499 86103
4th Prize Rs.200/-
1810 2005 2916 4839 4947
5047 7388 7703 8691 9819
5th Prize Rs.100/-
2017 2765 3790 4775 6725
6831 7614 7804 9191 9198
6th Prize Rs.50/-
0048 1481 2697 4449 6248 8819
0170 1533 2971 4632 6306 8830
0231 1645 3010 4737 6553 8860
0331 1685 3031 4783 6566 8975
0388 1795 3051 4923 7620 9053
0448 1869 3224 4980 7808 9091
0496 1894 3558 5089 7924 9254
0526 1908 3587 5155 8058 9310
0709 1921 3773 5178 8099 9338
0792 1962 3801 5278 8140 9375
0864 2063 3884 5328 8258 9520
1045 2123 3909 5329 8316 9629
1129 2156 4073 5375 8351 9767
1196 2208 4087 5395 8389 9848
1202 2253 4101 5401 8439 9940
1228 2264 4106 5748 8568
1462 2377 4292 5865 8811

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 425961
2nd Prize Rs.7000/- 21837
3rd Prize Rs.3500/-
12280 24801 27373 43772 63443
67569 67895 79618 91142 93603
4th Prize Rs.200/-
0469 1160 1295 1727 2747
2884 3134 4316 6075 9148
5th Prize Rs.100/-
2781 3243 3273 6035 6442
6648 7266 8218 9013 9609
6th Prize Rs.50/-
0039 1663 3399 5723 7051 8543
0138 1722 3427 5765 7067 8574
0232 1745 3583 5784 7147 8745
0311 1751 3645 5788 7292 8976
0365 1775 3807 5919 7441 9027
0428 1815 4282 5922 7670 9075
0763 1822 4431 6090 7697 9155
0816 1919 4563 6132 7706 9307
0866 1931 4600 6165 7767 9451
1043 2005 4610 6183 7814 9483
1121 2367 4887 6306 8057 9489
1172 2701 4891 6393 8078 9532
1240 2725 4981 6400 8119 9629
1399 2780 5126 6454 8294 9702
1547 2943 5268 6721 8367 9867
1561 3216 5341 6761 8431
1581 3334 5349 6954 8506

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 118664
2nd Prize Rs.7000/- 86036
3rd Prize Rs.3500/-
10399 10531 16232 31137 32244
32780 33408 57813 67500 86948
4th Prize Rs.200/-
0008 0177 2475 4648 5022
5039 5332 5995 6231 6937
5th Prize Rs.100/-
0022 0289 0310 1354 4256
4356 5225 5913 8999 9362
6th Prize Rs.50/-
0084 1797 3334 5322 7326 8470
0285 1818 3374 5419 7408 8722
0314 1929 3460 5547 7421 8960
0371 2124 3463 5729 7610 8965
0731 2157 3708 5738 7685 8990
1002 2275 3934 5816 7756 9007
1061 2432 3952 6053 7802 9011
1103 2457 4038 6355 7841 9104
1168 2497 4053 6640 7862 9318
1276 2546 4191 6728 7939 9342
1324 2641 4628 6871 7973 9409
1405 2710 4671 7045 8053 9652
1453 2758 4806 7071 8106 9720
1460 2874 4849 7109 8113 9887
1512 2934 4908 7133 8174 9935
1522 3225 4951 7205 8188
1597 3308 5237 7248 8428

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 264543
2nd Prize Rs.7000/- 20232
3rd Prize Rs.3500/-
07746 25969 27360 40026 46765
53820 58829 79729 85770 96282
4th Prize Rs.200/-
1964 2336 4511 4652 4764
6188 7754 8290 9472 9563
5th Prize Rs.100/-
1172 3137 4534 5024 5468
7221 7529 8266 8861 9930
6th Prize Rs.50/-
0020 2087 3858 5181 6754 8355
0055 2191 3866 5184 6790 8380
0093 2200 3939 5278 7190 8382
0154 2258 4176 5364 7194 8708
0581 2507 4224 5513 7248 8870
0762 2639 4308 5568 7297 8902
0816 2809 4381 5862 7298 8996
0831 2854 4454 5863 7451 9115
0852 2990 4725 6097 7484 9130
0979 3056 4749 6375 7625 9212
1027 3088 4785 6449 7627 9288
1086 3144 4802 6483 8138 9503
1228 3269 4903 6656 8151 9634
1311 3415 4923 6709 8154 9702
1525 3530 4962 6712 8187 9913
1640 3670 5061 6713 8335
1693 3677 5089 6747 8342

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 927596
2nd Prize Rs.7000/- 03415
3rd Prize Rs.3500/-
09928 11580 18045 22010 28354
41278 48226 48300 53095 79952
4th Prize Rs.200/-
0133 1535 4737 4743 4777
5291 6004 6506 7155 9177
5th Prize Rs.100/-
0490 6109 6866 7003 7921
8186 9056 9227 9510 9604
6th Prize Rs.50/-
0073 1712 3526 5293 7116 8457
0116 1809 3650 5333 7194 8493
0253 1812 3711 5579 7234 8594
0404 1930 4539 5665 7239 8782
0489 2023 4600 5678 7292 8790
0732 2057 4611 5737 7370 8821
0854 2165 4674 5758 7405 8914
0890 2172 4692 5788 7466 9048
1249 2176 4711 5799 7590 9075
1268 2303 4712 6009 7637 9094
1301 2664 4800 6022 7666 9110
1470 2891 4829 6184 7945 9309
1511 3021 4955 6196 8213 9496
1516 3057 5082 6237 8391 9515
1610 3365 5089 6254 8429 9933
1612 3373 5149 6443 8434
1672 3514 5224 6458 8446

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 859305
2nd Prize Rs.7000/- 72818
3rd Prize Rs.3500/-
15959 26662 37733 48445 61221
61930 72457 83333 94305 94843
4th Prize Rs.200/-
0075 1453 4004 4064 6145
6716 7894 9240 9362 9894
5th Prize Rs.100/-
1164 3430 3617 3634 3920
6683 7085 7475 7533 9899
6th Prize Rs.50/-
0051 1702 3664 5183 7454 8620
0068 1707 3723 5289 7455 8642
0211 1849 3811 5364 7605 8673
0309 1940 3880 5409 7609 8697
0404 2052 4019 5441 7614 8732
0420 2057 4119 5515 7680 8867
0436 2153 4189 5516 7727 9026
0495 2333 4199 5522 7742 9079
0631 2580 4228 6128 7917 9235
1162 2639 4270 6275 8084 9521
1214 2720 4359 6401 8244 9526
1216 2851 4476 6591 8325 9529
1217 3025 4509 6744 8393 9626
1225 3036 4663 7135 8448 9884
1477 3135 4947 7182 8456 9886
1598 3431 5027 7244 8473
1680 3522 5171 7343 8583

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 579223
2nd Prize Rs.7000/- 86190
3rd Prize Rs.3500/-
14050 19174 45794 52032 65199
73345 76661 83728 88843 99045
4th Prize Rs.200/-
1179 1203 1789 2825 5309
6199 6260 6371 6444 6841
5th Prize Rs.100/-
1207 1905 2690 2766 3012
6848 7098 8845 9221 9331
6th Prize Rs.50/-
0167 1342 2984 4614 6741 8754
0354 1362 3089 4769 6964 8847
0373 1378 3182 4798 7017 8848
0389 1462 3261 4829 7104 8994
0429 1784 3292 4977 7291 9295
0478 1921 3548 5125 7446 9339
0644 1955 3710 5616 7679 9522
0672 2023 3763 5664 7707 9556
0688 2074 3776 5687 8025 9615
0699 2197 3799 5764 8052 9662
0857 2302 3818 5858 8063 9791
0943 2407 3884 5877 8141 9796
0963 2499 3992 5898 8158 9855
1011 2704 4165 6017 8217 9869
1018 2710 4249 6570 8417 9943
1247 2871 4443 6615 8654
1322 2941 4551 6692 8706

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 968439
2nd Prize Rs.7000/- 02787
3rd Prize Rs.3500/-
06145 24702 30704 35808 42677
57997 66581 75335 79527 83369
4th Prize Rs.200/-
1850 2496 3113 4280 5428
6201 7028 7116 8693 9862
5th Prize Rs.100/-
0411 2271 2455 4942 5382
5790 7222 7495 8209 9590
6th Prize Rs.50/-
0113 1643 3237 4590 6251 7890
0143 1801 3371 4592 6521 7953
0187 1889 3446 4686 6556 7991
0252 2055 3517 4734 6698 8039
0310 2339 3528 4906 6722 8269
0359 2374 3542 4908 6782 8289
0509 2465 3543 4938 6793 8423
0560 2552 3650 5032 6891 8528
0762 2618 3699 5219 6947 8716
0772 2685 3832 5387 7198 8821
0903 2849 4016 5465 7210 8971
0982 2895 4055 5748 7211 9044
1048 2916 4135 5749 7216 9057
1119 2944 4243 5755 7275 9241
1300 2960 4286 5803 7400 9484
1427 3161 4476 5999 7643
1601 3168 4589 6018 7686

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 558615
2nd Prize Rs.7000/- 69995
3rd Prize Rs.3500/-
14453 14950 25955 36661 47736
69383 71722 82679 93355 93808
4th Prize Rs.200/-
2690 2866 5076 6308 7768
8152 8336 8483 9313 9563
5th Prize Rs.100/-
0596 2734 3180 3815 6314
6395 6932 7136 9130 9206
6th Prize Rs.50/-
0052 1798 3446 5778 7752 8641
0123 1899 3486 5796 7763 8675
0184 2102 4073 6257 7790 8725
0486 2119 4100 6265 7807 8763
0635 2219 4303 6792 7869 8816
0709 2222 4355 6796 7981 8840
0875 2282 4412 6797 7996 8878
0926 2314 4567 6800 8063 9012
1073 2451 4573 6964 8089 9072
1116 2481 4629 7053 8136 9128
1195 2495 4948 7148 8284 9379
1226 2606 5307 7198 8323 9525
1347 2724 5328 7255 8389 9739
1445 3151 5476 7303 8449 9884
1476 3176 5578 7420 8474 9934
1707 3417 5624 7679 8477
1731 3428 5643 7685 8539

# ఓఆర్ఆర్ లీజులో అవకతవకలు నిజమైతే వెంటనే రద్దు చేయండి

## కాంగ్రెస్ మంత్రులకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సవాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు23:** ఓఆర్ఆర్ లీజు విషయంలో కాంగ్రెస్ మంత్రులు ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లుగానే ఆరోపణలు చేస్తుండటం చూస్తుంటే జాలేస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కౌంటర్ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ లీజును బిఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టమొచ్చిన ధరకు ఓ సంస్థకు అప్పగించిందని రెవెన్యూ మంత్రి ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నిజంగానే తక్కువ ధరకు ఓఆర్ఆర్‌ను లీజుకు ఇస్తే... ఇప్పుడున్న ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. దమ్ముంటే వాళ్ల ఆరోపణలు నిజమైతే ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు వెంటనే ఆ లీజును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టిఓటి(టోల్, ఆపరేట్, ట్రాన్స్ ఫర్) లీజును రద్దు చేసి... తాజాగా కొత్త బిడ్‌లను పిలవాలని ఆయన సవాల్ చేశారు. తమ చేతిలో ఉన్న పని చేయకుండా ఊరికే బిఆర్ఎస్ ఆరోపణలు చేస్తే ప్రజలు కచ్చితంగా మీరు చేసే ఆరోపణలన్నీ తప్పుడు ఆరోపణలని గ్రహిస్తారన్నారు. ఓఆర్ఆర్ లీజు విషయంలో మేము ఎన్‌హెచ్ఏఐ నిబంధనలను అనుసరించాం, ఈ లీజు విషయంలో తప్పు జరిగే ఉంటే చర్యలు తీసుకోవచ్చునన్నారు. కానీ బిఆర్ఎస్ మీద దుష్ప్రచారం చేసే ప్రయత్నం చేస్తే ఇది ఎంతో కాలం సాగదన్నారు.

# కూల్చేయండి

>> చెప్పాదని, కానీ ఈ రోజు అప్పులో ఉందన్నారు. ఇచ్చిన హామీలకు కుంటి సాకులుచూపి చేయకూడదని ఎప్పుడు ఆలోచించలేదన్నారు. ఎన్నికల ముందు అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అని చెప్పి, ఆర్థికంగా రాష్ట్ర ఖజాన సహకరించదని తెలిసి రుణమాఫీ చేశామన్నారు. 26 రోజుల్లో రూ.18వేల కోట్ల పైచిలుకి రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. 2006లో కూడా కేంద్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎవరూ చేయని విధంగా రుణమాఫీ చేసిందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరి రైతులకు రుణమాఫీ ఆలస్యమవుతుందని, మిగిలిన రైతుల ఖాతాల్లో మరో రూ.12వేల కోట్లు త్వరలో వేస్తామన్నారు. రైతుల మీద కపట ప్రేమ చూపి రుణమాఫీ అంతంత మాత్రం జరిగినట్లుగా బిఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారని దుయ్యబట్టారు. మా ప్రభుత్వం చేయనివి చెప్పుకోం, మీ లాగా మేము గ్లోబల్ ప్రచారం చేసుకోమన్నారు. ఐ అండ్ పిఆర్ సొమ్ము వేల కోట్లు ఉపయోగించుకోం అన్నారు. ఉచిత కరెంటు ఇచ్చినప్పుడు 42లక్షల మంది దరఖాస్తులు ఇవ్వగా, ఇప్పుడు 47లక్షల మంది ఉపయోగించుకుంటున్నారన్నారు. ఇది నిరంతర ప్రక్రియఅన్నారు. రూ.500 గ్యాస్ పథకానికి 39లక్షల మంది అప్పుడు ఇవ్వగా, ఇప్పుడు 42లక్షల మంది ఉన్నారన్నారు. రెండు లక్షలకు పైగా రుణం ఉన్న రైతులు, అంతకంటే ఎక్కువ తీసుకున్న మొత్తం చెల్లించితే సరిపోతుందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల రెండు లక్షల రుణమాఫీ సొమ్ముం కొందరు రైతుల ఖాతాలలో జమ కానిది వాస్తవం అన్నారు. ఒక కటాఫ్ తేదిని పెడుతున్నాం, ఆలోపు ఆమొత్తాన్ని చెల్లించితే సరిపోతుందన్నారు. మా ప్రభుత్వం మీద మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిది లేదన్నారు. విమర్శలకు కూడా హద్దు ఉండాలన్నారు. తెలంగాణ రెవెన్యూ చట్టం దేశానికి రోల్ మోడల్ కావాలని, అసెంబ్లీ సాక్షిగా పబ్లిక్ డొమైన్‌లో పెట్టామన్నారు. మేధావులు, ప్రజలు ఇచ్చే సూచనలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 23, 24, 25 తేదీలలో కలెక్టరేట్లలో రెవెన్యూ సదస్సులు పెట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

**రెండు రకాలుగా రేషన్‌కార్డులు**

రేషన్ కార్డులను రెండుగా విభజించాలని ప్రజల ఆలోచన అదే, ప్రభుత్వం ఆలోచన అదే అన్నారు. ఒకటి రేషన్‌కు, రెండవది హెల్త్ కార్డు అన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇస్తామన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు సొసైటీకి 72 ఎకరాలలో ఒక మంచి ఫంక్షన్ పెట్టి సిఎం చేతుల మీదుగా సినియర్ జర్నలిస్టులకు ఇళ్లు ఇస్తామన్నారు. రేవంత్‌రెడ్డి డ్రోన్ ఎగురవేశారు అని ఎఫ్ఐఆర్‌లో కెటిఆర్ ఇళ్లు అని రాశారు అన్నారు. ఆ ఇల్లు కాదు, నా కొడుకు పేరిట ఉందన్నారు. హైడ్రా అంప్లిమెంట్ చేస్తుంటే భయం ఎందుకున్నారు. నిన్న జర్నలిస్టుల మీద నిజంగా దాడి జరిగినట్లు అయితే రిపోర్టు రాగానే చర్యలు తీసుకుంటామని, దానిని ఖండిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పేదల భూములు, ప్రభుత్వం లాక్కున్నారో అవి పేదలకు పంచుతామన్నారు. హైడ్రాను ప్రజలు అభినందిస్తున్నారన్నారు. అక్రమాలను కూల్చేస్తుంటే మీకు ఎందుకు కడుపు నొప్పి అన్నారు. కెటిఆర్ ఆ ఫాంహౌజ్‌ను ఎంతకు లీజుకు తీసుకున్నారో చెప్పాలని పొంగులేటి డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 24-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పంచమి ఉ.7.52, షష్ఠి తె.5.30,
అశ్వని సా.6.05,
వర్జ్యం మ.2.23-3.52, 2) తె.3.09-4.40
దు.ఉ.6.00-7.38
శుభసమయం : ఉ.7.40-8.20
సా.6.30-7.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ప్రత్యర్థులను సైతం అనుకూలంగా మార్చుకుంటారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం వల్ల కొంత ఊరట చెందుతారు.

**మిథునం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారు అరుదైన సత్కారాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు ఎదురైనా అధిగమిస్తారు. అకారణంగా వివాదాలు ఏర్పడుతాయి.

**సింహం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**తుల :** కాంట్రాక్టుల కోసం చేసే యత్నాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితులు సాయం అందిస్తారు.

**వృశ్చికం:** నిరుద్యోగులకు వచ్చిన వార్త కొంత ఊరట కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**ధనుస్సు:** ఉద్యోగుల విధి నిర్వహణలో ఒత్తిడులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మకరం:** ఎన్ని ఆటంకాలు ఎదురైనా పనుల నిదానంగా పూర్తి చేస్తారు. ఇతరుల విషయాల్లో జోక్యం తగదు.

**కుంభం:** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**మీనం :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టాప్ 5లో చంద్రబాబు

## దేశవ్యాప్త జనాదరణ అధికంగా గల సిఎం

### తొలుత యుపి సిఎం యోగిఆదిత్యనాథ్, తర్వాత కేజ్రీవాల్, మమత, స్టాలిన్

**విజయవాడ, ఆగస్టు 23, ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా జనాదరణ కలిగిన టాప్-5 ముఖ్యమంత్రుల జాబితాలో ఎపి సిఎం చంద్రబాబునాయుడికి స్థానం దక్కింది. 'మూడ్ ఆఫ్ ది నేషన్' పేరుతో ఇండియా టుడే-సీ ఓటర్ దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఈ జాబితాలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు నాలుగో స్థానం దక్కింది. అత్యంత జనాదరణ పొందిన సిఎంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ తొలిస్థానంలో నిలిచారు. రెండో స్థానంలో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మూడో స్థానంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఉన్నారు. సీఎంగా బాధ్యతలను చేపట్టిన రెండునెలల సమయంలోనే దేశంలోని అయిదుగురు అగ్రశ్రేణి ముఖ్యమంత్రుల జాబితాలోకి చంద్రబాబు వచ్చారు.



ఎపి సిఎం చంద్రబాబునాయుడు

# నేషనల్ స్పేస్‌డేలో మురిసిన జాతీయ జెండా

### చంద్రయాన్‌కు వాడవాడలా జేజేలు - ఇండియా స్పేస్ సాగా పేరుతో ముగిసిన తొలి ఉత్సవాలు



భారత అంతరిక్ష దినోత్సవంలో మాట్లాడుతున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 23 ప్రభాతవార్త** ప్రపంచంలో తొలిసారి చంద్రుని దక్షిణ ధ్రువంపైకి ఉపగ్రహాన్ని పంపించి చరిత్ర సృష్టించిన ఇస్రో శాస్త్రవేత్తలు ఇక ముందు చంద్రునిపైకి మనిషిని కూడా పంపిస్తామని సగర్వంగా ప్రకటించారు. చంద్రునిపై మట్టిని సేకరించి భూమికి తీసుకురావడం కూడా తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. శుక్రవారం అంతరిక్ష స్పేస్ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని భారత మండపంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చంద్రయాన్-3 విజయం సరిగ్గా ఏడాది పూర్తి చేసుకున్న సమయాన ప్రధానమంత్రి ప్రకటించినట్లు ఆ రోజును దేశం గర్వంగా గుర్తుంచుకుంటూ నేషనల్ స్పేస్‌డేగా ప్రకటించారు. ఈ ప్రథమ ఉత్సవంలో ఒకవైపు సైన్స్ ప్రాధాన్యత తెలియజేస్తూ మరోవైపు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు విలువనిస్తూ ఈ కార్యక్రమాన్ని జరిపారు. భారత మండపంలో జరిగిన కార్యక్రమంలో దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్రసింగ్‌తో పాటు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ తదితరులు ద్రౌపది ముర్ముతో కలిసి ప్రసంగించారు. ప్రత్యేకించి షార్ శాస్త్రవేత్తలు, అధికారులు ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో హాజరయ్యారు. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌తో పాటు కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు హాజరయ్యారు. చంద్రయాన్-3 ప్రయోగ విజయంలో కీలకపాత్ర పోషించిన ఎంతోమందికి ఈ సందర్భంగా ద్రౌపదిముర్ము చేతులు మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. వారిలో శ్రీహరికోటలో రేంజ్ ఆపరేషనల్ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న గ్రహందొరై ఉన్నారు. యుఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో పనిచేసే మహిళా శాస్త్రవేత్త కల్పన, చంద్రయాన్-3తో దేశ వ్యాప్త ప్రచారం పొందిన యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ శాస్త్రవేత్త వీరముత్తువేల్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో అంతరిక్ష విజయాల మీద శాస్త్రవేత్తలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు పలువురు శాస్త్రవేత్తలను అభినందించారు. శ్రీహరికోటతో పాటు వివిధ ఇస్రో కేంద్రాల్లోను శాస్త్రవేత్తలు పరస్పరం నేషనల్ స్పేస్‌డే శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాలు, దక్షిణాది రాష్ట్రాల్లోను పలు విద్యాలయాల్లో ఉత్సవాలు నిర్వహించి భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగంపై భవిష్యత్ ప్రభావాన్ని చర్చించుకున్నారు. అదే రీతిలో న్యూఢిల్లీలోను వివిధ అంశాల మీద సీనియర్ అధికారులు, శాస్త్రవేత్తలతో చర్చలు నిర్వహించారు. ఇకపై జరిగే ప్రతి రాకెట్ ప్రయోగం, ఉపగ్రహాల వల్ల జరిగే ఉపయోగాల గురించి ఇస్రో తీసుకుంటున్న నిర్ణయాల్లో సాధ్యాసాధ్యాల గురించి ప్రైవేటు రంగం పెట్టుబడులు, విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలు వంటి వాటిని ఈ చర్చలలో ప్రధాన అంశాలుగా ఉన్నాయి.

# లిథియం మైనింగ్ దిశగా సింగరేణి

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** విద్యుత్ వాహనాల వినియోగం పెరుగుతుండగా, మరోవైపు భవిష్యత్‌లో వాటిదే అగ్రస్థానం కానుంది. దీన్ని గమనంలో ఉంచుకుని ఈ విద్యుత్ వాహనాల్లో వినియోగించే బ్యాటరీల్లో రా మెటీరియల్‌గా వాడే లిథీయంపై సింగరేణి దృష్టి కేంద్రీకరించింది. మరోపక్క విద్యుత్ వాహనాల్లో వాడే లిథీయం ఐయాన్ బ్యాటరీలను స్థానికంగా తయారు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో క్రిటికల్ మినరల్స్ వేలానికి శ్రీకారం చుట్టింది.

దేశ వ్యాప్తంగా చత్తీస్‌ఘడ్, జమ్ము కశ్మీర్ తదితర 8 రాష్ట్రాల్లో 20 లిథీయం బ్లాక్‌లను గూర్తిచడమే కాకుండా వీటిని వేలం వేసేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో సింగరేణి లిథీయం మైనింగ్ చేపట్టే దిశగా అడుగులు వేస్తోంది. క్రిటికల్ మినరల్స్ మైనింగ్ ద్వారా లిథీయం వెలికి తీసేందుకు ఆలోచన చేస్తోంది.

### విద్యార్థినుల పట్ల అసభ్యకర ఆరోపణలపై

# సింగరేణి హైస్కూలు ఉపాధ్యాయుడు సస్పెన్షన్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహణలోని కొత్తగూడెం హైస్కూలులో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఉపాధ్యాయుని సస్పెండ్ చేసింది. ప్రస్తుతం సంబంధిత తెలుగు ఉపాధ్యాయుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సింగరేణి విద్యా విభాగం జిఎం బి నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణమే అతనిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామన్నారు. ఈ విచారణలో వచ్చిన ఆరోపణలు రుజువైతే ఆ ఉపాధ్యాయునిపై తీవ్ర చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటువంటి ఉదంతాలు పునరావృతం కాకుండా పటిష్టమైన నిబంధనలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సత్ప్రవర్తన లేని ఉపాధ్యాయుల పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తేల్చిచెప్పారు. విద్యార్థినీ, విద్యార్థుల భద్రతకు సింగరేణి యాజమాన్యం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# మూగజీవాల సంరక్షణపై నిర్లక్ష్యం వహించడం శోచనీయం

### సిఎం రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 23:** మూగ జీవాల మౌనరోదనను తొలగించ డంతో ప్రభుత్వం విఫలమైందని మాజీమంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. మూగ జీవాల సంరక్షణపై నిర్లక్ష్యం వహించడం శోచనీ యమని పేర్కొన్నారు. పశువైద్య శాలల్లో 9 నెలలుగా మందుల కొరత ఉందని తెలిపారు. సకాలంలో వైద్యం అందక పశువులు చనిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పశువైద్యశాలల్లో మందుల కొరతపై ఆయన శుక్రవారంనాడు లేఖ రాశారు. పశువైద్య సంచార వాహన సేవల్లో అంతరాయంపై ఆ లేఖలో వివరించారు. వ్యవసాయంలో దన్నుగా నిలుస్తూ, పాడి సంపదతో అదనపు ఆదాయాన్ని సమకూర్చే మూగజీవాల సంరక్షణ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం శోచనీయమని లేఖలో హరీశ్‌రావు పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ కూడా సిఎం రేవంత్‌రెడ్డి వద్దే ఉన్నప్పటికీ మూగజీవాల మౌనరోదనను మాత్రం పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు వ్యాధులు సోకితే తగిన వైద్యం అందించేందుకు ప్రభుత్వ పశు వైద్యశాలల్లో మందులు లేని దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ మందులు సహా పెయిన్ కిల్లర్స్, విటమిన్స్, యాంటీ బయాటిక్స్ వంటి అన్ని రకాల మందుల సరఫరా 9 నెలలుగా నిలిచిపోయిందని మండిపడ్డారు. పాలిచ్చే జీవులకు పొదుగు వాపు, గాలి కుంటు వ్యాధులు సోకితే ఒక్కో మూగ జీవిపై పాడి రైతులు రూ.2వేల దాకా ఖర్చు చేయాల్సి వస్తున్నదని హరీశ్‌రావు వాపోయారు. ఇది వారికి అదనపు ఆర్థిక భారమవుతున్నదని పేర్కొన్నారు. 9 నెలల నుంచి నట్టల నివారణ మందులు సరఫరా చేయకపోవడంతో కాలేయం, జీర్ణాశయం, చిన్నపేగు భాగాల్లో పరాన్న జీవులు చేరి రక్తహీనతకు గురి చేస్తున్నాయని తెలిపారు. దీని వల్ల రోగ నిరోధకశక్తి తగ్గి మూగ జీవాలు బలహీనంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వ్యాధుల బారిన పడ్డ జీవులు ఆసుపత్రుల్లో మందుల కొరత కారణంగా సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పశువైద్యశాలల్లో మందులు లేకపోవడంతో మూగజీవాలకు చికిత్స అందించలేకపోతున్నామని, తప్పనిసరి పరిస్థితిలో మందులు బయట కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్లు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. అనారోగ్యం పాలైన మూగజీవాల వద్దకే వైద్య సిబ్బంది వచ్చి తక్షణ చికిత్స అందించేందుకుగాను 1962 నంబర్‌తో పశువైద్య సంచారం వాహనాలను తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మంత్రులుగానీ, ఉన్నతాధికారులు గానీ ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించకపోవడం మూజ జీవుల సంరక్షణ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తున్నదని మండిపడ్డారు.

# పదేళ్లపాటు జైలులో చీకటి జీవితం గడిపా

### జైలులో కులాలను బట్టి పనులు అప్పగిస్తారు

### తల్లి భౌతికకాయం చూడటానికి కూడా అనుమతి ఇవ్వలేదు

### ఆదివాసీలను, అడవులు, కొండలను కాపాడుకోవాలి: ప్రొ. జి.ఎన్.సాయిబాబా

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 23, ప్రభాతవార్త:** పదేళ్లపాటు నాగపూర్ జైలులో చీకటి జీవితాన్ని గడిపానని, చివరికి తన తల్లి చనిపోతే భౌతిక కాయం చూడటానికి కూడా జైలు అధికారులు అనుమతి ఇవ్వలేదని హక్కుల నేత ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో తనను కిడ్నాప్‌చేసి అకారణంగా మహారాష్ట్ర పోలీసులు అరెస్టుచేసి జైల్లో పెట్టి పదేళ్ల చిత్రహింసలకు గురిచేశారని, మానసిక క్షోభ అనుభవించానని, అనేకసార్లు ఆస్పత్రికి తీసుకువెళ్లినప్పటికి దివ్యాంగుడినైన తనకు సక్రమంగా వైద్యం చేయించలేదని, 21 ఆరోగ్య సమస్యలతో తాను బాధపడుతున్నట్లు వైద్యులే చెప్పారని, బొంబాయి కోర్టు నా కేసు విష యంలో అనేక బెంచ్‌లు మార్చిందని, చివరికి సుప్రీంకోర్టు ఒక మేధావిని హింసించడం తప్పు అని మాత్రమే చెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు.




మీట్ ది ప్రెస్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా

శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టియు డబ్ల్యుజె ఆధ్వర్యంలో జరిగిన మీట్ ది ప్రెస్‌లో సాయిబాబా మాట్లాడారు. మహారాష్ట్ర పోలీసులు వీల్‌ఛైర్‌ను సైతం ధ్వంసం చేశారని, తాను పదేళ్లపాటు అండర్ జైల్‌లో చీకటి జీవితాన్ని గడిపానని, ఇందులో రెండేళ్లపాటు కొవిడ్‌తో గడిపానని, తనతో ఎవరూ మాట్లాడ నీయకుండా చేశార న్నారు. అలాగే, జైలులో కులవ్యవస్థ విచ్చలవిడిగా కొనసాగుతున్నదని, కులా న్ని బట్టి సిబ్బందికి పనులు అప్పగిస్తారని, ఈ విషయంలో జైల్లో రాసి ఉందని, తమ బాధలను వ్యక్తం చేయడానికి నిరాహారదీక్ష తప్ప మరొక మార్గం లేదన్నారు. తనతోపాటు చాలామంది ఖైదీలను కొట్టడమే కాకుండా చిత్రహింసలకు గురిచేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తాను జైలులో ఉన్నప్పుడు తనతోపాటు మహారాష్ట్ర హోంశాఖ మాజీమంత్రి అనిల్‌దేశ్‌ముఖ్, రాజకీయ నాయకుడు సంజయ్‌రౌత్, పారిశ్రామికవేత్త నరేష్‌గోయల్ కూడా ఉండి ఏడ్చారని, చివరికి తన కేసులు వాది స్తున్న లాయర్ సురేష్‌ను బెదరించి జైల్లో పెట్టారని ఆయన ఆరోపించారు.

తెలంగాణ రాష్ట్రం తనకు విజ్ఞానాన్ని అందించిందని, తాను గ్రీన్‌హంట్‌కు వ్యతి రేకంగా ఉద్యమించానని, దేశవ్యాప్తంగా అడవుల్లో ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతాలను ఖాళీ చేయించాలని కార్పొరేట్ సంస్థలు చూస్తున్నాయని, ఛత్తీస్‌గఢ్, బస్తర్‌లో అనేక గ్రామాలను ఖాళీ చేయించారని, రెండు కోట్ల మంది ఆదివాసీల జాడ తెలియడంలేదని, అడవుల్లో ఉన్న ఖనిజ సంపద కోసం ఆదివాసీలను ప్రభు త్వాలు హింసిస్తున్నాయని ప్రొ. సాయిబాబా ఆరోపించారు.

ఆదివాసీలు, అడవులు, కొండలను రక్షించుకో వాలని, వాటిని రక్షించుకోకపోతే దేశాన్ని, పర్యావరణాన్ని రక్షించుకోలేమని ఆయన హెచ్చరించారు. ఉక్కు కౌగిలి నుంచి తెలంగాణ ప్రజలు బయటపడ్డారని, ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వాలు నేరవేర్చాలని డిమాండ్ చేశారు. తాను టీచర్‌గా పనిచేశానని, ప్రజాఉద్యమాలు బలంగా ఉంటే న్యాయవ్యవస్థ త్వరగా స్పందిస్తుందని సాయిబాబా వివరించారు. మీట్ ది ప్రెస్‌లో ప్రొఫెసర్ జి.హరగోపాల్, టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌అలీ పాల్గొన్నారు.

# తీహార్ జైలులో కవితతో హరీశ్‌రావు ములాఖత్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్ సి కవితను శుక్రవారం నాడు ఆ పార్టీ నాయకుడు హరీష్ రావు, ఎంపి వృద్దిరాజు రవిచంద్రలు ములాఖత్ లో భాగంగా భేటీ అయ్యారు. గురువారం కవిత అస్వస్థతకు గురవడం తెలిసిందే. ఎయిమ్స్ వైద్యులు ఆమెకు వైద్య సేవలందించడం విదితమే. దీంతో శుక్రవారం నాడు ఢిల్లీ వెళ్లిన హరీశ్‌రావు, ఎంపి వృద్దిరాజు రవిచంద్రలు తీహార్ జైల్లో కవితతో భేటీ అయ్యారు. ఈ సం దర్భంగా ఆమె ఆరోగ్యం గురించి వాకబు చేశారు. ఈ నెల 27న సుప్రీంకోర్టులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగనుండడం తెలిసిందే.

# మహిళా జర్నలిస్టులపై దాడి ఘటన

### విచారణకు ఆదేశించిన మహిళా కమిషన్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మహిళా జర్నలిస్టులపై దాడి ఘటనపై ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ స్పందించింది. ఈ సంఘటనపై విచారణకు ఆదేశిస్తున్నట్లు కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. వీలైనంత త్వరితగతిన దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ ఎస్పీని ఆదేశించారు. అంతేకాకుండా నిందితులపై తీసుకున్న చర్యలను పేర్కొంటూ ఒక నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. కాగా మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ శారదను శుక్రవారం బాధిత మహిళా జర్నలిస్టులుసరిత, విజయారెడ్డి కలిసి రుణ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లిలో మాఫీ సమాచారాన్ని సేకరిస్తున్న తమపై కాంగ్రెస్ గుండాలు దాడి చేసినట్లు ఫిర్యాదు చేశారు. తమపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందచేశారు.

# తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలి

### ఎన్నికల కమిషనర్ పార్థసారథి



**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీ స్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమిష నర్ పార్థసారధి తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అసంఘటిత కార్మికులకు పెన్షన్ పథకం

### పిఎఫ్ఆర్‌డిఎ హోల్ టైమర్ మెంబర్ మమతా శంకర్



**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** అణగారిన, అసంఘటిత రంగంలోని కార్మికులకు అటల్ పెన్షన్ యోజన పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టిందని, దీన్ని బ్యాంకుల ద్వారా అమలును వేగవంతం చేయాలని పిఎఫ్ఆడిఎ హోల్ టైమర్ మమతా శంకర్ తెలిపారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఎస్ఎల్‌బిసి సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటి వరకూ దాదాపు 19.37 లక్షల మందికి ఈ పథకం కిందికి తీసుకొచ్చినట్లు చెప్పారు.

దేశ వ్యాప్తంగా జూన్ నెలాఖరు నాటికి 662 లక్షల మంది పౌరులు పెన్షన్ యోజన సభ్యత్వం పొందారన్నారు. ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రియవ్రత మిశ్రా మాట్లాడుతూ సామాజిక భద్రను అందించడమే లక్ష్యంగా అటల్ పెన్షన్ యోజన పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ నెల 15 వరకూ బ్యాంకులు రాష్ట్రంలో 1,21,259 మందిని ఈ పథకంలో నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎఫ్ఆర్‌డిఎ ఎజిఎం రూబీ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 11 వేల అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ వెలువడనుంది. దాదాపు 11 వేల పోస్టులకు ఈ నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు సమాచారం. ఈ మేరకు దీనికి సంబంధించి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మార్గదర్శకాలను రూపొందించడంపై కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలో మొత్తంగా 35,700 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో కొత్తగా 15 వేల వరకూ నర్సరీ స్కూళ్లను ఏర్పాటు చేయనున్నారు. మెయిన్, మినీ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ పోస్టులను ఆయా జిల్లాల్లో ఖాళీల ఆధారంగా భర్తీ చేస్తారు. ఈ నేపథ్యంలో అందుకు అనుగుణంగా మార్గదర్శకాల రూపకల్పన తుది దశకు చేరుకుంది. టీచర్‌తో పాటు, హెల్పర్‌గా ఎంపికయ్యే వారు కనీసం 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి. జనరల్ అభ్యర్థుల వయసు 21 నుండి 35 సంవత్సరాల వరకూ ఉండాలి. మిగిలిన వారికి వయో పరిమితిలో సడలింపు ఉంటుంది. స్థానికంగా స్థిర నివాసం కలిగిన, వివాహిత మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. విద్యార్హతల్లో సాధించిన మార్కులు, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

# డ్రగ్స్ కేసులో హేమకు ఊరట

### సస్పెన్షన్ ఎత్తివేసిన 'మా'

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 23, ప్రభాతవార్త:** సినీనటి హేమకు ఊరట లభించింది. ఆమెపై విధించిన సస్పెన్షన్‌ను మూవీ ఆర్ట్స్ అసోసి యేషన్(మా) ఎత్తివేసింది. అసోసియేషన్ అధ్య క్షుడు మంచు విష్ణు హేమపై నిషేధాన్ని ఎత్తి వేస్తూ తీసుకున్న నిర్ణయానికి కమిటీ ఆమోద ముద్ర వేసింది. బెంగుళూరులో జరిగిన రేవ్ పార్టీ కేసులో హేమను అక్కడి పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కోర్టు ఆమెకు రిమాండ్ కూడా విధించింది. ఇటీవలే ఆమె బెయిల్‌పై బయటకు వచ్చాడు. డ్రగ్స్ కేసు నేపథ్యంలో హేమపై 'మా' సస్పెన్షన్ వేటువేసింది. అయితే తాను డ్రగ్స్ తీసుకోలేదని, మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా తీసుకుని తనను సస్పెండ్ చేయడం సరికాదని హేమ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్‌లో పరీక్షలు చేయించుకున్నట్లు ఆమె వివరించారు. ఇలాంటి పరిస్థి తుల్లో 'మా' అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు వివరించారు. కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ 'మా' అధ్యక్షుడు మంచు విష్ణుకు లేఖతోపాటు, మెడికల్ సర్టిఫికేట్‌లను పంపారు. హేమపంపిన ఆధారాలను పరిశీలించిన 'మా' ఎగ్జిక్యూటివ్ కమిటీ అన్ని అంశాలను పరిశీలించి, ఆమెపై సస్పెన్షన్ ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది.



హేమ(ఫైల్)

# తిరుమలేశుని దర్శించిన 'బంగారు' భక్తులు!



**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు అత్యంత సంపన్న వంతమైన దేవుడు... బంగారు దేవుడుగా కీర్తింపబడు తున్నాడు. అలాంటిది ఏకంగా స్వామివారి భక్తులు ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి దర్శనానికి వస్తే సామాన్యభక్తులు వారిని చూసి నోటిన వేలువేసుకుని ఆశ్చర్యపోవడం కనిపించింది. అయితే ఈ బంగారుభక్తులు తిరుమల ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివరాల్లోకి వెళితే...మహారాష్ట్ర పూణేకు చెందిన గోల్డ్‌మాన్‌లు సన్నీనవవాగ్చోరీ, సంజయ్‌దత్తాత్రయ గుజార్, ప్రీతిసోనిలు మెడలో, చేతులకు అమూల్యమైన బంగారు కడియాలు, బ్రాస్‌లెట్లు, వ్రేళ్ళకు ఉంగరాలు, మెడలో అంతకుమించి పెద్దపెద్ద బంగారు ఆభరణాలు ధరించి మొత్తం 25కిలోలపైగా నగలు ధరించి తిరుమలకు వచ్చారు. శుక్రవారం ఉదయం శ్రీవాణి విఐపి బ్రేక్‌లో దర్శనానికి ఆలయంలోనికి చేరుకున్నారు. దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు రావడంతో అక్కడ ఉన్న భక్తుల దృష్టిని ఆకర్షించారు. ఒంటినిండా బంగా రంతో బంగారుదేవుడు ఏడుకొండల స్వామిని దర్శించు కున్నారు. అయితే ఇంత భారీమొత్తంలో బంగారునగలు ధరించిన వీళ్ళకు 15మంది భద్రత సిబ్బంది కాపలాగా రావడం మరో విశేషం. చివరకు భక్తులు బంగారు భక్తులతో ఫోటోలు దిగడానికి ఉత్సాహం చూపారు. ఇదిలా ఉండగా ఈ భక్తులు వచ్చిన కారుకు కూడా బంగారు కోటింగ్‌తోనే ఉండటం ఆశ్చర్యం. వాళ్ళు కారెక్కి వెళ్ళేవరకు భక్తులు అలానే చూస్తూ నిల్చుండిపోయారు.

# దర్శనం కోసం దళారులను నమ్మి మోసపోకండి

### దర్శనం టిక్కెట్లతో వ్యాపారంచేస్తే కఠిన చర్యలు : టిటిడి హెచ్చరిక

**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు దళారులను నమ్మిమోసపోవద్దని, పలురకాల దర్శనాల పేరుతో మోసగాళ్ళు వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి హెచ్చరించింది. ఇప్పటికే తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకుడు అన్నాదురై పాస్‌పోర్ట్‌లోని చివరినంబర్లు మార్పుచేసి ఆన్‌లైన్‌లో కల్యాణోత్సవం టిక్కెట్లు బుక్‌చేసి, అధిక ధరలకు విక్రయించినట్లు టిటిడి తెలిపింది. విజిలెన్స్ వింగ్ దీనిపై నిఘా ఉంచి పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించారు. తమిళనాడుకు చెందిన నలుగురు భక్తులు గురువారం ఉదయం తిరుమల శ్రీవారి కల్యాణోత్సవానికి నకిలీ టిక్కెట్లతో వైకుంఠంలోనికి ప్రవేశించారు. వీరిని విజిలెన్స్ అధికారులు గుర్తించి పట్టుకోవడంతో దళారీ విషయం వెలుగుచూసింది. కొంతమంది దళారులు భక్తులను ఇలా మోసం చేస్తున్నారని, అయితే భక్తులు నమ్మిమోసపోవద్దని హెచ్చరించారు. కాగా భక్తులు తమ దర్శనాలకు సంబంధించి టిటిడి అధికారిక వెబ్‌సైట్ "హెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎపి.జివోవి.ఇన్"వెబ్ సైట్‌లోనే బుక్‌చేసుకోవాలని, దళారులను ఆశ్రయించి తమ దర్శన టిక్కెట్లు నష్టపోవద్దని టిటిడి మరోసారి విజ్ఞప్తి చేసింది.

వార్త

మన జీవితానికి ఒక ఉద్దేశ్యం,
ఒక లక్ష్యం ఉంటేగాని
అది జీవితం అనిపించుకోదు.

-రాచెల్

# అప్పుల సాగులో అన్నీ తిప్పలే!

గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రకృతి సహాయ నిరాకరణ, మరో పక్క తోటిమనిషి చేస్తున్న దోపిడీతో అన్నదాతలు కుదేలైపోతున్నారు. విత్తేదగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు గురవుతున్నాడు. మరో జీవనం లేక,రాక, ఏ అవకాశం లేక విధిలేని పరిస్థితుల్లో గ్రామాల్లోనే ఉంటున్నారు.ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్నిపుట్టిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాలబాట పట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నగరాలబాట పట్టారు. అందుకే నగరాలు ఊహాకందకుండా విస్తరిస్తుంటే గ్రామాలలో జనాభా తగ్గిపోతున్నది.కరోనా ఉధృత సమయంలో ఎన్ని కోట్లమంది వ్యవసాయ కూలీల రైతులు వలసలు వెళ్లారో బయటపడింది. మరొకపక్క ప్రకృతి కూడా రైతులపై పగపట్టినట్లు వ్యవహరిస్తున్నది. అతివృష్టి అనావృష్టితో రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నది. కురిస్తే కుంభవృష్టి, లేకపోతే అనావృష్టి అన్నట్లుగా ఉంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రైతులకు చేయూతనిచ్చేందుకు వారి అభ్యున్నతికిలక్షలాది కోట్ల రూపాయలతో ఎన్నోపథకాలు చేపట్టారు, చేపడుతున్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ భారం తగ్గించేందుకు రెండు లక్షల రూపాయల వరకు ఉన్న అప్పులను మాఫీచేస్తున్నది.అయితే ఇందులో కొన్ని ఆంక్షలు పెట్టడంతో కొందరు ఈ మాఫీకి దూరమవుతున్నారు. ఇక సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. విద్యుత్ వ్యవసాయానికి ఉచితంగానే ఇస్తున్నారు. ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు.రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది. మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు. అసలు పాలకులు ఇస్తున్న సబ్సిడీలు, ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నప్పుడు ప్రకటిస్తున్న కోట్లాది రూపాయలు ఏ మేరకు అందుతున్నాయి? తదితర విషయాల జోలికి వెళ్తున్నట్లు కన్పించడంలేదు. అన్నింటికంటే ముఖ్యంగా రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. బ్యాంకర్లకు, అధికారులకు మధ్య సమన్వయం లేకపోవడంవల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ వ్యాపారుల వద్దకు అప్పుకోసం వెళ్లాల్సిన పరిస్థితుల నుండి రైతులను బయటవేయలేక పోతున్నారు. ఇప్పటికీ రైతులు చేస్తున్న ప్రతి వెయ్యిరూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీవ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల గురించి చెప్పాల్సిన పనిలేదు.నలభైశాతం మందికి పైగా రైతులకు సాధారణ వడ్డీకి అప్పు లభిస్తుండగా పదిశాతం, ముప్పైశాతం మంది వరకు చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నా రు. ఇదంతా ఒక ఎత్తయితే వ్యవసాయ రంగాన్ని నకిలీ, నాసిరకం విత్తనాలు సంక్షోభంలో నెట్టివేస్తున్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు,ఎరువులను అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఈ యేడాది కూడా నాసిరకం, నకిలీ విత్తనాలతో ఎందరో రైతులు దగాపడ్డారు. వ్యవసాయానికి మూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. విత్తనాలు కల్తీ జరిగో, నాసిరకం అయితేనో అవి విత్తిన రైతుల పరిస్థితి మాటల్లో వర్ణించలేం. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో పెట్టుబడిపెట్టి నెలల తరబడి ఇంటిల్లిపాది కాయాకష్టం చేసి పంట నోటికందుతున్న దశలో తాము మోసపోయామని తెలిస్తే ఆ రైతే కాదు ఆ కుటుంబం మొత్తం కుప్పకూలిపోతుంది. ఏంచేయాలో దిక్కుతోచదు. ఎవరు ఆదుకుంటారో అర్థంకాదు.పంటకోసం చేసే అప్పులు ఎలా తీర్చాలో ఆలోచనలకు అందని పరిస్థితి ఇంకొకపక్క అప్పుల వాళ్ల ముందు ఆత్మాభిమానం చంపుకొని తలవంచుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. గిట్టుబాటు ధర కూడా సమస్యే. ఆటుపోట్లు తట్టుకొని పంట చేతికి వచ్చిన తర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల కాలంలో గగనమైపోతున్నది. ఈ సమస్యలన్నీ ఇప్ప టికిప్పుడు పుట్టుకొచ్చినవి కావు. మూడు, నాలుగు దశా బ్దాలుగా వ్యవసాయరంగానికి పాలకులు నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. మనదేశంలో మొత్తం భూభాగంలో నలభైఆరు శాతానికిపైగా వ్యవసాయయోగ్యమైనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది, పదకొండు శాతం మించిలేదు. పారి శ్రామికంగా సాఫ్ట్‌వేర్ వంటి రంగాలు ఎంతటి అభివృద్ధి సాధించినా ఇప్పటికీ భారత్‌లో నూటికి అరవైశాతం మందికిపైగా గ్రామాల్లో వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ మన పాలకపెద్దలు అగ్రభాగంలో ఉన్న అధికశాతాన్ని విస్మరించి ముప్పైనలభై శాతం ఉన్న ప్రజల మీదనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అందుకే నగరాల్లో, పట్టణాల్లో లక్షీృపతుల సంఖ్య ఎంత పెరిగిపోతున్న దో గ్రామాల్లో నిరుపేదల సంఖ్య అంతకు పదిరెట్లుగా పెరుగుతున్నది. ఇక పొరుగునున్న చైనా, తైవాన్, కొరియా, జపాన్ వంటి దేశాలు వ్యవసాయ రంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడి పెంచడమే కాక వ్యవసాయరంగాన్ని లాభసాటిగా మార్చుకుంటూ పురోగాభివృద్ధివైపు పరుగు లీడుతుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను దాదాపు ఒకమూలకు పెట్టి దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుపుచ్చుతున్నాం. ఫలితంగా వ్యవసాయం నష్టాల ఊబిలోకి కూరు కుపోతున్నది. ఖర్చులు పెరిగి రాబడి తగ్గి అన్నదాతలు అప్పులపాలవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు.

ప్రతి వ్యక్తి గొప్పవాడు కావడానికి ప్రయత్నించవచ్చు. కాని అది ఇతరుల పతనం ద్వారా మాత్రం కాకూడదు.



జాన్సన్

బాధ్యత తెలిసిన వ్యక్తికి పనే ప్రపంచం, బాధ్యతారహితులకు సోమరులే ఆదర్శం.



లోవెల్

## ప్రజావాక్కు



### అవినీతి అంతం కావాలంటే..

**నేడు** దేశమంతా అవినీతి పెచ్చుమీరడంతో అన్ని రంగాలలోనూఅవినీతి జలగలు పాతుకుపోయాయి. సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాలకు పనుల కోసం వెళ్లినప్పుడు అక్కడ అవినీతిపరులతో తీవ్ర ఇబ్బందులకు గురవడం చూస్తున్నాం. వారి చేయి తడపకపోతే ఏదొక సమస్యను సృష్టించి, వాయిదా వేస్తుంటారు. నాయకులు అవినీతిని అరికడతామని చెబుతారేకాని,అవినీతి పరుల ఆగడాలను అదుపు చేయలేకపోతున్నారు.ప్రజలు చేసేదేమీలేక వారు అడిగినంత ఇచ్చి తమ పనులను చేయించుకుంటున్నారు. ఈ అవినీతి భూతాన్ని అంతంచేయడానికి ఒకబలమైన స్వయం ప్రతిపత్తిగల చట్టంరావాలి. ఆచట్టాన్ని చిత్తశుద్ధితో అమలుపరిచేవారు కావాలి. అవినీతి లేని సమాజాన్ని చూడాలం టే ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీగా ఉండాలి.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

### కాలుష్యాన్ని నివారించాలి

**పర్యావరణ** పరిరక్షణ కొరకు నీటి కాలుష్యం నుండి మనం కాపాడుకోవాలి, మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా కలర్స్ లేని పెద్ద వినాయక విగ్రహాలు మట్టితో చేసి నీటిలో కరిగేవిధంగా విగ్రహాలు తయారు చేయడానికి తయారీదారులను చైతన్యపరచాలి. ఇప్పటికే వాతావరణం అంతా కలుషితమైనది. ఈ కలుషితమైన వాతావరణాన్ని నిర్మూలించడం చాలా అవసరం.

-సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

### ప్రజలపై పన్నుల భారం

**రాష్ట్రంలో** సంక్షేమ పథకాలతో ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయపార్టీలు పోటాపోటీగా జనాకర్షక పథకాలను ప్రకటించాయి.ఏప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి అన్నది నీతి ఆయోగ్ మూల సిద్ధాంతం.అయితే ఈ జనాకర్షక పథకాల భారం పన్నుల రూపంలో మధ్యతరగతి ప్రజానీకంపై భారం పెరుగుతూపోతోంది. అంతేకాక బడ్జెట్‌లోటును పూడ్చేందుకు విద్యుత్ ఇంధన ధరలు, ఇంటి పన్నులు, బస్సు చార్జీల వంటివి భారీగా పెంచుతూపోతున్నాయి. ఈ జనాకర్షక పథకాలను పొందని, ఆశించని సామాన్యులు ఈ అదనపు భారాలు మోయలేకపోతున్నారు. పిల్లల చదువుల కోసం పెట్టే ఖర్చు గతంతో పోలిస్తే చాలా వరకు పెరిగింది.

-ఎం. నాగరాజు, నల్గొండజిల్లా

### పెరుగుతున్న సీజనల్ వ్యాధులు

వర్షాకాల నేపథ్యంలో మురుగునీరునిల్వ ఉండటం వలన దోమలు, ఈగలు పెరిగి మలేరియా,టైఫాయిడ్,డెంగీ, చికెన్‌గున్యా, అతిసారంవంటి విషజ్వరాలు వస్తున్నాయి. ప్రజలు నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ పూల మొక్కల కుండీలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. అదే విధంగా సంబంధిత అధికారులు రోడ్లు, డ్రైనేజీ, క్లీన్‌గా ఉండేలా చూస్తూ దోమల మందు కొడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### సరైన నిర్ణయం

**ఇటీవల** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సినీ అవార్డ్స్ ప్రకటించేందుకు సిద్ధం అయింది. గతంలో నంది అవార్డులను గద్దర్ పేర్న ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. మొదట్లో దీనికి సినీ రంగం నుండి అంత ఉత్సాహం రాలేదు. దానికి స్వయంగా ముఖ్యమంత్రి సినీ పెద్దలకు తెలిపారు. వారిని ఒక కమిటీ వేయమని కోరారు. వెంటనే మనసు మార్చుకున్న సినీ పెద్దలు ఒక కమిటీని ఏర్పాటు చేశారు.దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దాన్ని ఆమోదించారు ముఖ్యమంత్రి. ఇది శుభ తరుణం. గత ప్రభుత్వం సినీఅవార్డ్స్‌పై దృష్టి పెట్టలేదని కొంద రు సినీ నటీనటులు విమర్శలు చేశారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### చేనేతను ప్రోత్సహించాలి

**అవును** నిజమే. మళ్లీ తెలంగాణ అభివృద్ధి మంత్రం అంతా భాగ్యనగరం చుట్టూ పరిభ్రమనం చేయబోతుంది. ఇది నిజంగా విచారకరం. ఇప్పటికీ హైదరాబాద్ సైబరాబాద్ లాంటి అభివృద్ధి జోన్స్ ఉండగా మరింతఒత్తిడి అక్కడే ఎందుకో అర్థం కాదు. సిరిసిల్ల లాంటి ప్రాంతాలు ఉపయోగకరంగా ఎందుకు లేవు. వాటి మీద పాలకుల దృష్టి పెట్టకపోవడం వల్లే కదు. కేంద్రమే ఎందుకు సహాయం చేయాలి. సిరిసిల్లలో దుబ్బాకలో నారాయణపేట కొడకండ్ల లాంటి ప్రాంతాలలో ఎందుకు చేనేత క్లస్టర్లను అభివృద్ధి చేయకూడదు. ఎందుకు చేనేత హబ్‌గా తెలంగాణ మారకూడదు. చేనేత రంగంలో పద్మశ్రీలు అందుకున్న నేపథ్యం మనది. నూతన ఆర్థిక సంస్కరణల రూపంలో తెలంగాణలో చేతి వృత్తులు గిడసబారిపోయిన నేపథ్యంలో ఇప్పుడు వికేంద్రీకరణ ప్రక్రియ ద్వారా నూతన మార్పులకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే చేనేత బాగుపడుతుంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఈ అఘాయిత్యాలకు అంతమెప్పుడు?

**మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు కానీ, దాడులు కానీ నిందితుల్లో అధికశాతం మత్తులో ఉండే ఈ దురాగతాలకు పాల్పడుతున్నట్లు పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలకు సంబంధించి తిరుగులేని సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేసి నేరస్తులకు శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనేందుకు శిక్షల శాతమే అద్దంపడుతున్నది. కొత్త చట్టాలు తెస్తే మంచిదే. కానీ ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా వ్యవహరించగలిగిన సత్తా, సమర్థత ఉన్న అధికారులు కావాలి. ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఈ దారుణాలు ఇలానే నిరాటంకంగా సాగిపోతాయి. మరెందరో మహిళలు సమిధలు కాకతప్పదు.**

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు ఎందరు నేతలు హెచ్చరించినా మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వికృత రూపం దాలుస్తున్నాయి. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని మనం పోదాం అన్నట్టుగా చట్టాలన్నా, అధికారులన్నా పాలకులన్నా ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. యావత్ దేశాన్ని నిర్ఘాంతపరిచిన కోల్‌కతా వైద్యవిద్యార్థిని హత్యాచార సంఘటనలో ఒక్కొక్కటి వెలుగు చూస్తున్న విషయాలు గుండెలను పిండేస్తున్నాయి. చదువు సంధ్యలు పెరిగేకొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచి ఏదో, చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నామనిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రధానంగా అత్యంత పాశవికంగా చేసిన ఈ హత్యను ఆత్మహత్యగా బయట ప్రపంచానికి చెప్పేందుకు బెంగాల్ పోలీసులు చేసిన ప్రయత్నాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానంతోసహా సమాజం మొత్తం తప్పుపడుతున్నది. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయపై జరిగిన అత్యాచార సంఘటన ఒక్క భారత్‌లోనేకాదు అప్పట్లో యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది.స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా యువత ముందుకువచ్చి ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో దిగివచ్చిన ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. ఏకంగా భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చట్టాన్ని రూపొందించారు.ఆ చట్టానికి 'నిర్భయ' చట్టంగా నామకరణం చేశారు. నేరం రుజువైతే జీవితకాలంతోపాటు, నేర తీవ్రతను బట్టి మరణశిక్ష విధించే విధంగా చట్టానికి పదును పెట్టారు. దీని తర్వాత అయినా కొంతమేరకు మహిళలపై నేరాలు తగ్గుతాయని ఆశించారు. కానీ ఆ తర్వాత కూడా ఏమాత్రం తగ్గలేదు కదా పెరిగిపోతున్నాయి. మాతృమూర్తిగా, అర్థాంగిగా, సోదరిగా, కన్నకూతురిగా, సమున్నత గౌరవ మర్యాద,మన్ననలను అందుకోవాల్సిన మహిళలపై హింస పెరిగిపోతున్నది. బాలికలపై లైంగిక హింస, వేధింపులు, అత్యాచారం సైబర్ నేరాలు లాంటి దాష్టీకాలు ఎన్నో జరుగుతున్నాయి. ఆ వేధింపులు, బాధలు భరించలేక మరోదారి లేక దేశవ్యాప్తంగా యేటా వేలాది మంది బాలికలు, మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరోపక్క ఎన్నో నేరాలు వెలుగు చూడడంలేదు. అందుకు రకరకాల కారణాలున్నాయి. పోలీసు స్టేషన్‌ల్లో నమోదైన కేసుల్లో కూడా అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. మరికొన్ని యేళ్లతరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. తాజాగా కోల్‌కతా ఆర్జీకర్ వైద్యకళాశాలలో జరిగిన సంఘటన దేశాన్ని ఒక్కసారిగా నివ్వెరపరిచింది. దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. దేశవ్యాప్తంగా వైద్యం అందించాల్సి వైద్యులు రోడ్లపైకి వచ్చి పది రోజులకు పైగా ఆందోళనలు చేసి రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సుప్రీం ధర్మాసనంచేసిన సూచనమేరకు గురువారం సమ్మె విరమించారు. ఈ దారుణ సంఘటన చోటు చేసుకున్న తర్వాత అక్కడ స్థానిక పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఘోరాన్ని సుమోటోగా స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం మంగళవారం విచారణ చేపట్టడంతో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. న్యాయస్థానం ఆదేశం మేరకు విచారణ చేపట్టిన సిబిఐ బుధవారం వరకు దర్యాప్తులో తమకు అందిన సమాచార నివేదికను సుప్రీం కోర్టు ముందు పెట్టడంతో బెంగాల్ పోలీసులు ఈ కేసును పక్కతోవ పట్టించడానికి ఎంత బరితెగించిపోయారో వెలుగు చూసింది. ఆగస్టు 9వతేది అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటన గూర్చి ఉదయం స్థానిక పోలీసులకు వైద్యురాలు అపస్మారక స్థితిలో ఉందని ఆస్పత్రి వర్గాలు సమాచారం ఇచ్చాయి. వాస్తవానికి ఆమె అంతకు ముందే చనిపోయింది. ఆ తరువాత అక్కడికి చేరుకొన్న పోలీసులు మృతదేహం డజనుకు పైగా గాయాలున్నా, ఆమె పెనుగులాడినట్లు సీన్‌లో కన్పిస్తున్నా ఆత్మహత్య అంటూ తల్లితండ్రులకు చెప్పారు.కనీసం తమ కుమార్తె శవాన్ని చూడడానికి కూడా అనుమతించకుండా మూడుగంటలకు పైగా వేచి చూసేలా చేశారు. అటు విద్యార్థులు, ఇటు ప్రజలు పెద్దఎత్తున గుమికూడడంతో విధిలేని పరిస్థితుల్లో సాయంత్రం ఆరుగంటల నుండి ఏడు గంటల వరకు పోస్టుమార్టం చేయించారు. అంటే అప్పటి వరకు వారు ప్రచారం చేస్తున్న ఆత్మహత్య కాదని అసహజ మరణమని తేలిపోయింది. పోస్టుమార్టాన్ని వీడియో తీయాల్సిందేనని ఆ వైద్యురాలి సహచరులు, సీనియర్ డాక్టర్లు పట్టుపడితే తప్ప తీయించలేదు. అంతదాకా ఎఫ్ఐఆర్ చేయలేదు. ఎట్టకేలకు రాత్రి పదకొండున్నర గంటలకు అంత్యక్రియలు పూర్తయిన తరువాత ఎఫ్ఐఆర్ చేశారు. ఇందులో పోలీసులతోపాటు ఆ కాలేజి ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తున్నది. సంఘటనా స్థలంలో సీన్ మొత్తం మార్చేశారని, ఈ కేసు తమకు సవాలుగా మారిందని దర్యాప్తు చేస్తున్న సిబిఐ గురువారం సుప్రీంకు తెలిపింది. మొత్తం మీద ఈ కేసులో బెంగాల్ పోలీసులు వ్యవహరించిన తీరు తమ ముప్పైయేళ్ల సర్వీసులో ఎన్నడూ చూడలేదని ఈకేసును విచారిస్తున్న ధర్మాసనం వ్యాఖ్యానించింది.యావత్ దేశాన్ని కదిలించిన యువ వైద్యురాలి పాశవిక హత్యోదంతంలో ఎందుకో ఏమో కానీ, వెనుక ఎవరు ఉన్నారో కానీ సంఘటన జరిగినప్పటి నుంచి పోలీసులు వ్యవహరించిన తీరు అనేక అనుమానాలకు తావిస్తున్నది. దారుణ ఘోరానికి గురైన వైద్యురాలి మృతదేహం కళ్లముందు ఒంటినిండా గాయాలతో కన్పిస్తున్నా దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ఎందుకు ప్రయత్నం చేశారు? మొత్తంమీద ఈ కిరాతకం వెనుక మరి కొందరి హస్తం ఉండ వచ్చుననే వాదనలు వినిపిస్తున్నాయి. నిందితుడు సంజయ్ రాయ్‌ను తప్పించేందుకే ఇంతపెద్ద ఎత్తున ప్రయ త్నాలు జరిగాయంటే నమ్మశక్యంగా లేదు. ఆ ఆస్పత్రిలో అవినీతి రాజ్యం ఏలుతున్నట్లు మందులే కాదు, శవాలను కూడా అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అవి నీతిని హత్యకు గురైన యువ డాక్టర్ ప్రశ్నించేదని, అందుకే కొందరు పెద్దలు ఒక వ్యూహం ప్రకారం మట్టుపెట్టారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మానసిక రోగి అయిన ఒక కిరాతకుడిని ఈ కేసులో ముద్దాయిని చేసి తాము బయట పడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకు బెంగాల్ పోలీసుల వ్యవహారశైలి బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా సిబిఐ దర్యాప్తులోనైనా వాస్తవాలు వెలుగుచూస్తాయని ప్రజాస్వామ్యవాదులు ఆశా భావం వ్యక్తం చేస్తు న్నారు. ఇకపోతే అభంశుభం తెలియని మూడు, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు బాలికలను బాత్ రూమ్‌కి వెళ్లినప్పుడు టాయిలెట్ శుభ్రం చేసే వంకతో వారి వద్దకు వెళ్లి దారుణంగా ఒక స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. మహారాష్ట్రలోని థానే జిల్లాలోని బద్లాపూర్ పట్టణంలో ఒకపాఠశాలలో ఈ ఘోరం జరిగింది. పెద్దఎత్తున ప్రజలు వీధుల్లోకి రావడంతో ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. ఏదిఏమైనా మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, బలత్కారాలు, వెంటపడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. దీన్ని అడ్డుకునేందు కు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. మహిళలపై జరు గుతున్న అత్యాచారాలు కానీ, దాడులుకానీ నిందితుల్లో అధికశాతం మత్తులో ఉండే ఈ దురాగతాలకు పాల్పడుతున్నట్లు పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలకు సంబంధించి తిరుగులేని సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేసి నేరస్తులకు శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు అంత సమర్థవంతంగా వ్యవహరించ లేకపోతున్నారనేందుకు శిక్షల శాతమే అద్దంపడుతున్నది. కొత్తచట్టాలు తెస్తేమంచిదే. కానీ ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా, రాజకీయ ఒత్తిడిలకు లొంగ కుండా వ్యవహరించగలిగిన సత్తా, సమర్థత ఉన్న అధికారులు కావాలి. ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా పాలకులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఈ దారుణాలు ఇలానే నిరాటంకంగా సాగిపోతాయి. మరెందరో మహిళలు సమిధలు కాకతప్పదు. ●


దామెర్ల సాయిబాబ

## ఒక్క మాట

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగనభట్ల

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారం. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరులేకపోతే పచ్చని చెట్లు,పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టిగడ్డలా ఉంటుంది భూమి. భూమి మీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. నీరు ఘన ద్రవ, వాయురూపంలో ఉంటుంది. భూ మండలంపై 71 శాతానికిపైగా ఆవరించి ఉంది. కొత్త కొత్త సమ్మేళన పదార్థాలతోను, విషపూరిత రసాయన పదార్థాలతోనూ నీరు కలుషిత మవుతున్నది.అలా కలుషితమైన జలం, జలచక్రం ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థాలను, అనగా రసాయన పదార్థాలను కూడా కలుపుకొని వాయురూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించగానే ద్రవించి తిరిగి వర్షరూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినప్పుడు రంగులలో వర్షం కురవడం, ఆమ్లవర్షాలు కురవడం సర్వ సాధారణం.దాంతో ప్రకృతికి అపార నష్టం జరుగుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి. ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త ద్రావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవరసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలున్నారు. మంచి నీళ్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగుమురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలాచోట్ల





నీటికొరత మూలంగా, కనీసం తాగునీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహుదూరం కిలోమీటర్ల వరకు నడిచివెళ్లి తాగునీటి ని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరుచాలా ఎక్కువ పరిమా ణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99శాతంఉన్నది ఉప్పు నీరే. ఇది 97 శాతం సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి పనికొచ్చే నీరు ఒకశాతం మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86శాతం, నదుల్లో 0.02 శాతం ఉండగా మిగిలినవి భూగర్భజలాలు. ప్రపంచవ్యాప్తంగా తాగడానికి ఉపయోగపడే నీరు 0.3శాతం మాత్రమే.ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. ఇవన్నీ తెలిసినా,నీటిని వృథా చేస్తున్నాం.నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరులేక దాహంతో అల్లాడిపోతుంటే మనకు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసా గితే 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ,దేశ సరిహద్దులో కాపలాకా యాల్సిన సైనికులు నీటి వనరులచుట్టూ కాపలా కాసే పరిస్థితి ఉంటుందని తలంటుకోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడిగుండుతో జీవిస్తారనీ, స్త్రీ, పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని, దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు.భారత చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది.నీటిసంరక్షణ చర్యల్లో భాగంగాఉన్న నీటినిసద్వినియోగం చేసుకోవడం,వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యమివ్వాలి. ●

# నిరుద్యోగ పెరుగుదలను కట్టడి చేయాలి



డాక్టర్ ఏనుగొండ నాగరాజు నాయుడు

దేశంలో నిరుద్యోగిత 3.2 శాతానికి తగ్గిపోయినట్లు పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే వెల్లడించిందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2014-23 సంవత్సరాల మధ్యకాలంలో 125 మిలియన్ ఉద్యోగాలను సృష్టించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిశోధక విభాగం నివేదిక వెల్లడించిందని ఆర్థికమంత్రి తెలిపారు. అవి రెండు ప్రభుత్వ నివేదికలే. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామీ (సిఎంఐ) ఈ డేటా ఆ నివేదికల వివరాలకు విరుద్ధంగా ఉన్నది. దేశంలో నిరుద్యోగిత ప్రస్తుతం9.2 శాతంగా ఉన్నదని ఆ ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థ పేర్కొంది. భారత్‌లో నిరుద్యోగులుగా ఉన్నవారిలో 83 శాతం మంది యువజనులేనని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్‌ఓ వెల్లడించింది. 2030నాటికి దేశంలో 14.8 కోట్ల ఉద్యోగాలు అవసరమట. ఇవి ఎవరికి? నిరుద్యోగులకా? పెట్టుబడిదారులకా? ఉద్యోగ అవకాశాలు పెరిగిపోతున్నాయని ఒకవైపు చెబుతూనే కోట్లకుకోట్ల నిరుద్యోగులు ఉన్నారని చెప్పడం పాలకుల మాటల చాతుర్యమే కదా. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు అనుబంధంగా ఉన్న అంతర్జాతీయ శ్రామిక సంస్థ ప్రకారం మనదేశంలో నిరుద్యోగం ముఖ్యంగా యువతల్లో ఉందని చెప్పడం చూస్తుంటే పాలకులు చెప్పే మాటలకు అధికారిక గణాంకవివరాలు తెలియచేసే సంస్థలకు పొంతన లేకుండాపోయింది. రాజకీయ లెక్కలేగాని అధికారిక సంఖ్యాపరమైన సమాచారం నిరుద్యోగంపై ప్రభుత్వాలు ఎందుకు దృష్టిపెట్టలేకపోతున్నాయి? ఉద్యోగాల కల్పన విషయంలో భారత్ జి20 సభ్యదేశాలన్నిటికంటే వెనుకబడిందని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అన్నారు. దేశంలో 2030 నాటికి 14.8 కోట్ల అదనపు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2010లో ప్రారంభమైన దశాబ్దంలో భారత్ సగటున 6.6శాతం జిడిపి వృద్ధిని నమోదు చేయగా ఈ కాలానికి ఉద్యోగాల కల్పన రేటు మాత్రం రెండు శాతానికి పరిమితమైంది. జి20లోని ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోఉద్యోగాల కల్పన చాలా తక్కువగా ఉంది. అయితే మన రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా ప్రచురించిన కెలమ్స్ డేటా ప్రకారం మనదేశంలో 2017-18లో 47.5 కోట్ల ఉద్యోగాల నుండి 2023-24లో 64.33 కోట్లకు పెరిగారని చెబుతున్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ఆర్థిక శాస్త్రవేత్తలు కరోనా కాలంలో వలస కూలీలందరూ తమ ఊర్లకు వచ్చి వ్యవసాయరంగంలో పనిచేయడంకూడా ఉద్యోగకల్పన జరిగినట్లుగా భావించి 2017-18లో 47.5 కోట్ల నుంచి 2023-24 నాటికి 64.33 కోట్లకు పెరిగిందని చెప్పడం ఇది ఏ కొలబద్ధ ప్రకారమని అది ఉద్యోగిత కాదని గత్యంత



రం లేని బతుకుతెరువు మాత్రమేనని అంటున్నారు. 2010-20 మధ్యకాలంలో దేశంలో వృద్ధిరేటు 6.6 శాతం మాత్రమే ఉండగా ఉద్యోగ కల్పనరేటు రెండు శాతం మాత్రమే నమోదైంది. ఇటువంటి పరిస్థితుల్లో ఇన్ని కోట్ల మందికి ఉద్యోగ కల్పన ఎలా జరిగిందనేది సందేహమే. 1980లో 14 శాతం జిడిపి పెరిగితే తద్వారా 28 లక్షల ఉద్యోగాలు రాగా తద్వారా 1990-2000 మధ్యకాలంలో ఉద్యోగాలు పెరుగుదల రేటు జిడిపి పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది. 2000-2010 మధ్యకాలంలో ఒకశాతం జిడిపి పెరుగుదల రేటుకి 52,000 కొత్త ఉద్యోగాలు మాత్రమే వచ్చాయి.ఇలా వరుసగా సగానికి సగం ఉద్యోగాల పెరుగుదల రేటు తగ్గిపోతున్నది కాబట్టి జిడిపి పెరుగుదల రేటు ఉద్యోగ కల్పన సూచిక కాదు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామిక్ ప్రకారం 2020-24 సంవత్సరాల వయసు వారిలో 63శాతం నిరుద్యోగులున్నారు. యువతలో ప్రతి పదిమందిలో ఆరుగురు నిరుద్యోగులు సెప్టెంబర్ 2021లో 19యేళ్ల వయసు వాళ్లలో 67.21శాతం, 20-24 సంవత్సరాల వారిలో 46.28శాతం,25-29 వయసు వాళ్లలో 13.24 శాతం నిరుద్యోగులున్నారు. దేశ భవిష్యత్తు యువశక్తిపై ఆధారపడి ఉంటుంది. పనిచేసే వయసులో ఉన్నవారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని ముందుకు నడిపించేది వారే. అటువంటి వారే నిరాశనిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఎలా? 1991 నుంచి సరళీకృత ఆర్థిక విధానాలు లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ చేపట్టిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్‌పరం చేయడం జరుగుతున్నది. 2021 నాటికి ప్రభుత్వరంగ సంస్థలు 365కు చేరాయి. ఆ మేరకు ఉద్యోగాల కల్పన జరిగింది. 2013లో కేంద్రప్రభుత్వరంగ సంస్థల్లో 17.3 లక్షల ఉద్యోగాలు ఉండగా, 2022లో ఉద్యోగాలు పది లక్షలు తగ్గిపోయాయి.అందులోనూ కాంట్రాక్ట్ కార్మికులుగా 43 శాతం మందికి నియామకాలు జరిగాయి. ఇలా దేశంలో మెల్లగా ప్రైవేట్‌రంగం విస్తరించి కార్పొరేట్ రంగానికి పునాదులు బలంగా ఏర్పడడంతో ఉద్యోగ కల్పన లేక నిరుద్యోగులు గిగ్ వర్కర్లుగా జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2011నుంచి నేటివరకు 16లక్షల మంది భారత దేశ పౌరసత్వం వదులుకున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రెయిన్ అంటారు. మరొకపక్క విద్యార్థులు కూడా దేశంలో తగిన విద్యాఉపాధి సౌకర్యాలు లేక విదేశీ విద్యకు ఉపాధికి పరిగెడుతూ అక్కడే స్థిరపడిపోతున్నారు. 2024 నాటికి 1.8 మిలియన్ భారతీయులు 85 బిలియన్ డాలర్లను విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే ఈ ఆదాయం ఎటుపోతున్నదో అర్థం చేసుకోవచ్చు. గిగ్ ఎకనామీ పెరిగిపోయిన నేపథ్యంలో ఉపాధి అవకాశాలు జీతభత్యాలు పర్మినెంట్‌గా లభించకపోవడంతో వాటికి చట్టబద్ధత కూడా లేకపోవడంతో నిరాశవాదంతో యువత వలసబాటపడుతున్నారు. అభివృద్ధి అంటే అందరి వృద్ధి అంతేగాని కొందరి వృత్తి కాదనిగాంధీజీ అన్నారు. దేశపు ఆదాయం ఎంత అనేది ముఖ్యం కాదు. ప్రజలకు కనీస అవసరాలు తిండి, వసతి, విద్య,వైద్యం ఏ మేరకు జరుగుతున్నది అనేదిముఖ్యం. దేశ ప్రజల స్వయం పోషకత్వం ఉద్యోగ కల్పనతోనే సాధ్యం. ●

# హత్యాచారం కేసులో మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు

## ప్రిన్సిపల్ అవినీతి విచారణ కేసు సిట్ నుంచి సిబిఐకి బదలీ

**కోల్‌కత్తా, ఆగస్టు 23:** ఆర్జీకర్ ఆసుపత్రిలో జరిగిన వైద్యవిద్యార్థిని హత్యాచారం సంఘటనలో పొంతనలేని సమాధానాలు వస్తున్నందున సిబిఐ మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహిం చేందుకు అనుమతులు కోరుతోంది. ఇప్పటికే నిందితుడు సంజయ్‌రాయ్‌తోపాటు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్ తోపాటు ఇపుడు ఇద్దరు మొదటి సంవత్సరం పిజి విద్యార్థులు, మరొక హౌస్ సర్జన్‌తోపాటు ఒక ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థిని కూడా పాలిగ్రాఫ్ టెస్టు చేస్తే తప్ప వాస్తవాలు వెలుగులోకి రావని సిబిఐ విశ్వసిస్తోంది. నలుగురు డాక్టర్లు ఈ సంఘటనలో భాగస్వాములయ్యారని చెప్పలేకపోయినా సాక్ష్యాలు తారుమారు చేయడంలో కుట్ర చేసినట్లు సిబిఐ అనుమానిస్తోంది. వైద్యురాలు లైంగిక దాడికి గురయి చనిపోయేముందు జరిగిన సంఘటనలను కూడా పరిగణనలోనికి తీసుకున్న సంస్థ దర్యాప్తును మరింత లోతుగా చేయాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఉదయం 9.30 గంటలకు వైద్యురాలి శరీరం చూసినట్లు ఒక వైద్యుడు తెలిపాడు. అధికారులను అప్రమత్తం చేసాడని అంచనా. నలుగురు డాక్టర్లను నగర పోలీసులు ఇప్పటికే ప్రశ్నించారు. మూడో అంతస్తులోని సెమినార్ గదిలో ఈ నలుగురు డాక్టర్లనుంచి వేలిముద్రలు తీసుకుంది. సిసిటివి కేమేరా ఫుటేజి కూడా సాధించింది ఒక హౌస్ సర్జన్ మొదటి అంతస్తు నుంచి మూడో అంతస్తు




లోకి వెళుతుండటం గమనించారు. 2.45 గంటలకు తాను మూడో అంతస్తులోకి వెళ్లానని, ఇంటర్న్ మూడో అంతస్తులోనే బాధితురాలితో మాట్లాడినట్లు కూడా సిబిఐ గుర్తించింది. బాధితురాలితోపాటు ఇద్దరు మొదటి సంవత్సరం పిజి ట్రైనీలు అర్ధరాత్రి భోజనం చేసారు. ఆ తర్వాత సెమినార్ రూమ్‌కువెళ్లి నీరజ్ చోప్రా జావిలిన్ ఈవెంట్‌ను చూసారు. రాత్రి రెండు గంటలకు ఇద్దరు సహచరులు డాక్టర్లు రెస్ట్‌రూమ్‌లోకి వెళ్లిపోయారు. బాధితురాలు ఒక్కరే సెమినార్ గదిలో ఉంది. ఇంటర్న్ కూడా తాను తమకు కేటాయించిన గదిలోనే ఉండిపోయానని చెప్పింది. ఈ గదులన్నీ కూడా సమీపంలోనే పక్క పక్కనే ఉన్నాయి. ఉదయం రాగానే పిజి సహచరులు ఆమె బాడీని గుర్తించి సీనియర్లను అప్రమత్తంచేసారని చెపుతున్నారు. వీటన్నింటికీ పొంతలేని జవాబులు వస్తుండటంతో సిబిఐ వీరందరికీ కూడా పాలిగ్రాఫ్ టెస్టుచేయాలని చూస్తోంది. నిజనిర్ధారణ పరీక్షలు కోర్టు అనుమతితోను, అనుమానితుని అభిప్రాయంతోను మాత్రమే చేయాల్సి ఉంటుంది.

**మాజీ ప్రిన్సిపాల్ అవినీతికేసు సిబిఐకి బదిలీ**

ఇదిలా ఉంటే ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్ అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేయాలని కోల్‌కత్తా హైకోర్టు ఆదేశించింది. ప్రస్తుతం ప్రిన్సిపల్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలను ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ దర్యాప్తుచేస్తోంది. ఇకపై ఈకేసు దర్యాప్తు సిబిఐకి అప్పగించాలని సిసిటివి ఫుటేజిలు, కేసు డైరీతో సహా అన్ని వివరాలను శనివారం ఉదయం పదిగంటల్లోపు సిబిఐకి అందించాలని హైకోర్టు ఆదేశించింది. ప్రిన్సిపల్ తన పదవీకాలంలో అనేక అవినీతి చర్యలకు పాల్పడ్డారని అనాథ శవాలను అమ్ముకోవడం, వాడేసిన సిరంజులు, ఇతర సామగ్రిని రీసైక్లింగ్ చేసి సొమ్ముచేసుకునే వారని ఒక అధికారి స్వయంగా ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇపుడు కళాశాలలో విద్యార్థిని హత్యోదంతం కేసుతో పాటు అవినీతి కేసును కూడా సిబిఐ విచారణ చేస్తోంది. ఇప్పటికే నిజనిర్ధారణ పరీక్షకోసం సిబిఐకి ప్రత్యేక కోర్టు అనుమతినిచ్చింది.

ఇదిలా ఉంటే తీవ్ర నిరసనలు ఆందోళనలతో అట్టుడికి పోయిన ఆసుపత్రి ప్రాంగణం ఇపుడు నిర్మానుష్యంగా మారిపోయింది. విధుల్లోకి ఎవ్వరూ రాక పోవడం రోగులు కూడా అక్కడ లేకపోవడంతో ప్రస్తుతం ఆసుపత్రివద్ద జనసంచారమే లేకుండా పోయింది.

ఇదిలా ఉంటే ఆసుప్రతికి కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ భద్రతను ఏర్పాటు చేయడంతో భద్రతా సిబ్బంది వచ్చి ఆసుపత్రిలో విధులకు ఉపక్రమించారు.



శుక్రవారం కీవ్‌లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

## నేపాల్ నదిలో పడిన భారత్ ప్రయాణికుల బస్సు

# 18 మంది దుర్మరణం

### పొఖారా నుంచి కత్మాండుకు వెళ్తుండగా దుర్ఘటన

**కత్మాండు, ఆగస్టు 23:** నేపాల్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భారత పర్యాటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పటివరకు 16 మందిని కాపాడగా మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగు



ప్రమాదం సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 18 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్‌లోని పొఖారా నుంచి ఖాట్మండు వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి 150 మీటర్ల లోతులో ఉన్న మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో తున్నాయి. యూపిలోని గోరఖ్‌పూర్ నుంచి ఈ బస్సు బయల్దేరినట్లు తెలిసింది. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ప్రమాదం కారణంగా బస్సు తీవ్రంగా ధ్వంసమైంది. ఈ యేడాది జూన్‌లో నేపాల్‌లో ఇలాంటి దుర్ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడడంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.

# బోల్టు పనిచేయని సెమినార్ హాలు

## సిబిఐ విచారణలో వెలుగుచూస్తున్న నిజాలు, ప్రధాన నిందితుడు సంజయ్‌కి 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ

**కోల్‌కతా, ఆగస్టు 23:** యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన కోల్‌కతా వైద్య విద్యార్థిని కేసులో విచారణ చేస్తోన్న సిబిఐ పలు కీలక అంశాలు వెల్లడించింది. సెమినార్ హాల్ డోర్ బోల్ట్ పని చేయడం లేదని తమ విచారణలో బయటపడినట్లు పేర్కొంది. బాధితురాలిని చిత్రహింసలు పెడుతున్న సమయంలో సెమినార్ హాల్ లోపల నుంచి వచ్చిన శబ్దాలు ఎవరికీ వినిపించకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. సెమినార్ హాల్ డోర్ బోల్ట్ విరిగిపోయింది. నేరం జరుగుతుండగా ఎవరూ లోనికి రాకుండా ఉండేందుకు హాల్ బయట నిలుచుని ఎవరైనా సహకరించాచా అనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు సిబిఐ వెల్లడించింది. ఈ విషయాన్ని నిర్ధారించేందుకు సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. బాధితురాలిని చిత్రహింసలు పెడుతున్న సమయంలో సెమినార్ హాలు లోపల నుంచి వచ్చిన శబ్దాలు ఎవరికి వినిపించకపోవడం ఆశ్చర్యానికి కలిగించిందని తెలిపింది. గొళ్లెం పని చేయకపోవడం గురించి ఇంటర్న్‌లు, జూనియర్ డాక్టర్ సిబ్బంది తమ విచారణలో బయటపెట్టినట్లు సిబిఐ వెల్లడించింది. దీంతో బోల్ట్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఆగస్టు 9న తెల్లవారుజామున 2 నుండి 3 గంటల మధ్య హాలులోకి ప్రవేశించిందని



డ్యూటీలో ఉన్న వైద్యుడు చెప్పినట్లు అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను సిబిఐ ప్రశ్నించింది. మరోవైపు కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు కోల్‌కతాలో ప్రత్యేక న్యాయస్థానం 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తాజాగా ఉత్తర్వులు జారి చేసింది.

**ఖాళీ అవుతున్న కోల్‌కతా ఆసుపత్రి**

కోల్‌కత్తా జూనియన్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన ఆర్‌జీ కర్ కాలేజీ ఆసుపత్రి క్యాంపస్ ప్రస్తుతం ఖాళీగా దర్శనమిస్తోంది. కోల్‌కత్తా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో హత్యాచార ఘటన అనంతరం విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనకు ముందు క్యాంపస్ హాస్టళ్లలో 160 మంది మహిళా జూనియర్ డాక్టర్లు ఉండేవారని, ప్రస్తుతం 17 మంది మాత్రమే ఉన్నారని విద్యార్థులు పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రిలోని నర్సింగ్ హాస్టళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. 'ఆగస్టు 9 తర్వాత చాలా మంది క్యాంపస్ నుంచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అర్ధరాత్రి దుండగులు ఆసుపత్రిపై దాడి చేసిన తర్వాత భయంతో మిగిలిన వారు కూడా క్యాంపస్‌ను వదిలి వెళ్లారు. ప్రస్తుతం 17 మందిని మాత్రమే ఉన్నాం. మాకు భయంగా ఉన్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సి వస్తోంది.

నైట్ డ్యూటీ చేస్తున్న ఒంటరిగా ఉన్నప్పుడు అభద్రగా అనిపిస్తోంది అంటూ విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీ ఆసుపత్రిలో దాదాపు 700 మంది వైద్యులు ఉండగా ప్రస్తుతం 110 మంది మాత్రమే విధుల్లో ఉన్నారని, వారిలో 40 మంది మహిళా డాక్టర్లు ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. హత్యాచార ఘటన అనంతరం కేసుపై దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఆగస్టు 14వ తేదీన కొందరు విధ్వంసకారులు కర్రలు, ఇటుకలు, రాడ్లతో ఆసుపత్రి ఆవరణలోకి దూసుకొచ్చి దాడులు చేశారు. అత్యవసర గది, నర్సింగ్ స్టేషన్, మందుల దుకాణం ,ఔట్ పేషంట్ విభాగంతో పాటు సీసీ టీవీలను ధ్వంసం చేశారు. ఈ సమయంలో పోలీసలు ప్రేక్షక పాత్ర వహించారని ఆ సమయంలో అక్కడే నిరసన తెలియజేస్తున్న వైద్య విద్యార్థులు, జూనియన్ డాక్టర్లు ఆరోపించారు. నగర పోలీసు కమిషనర్ వినీత్ కుమార్ గోయల్ సైతం తమ వైపు లోపాలున్నాయని అంగీకరించారు.



# మేనకోడలిని హత్యచేసిన భగ్నప్రేమికుడు

**హర్దోయి(యుపి), ఆగస్టు 23:** తనను కాదని వేరొకరిని పెళ్లిచేసుకుంటున్నదన్న కక్షతో 22 ఏళ్ల మేనకోడలిని హత్యచేసిన వ్యక్తిని యుపిలోని హర్దోయి జిల్లాలో పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడికి తన మేనకోడలితో వివాహేతర సంబంధం ఉన్నదని పెళ్లిచేసుకోవాలనుకుంటున్న తరుణంలో వేరొకరిని పెళ్లిచేసుకునేందుకు ఇష్టపడుతుండటంతో కక్షకట్టి హత్య చేసాడని పోలీసు విచారణలో తేలింది. రక్షా బంధన్ సందర్భంగా తన మేనత్త ఇంటికి వెళ్లింది. అక్కడినుంచి ఎంతకూ తిరిగి రాకపోవడంతో ఆమె తండ్రి రామ్‌సాగర్ పాండే మణికాంత్‌పై అనుమానం వచ్చి పోలీస్ ఫిర్యాదు చేసాడు. తన కుమార్తెను ఆతడే లేవదీసుకుని వెళ్లిపోయాడని ఫిర్యాదుచసాడు. పోలీసులు మణికాంత్‌ను కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా పోలీస్ చీఫ్ నీరజ్‌కుమార్ జదౌన్ మాట్లాడుతూ తన మేనకోడలితో తనకు సంబంధం ఉందని రెండేళ్లుగా కొనసాగుతోందని, ఇటీవలే ఆమె మరొకరిని పెళ్లిచేసుకుంటున్నట్లు చెప్పిందన్నారు. దీనితో కక్షకట్టిన మణికాంత్ ఆమెను హత్య చేసినట్లు అంగీకరించాడన్నారు. మణికాంత్ హతురాలి ఫోన్‌ను కదులుతున్న బస్సునుంచి విసిరేసాడు. ఇక నిర్మాణంలో ఉన్న భవనం నుంచి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు పంపించామన్నారు. మృతురాలి తండ్రి రామ్‌సాగర్ పాండే మాట్లాడుతూ తన కుమార్తెను మణికాంత్ ఇంటిదగ్గర మధ్యాహ్నం మూడు గంటలవరకు దించివచ్చానని, తమ స్వగ్రామానికివెళ్లి ఆ తర్వాత లక్నోకు వెళ్లానన్నారు. రెండు రోజుల తర్వాత మణికాంత్ తనకు ఫోన్‌చేసి తన కుమార్తె ఆచూకీ తెలియడంలేదని, ఆమె ఫోన్ కూడా స్విచ్‌ఆఫ్‌లో ఉందని చెప్పాడన్నారు. ఎవరితోనో లేచిపోయిందని చెప్పడంతో తాను మణికాంత్‌పైనే అనుమానం వచ్చి ఫిర్యాదుచేసానన్నాడు. తనకుమార్తె పెళ్లిని నవంబరు 27వతేదీ నిర్ణయించామని, పెళ్లి చేసుకోవద్దంటూ ఒత్తిడిచేస్తున్నాడని తరచూతనతో చెప్పిందని, కానీఇలాహత్యచేస్తాడని భావించలేదన్నారు.

# నిరసనకారులపై కేసులు వెంటనే ఉపసంహరించాలి

### నేటి మహారాష్ట్ర బంద్‌కు అన్ని వర్గాల మద్దతు

### ప్రజాగ్రహం పెల్లుబికితే ఎలా ఉంటుందో షిండేకే తెలుసు..

### మాజీ సీఎం శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరే

**ముంబయి, ఆగస్టు 23:** థాణెజిల్లాలోని బద్లాపూర్ సంఘటనపై నిరసన తెలిపన ఆందోళనకారులపై కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో నిరవధిక అందోళన జరుగుతుందని శివసేన ఉద్ధవ్‌బాలాసాహెబ్‌థాకరే అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే హెచ్చరించారు. అంతే కాకుండా శనివారం పిలుపు ఇచ్చిన మహారాష్ట్ర బంద్‌ను విజయవంతంచేయాలని, అయితే ఈ బంద్ ఎలాంటి రాజకీయ ప్రయోజనం కోసం కాదని, ఎంవిఎ ఆధ్వర్యంలోజరిగే బంద్ రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనంగా చేస్తున్నట్లు తెలిపారు. కులం మతరహితంగా



అందరూ ఈ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ బంద్‌ను మహారాష్ట్ర ప్రజలతరపున నిర్వహిసానతమన్నారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం బద్లాపూర్ సంఘటనపై ఇప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని, బదులుగా ఆందోళనకారులను అరెస్టుచేస్తున్నారని, వెంటనే కేసులు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. బద్లాపూర్ పట్టణంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనను నిర్వహించారు. రైల్వేట్రాక్‌లపైకి నిరసనకారులు వచ్చి నాలుగేళ్ల ఇద్దరు చిన్నారులపై జరిగిన లైంగిక దాడికి తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. సుమారు 25 మంది పోలీసులు ఈ ఆందోళనలో గాయపడ్డారు. రైల్వేస్టేషన్‌లో రాళ్లు రువ్విన సంఘటనలో అనేక మంది గాయపడ్డారు. ఇప్పటివరకూ పోలీసులు 72 మందిని అరెస్టుచేసారు. నిందితుడిని ఆరోజే అరెస్టు చేసారు. 26వ తేదీవరకూ పోలీస్ కస్టడీకి ఇచ్చారు. మధ్యాహ్నం రెండు గంటలవరకూ బంద్‌ను నిక్కచ్చిగా అమలుచేస్తామని, అత్యవసర సర్వీసులకు మాత్రమే మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. కేవలం ఎన్నికల్లో మాత్రమే కాకుండా ఇపుడు ప్రజలు తమ కోపాగ్నిని వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్నిరోడ్లు మూసివేస్తే న్యాయం ప్రజాకోర్టులోనే తేలుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం విస్మరించిన బాధ్యతను గుర్తుచేసి విధినిర్వహణను కొనసాగించేందుకే ఈ బంద్ అని ఉద్ధవ్ థాకరే అన్నారు.

బాంబే హైకోర్టు కూడా సుమోమోటోగా తీసుకున్న ఈ కేసులో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసిందని అన్నారు. గురువారం ఈ కేసును విచారించిన హైకోర్టు మాట్లాడుతూ ప్రజాగ్రహం ఉంటే తప్ప అధికార యంత్రాంగంలో కదలిక ఉండదని ఆగ్రహం వ్యక్తం చేసింది.

## ట్రంప్‌ను చంపేస్తానని బెదరింపులు: ఒకరి అరెస్టు

**వాషింగ్టన్, ఆగస్టు 23:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దాడి జరిగిన అనంతరం సీక్రెట్ సర్వీసెస్ ఆయనకు భారీ భద్రతను పెంచింది. కాగా ఇటీవల సోషల్ మీడియాలో ట్రంప్‌ను చంపేస్తానని పోస్టులు పెడుతున్నాడు. వీటిని గమనించిన సీక్రెట్ సర్వీసెస్ తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టింది. అరిజోనాలో తీవ్రంగా గాలించి నిందితుడిని అరెస్టు చేసినట్లుగా పోలీసులు వెల్లడించారు. నిందితుడిపై అనేక ప్రాంతాల్లో హిట్ అండ్ రన్, లైంగిక వేధింపుల కేసులు ఉన్నాయన్నారు. కాగా గురువారం కౌంటిలో జరిగిన ర్యాలీలో ట్రంప్ పాల్గొన్నారు. అనంతరం అమెరికా, మెక్సికో సరిహద్దును సందర్శించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అమెరికాలోకి అక్రమ వలసదారులను అనుమతించినందుకు తన ప్రత్యర్థి, డెమోక్రటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్‌పై మండిపడ్డారు. ఇందులో భాగంగా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి గురించి మీడియా ఆయనను ప్రశ్నించారు. ఈ ర్యాలీలో పాల్గొనడం సురక్షితం కాదని నేను కూడా విన్నాను. కాని అరెస్టు గురించి నాకు తెలియదు. బహుశా ఈ విషయం నాకు తెలియకూడదని అధికారులు భావించి ఉంటారు అని పేర్కొన్నారు. కాగా అమెరికాలో ఈ ఏడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న



సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దిగిన ట్రంప్ విజయం కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాజీ అధ్యక్షుడి కుడి చెవికి గాయమైంది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. అప్పటి నుంచి ఎన్నికల్లో అభ్యర్థిత్వ రేసులో నిల్చొన్నవారికి సీక్రెట్ సర్వీసెస్ అధికారులు భద్రతను పెంచారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సైతం బెదిరింపులను ఎదుర్కొన్నారు. ఫ్లోరిడాకు చెందిన చెందిన జేసన్ పాట్రిక్ అనే వ్యక్తే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తించిన భద్రతా సిబ్బంది అతడిని అరెస్టు చేశారు.

## తైవాన్ చుట్టూ ఉచ్చు బిగిస్తున్న చైనా..

## 41 యుద్ధ విమానాలు, ఏడు నౌకల మోహరింపు

**తైపేయి, ఆగస్టు 23 :** తాజా పరిణామాలు చూస్తుంటే తైవాన్ చుట్టూ చైనా మరింత ఉచ్చుబిగిస్తున్నట్లుగా ఉంది. తమ భూభాగానికి సమీపంలో 41 చైనా యుద్ధ విమానాలు, ఏడు నౌకలను గుర్తించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను ఇది మరింత పెంచింది చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ, పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవి తమ దేశం చుట్టూ మోహరించి ఉన్నట్లు పేర్కొన్నట్టు తైవాన్ రక్షణశాఖ.. 32 విమానాలు సున్నితమైన మధ్యస్థ రేఖను దాటి తమ ఈస్టర్న్ ఎయిర్‌డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్‌లోకి ప్రవేశించినట్లు పేర్కొంది. దీంతో అప్రమత్తమైన తైవాన్ సాయుధ దళాలు దీనిని నిశితంగా గమనిస్తున్నాయి. తమ గగన తలాన్ని కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాయి. పీఎల్ఏకు చెందిన 8 విమానాలు, ఆరు నౌకలను తమ భూభాగ సమీపంలో తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ నిన్ననే గుర్తించింది. ఈ ఉదయం మరిన్ని విమానాలు, నౌకలు కనిపించడంతో అప్రమత్తమైంది. విమానాల్లో మూడు సున్నితమైన మధ్యస్థ రేఖను ఉల్లంఘించినట్లు తైవాన్ ఆరోపించింది. తైవాన్‌ను స్వతంత్ర దేశంగా అంగీకరించేందుకు ఇష్టపడని చైనా దానిపై కన్నేయడంతో తరచూ ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొంటూనే ఉన్నాయి. దీనికి తోడు తైవాన్‌పై అమెరికా దండేత్తేందుకు ప్రయత్నిస్తూ ఉంది.

# కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు సిబిఐకి అనుమతి

### బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఢిల్లీమద్యం పాలసీ కేసులో అరెస్టు అయిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను విచారించేందుకు అనుమతి లభించినట్లుకేంద్ర దర్యాప్తుసంస్థ వెల్లడించింది. ఇదే కేసుకు సంబంధించి నమోదయిన అవినీతికేసులో ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాఠక్‌నూ విచారించనున్నట్లు తెలిపింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుప్రత్యేక న్యాయమూర్తికావేరి బావేజాకు సిబిఐ ఈ అంశాన్ని నివేదించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో కేజ్రీవాల్‌ను జూన్ 26న సిబిఐ అరెస్టు చేసింది. ఆయన జ్యుడిషియల్‌కస్టడీ ఈనెల 27తో ముగుస్తుంది. అదే సమయంలో కేజ్రీవాల్, పాఠక్‌లను ప్రశ్నించేందుకు అవసరమైన అనుమతులకోసం 15 రోజుల సమయం ఇస్తున్నట్లు ఈనెల 12న న్యాయస్థానం వెల్లడించింది. మరోవైపు సిబిఐ అరెస్టును సవాల్ చేయడం, బెయిల్ విజ్ఞప్తిపై దాఖలు చేసిన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు సెప్టెంబరు ఐదుకు వాయిదా వేసినసంగతి తెలిసిందే.



## నిర్మాణంలో ఉన్న భవనం పైకప్పు కూలి ఐదుగురు మృతి

**ఇండోర్, ఆగస్టు 23:** నిర్మాణంలో ఉన్న ఒక కాటేజి పైకప్పు కూలిపడటంతో ఐదుగురు కార్మికులు స్పాట్‌లోనే చనిపోయారు. ఎంహౌ తహసీల్‌లోని చోరల్‌గ్రామంలో ఈసంఘటన జరిగింది. జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరం అని పోలీసులు తెలిపారు. రాత్రిపూట ఇదే బంగ్లాలో కార్మికులు నిద్రపోతుంటారని, ఆసమయంలోనే ఇలా జరిగిందని పోలీసులు తెలిపారు. ఇండోర్ రూరల్ ఎస్పిఇ హితికా వాసాల్‌మాట్లాడుతూ మృతదేహాలను పోస్టుమార్టంకోసం ఆసుపత్రికి తరలించామని చెప్పారు. ఉదయం ఆరున్నర గంటలకు ఈ సమాచారం తెలిపారని వెంటనే పోలీసులు ఆప్రాంతానికి వెళ్లారని ఐదు మృతదేహాలను స్వాధీనంచేసుకుని జరిగిన సంఘటనపై దర్యాప్తుప్రారంభించినట్లు తెలిపారు. ఉదయాన్నే మరో బ్యాచ్ కార్మికులు పనుల్లోకి రావడం, వచ్చీరావడంతోనే వారు కూలిన పైకప్పుప్రాం



తాన్ని చూసి కార్మికులు చిక్కుకున్నట్లు గుర్తించారు. వెంటనే భవన యజమానికి తెలియజేసామని, అలాగే పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సిమ్రోల్ పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ అమిత్‌కుమార్ మాట్లాడుతూ ఒక కార్మికుడు చనిపోగా మరో ఐదుగురు శిథిలాల కింద చిక్కుకుని మరణించారన్నారు.

## యుపిలోని బారాబంకిలో స్కూలు పైకప్పుకూలి

## 40 మంది విద్యార్థులకు గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం



**లక్నో ఆగస్టు 23:** ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలోని పాఠశాల మొదటి అంతస్తు బాల్కనీ కుప్పకూలింది. ఈప్రమాదంతో 40 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఐదుగురిపరిస్థితి విషమంగా ఉందని జిల్లా ఎస్పీ దినేశ్‌కుమార్ తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే విద్యార్థులను చికిత్సకోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించామని తెలిపారు. ఆ తర్వాత మెరుగైన వైద్యసాయం కోసం వైద్యుల సూచనలమేరకు జిల్లా ఆసుపత్రికి తరలించామని చెప్పారు. స్థానిక అవద్ అకాడమీ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఉదయం మొదటి అంస్తునుంచి అసెంబ్లీలో పాల్గొనేందుకువచ్చే క్రమంలో ఈప్రమాదం చోటు చేసుకుందని వివరించారు. ఈ శిథిలాలకింద ఇంకా విద్యార్థులు చిక్కుకున్నారని వారినివెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వారికిసైతం మెడ, కాళ్లు,చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. దేశవ్యాప్తంగా ఈ ఏడాది పలు ప్రాంతాల్లో ఈతరహా ఘటనలుచోటుచేసుకున్నాయి. గతనెల జులైలో గుజరాత్‌లోని వదోదరలో పాఠశాల గోడ కూలింది. ఈ ఘటనలో ఒక విద్యార్థి తీవ్రంగా గాయపడ్డారు. భోజన సమయంలో ఈప్రమాదం జరిగింది. లేకపోతే మరింతమంది ఈ ప్రమాదంలో గాయపడి ఉండేవారని కథనాలు వెలువడ్డాయి.



ప్రకాశం పంతులుకు ఘననివాళులర్పించిన తర్వాత మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. చిత్రంలో శ్రీహరి, కెవిపి, దైవజ్ఞశర్మ, రామచంద్రరావు తదితరులు

# ధైర్యసాహసాలు, త్యాగనిరతికి ప్రతిరూపం ప్రకాశం పంతులు

## మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అసమాన ధైర్యసాహసాలు, నిరుపమాన త్యాగనిరతి, పరిపాలనా దక్షతకు ప్రతిరూపం, చెరగని చిరునామా అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ప్రకాశం అభివృద్ధి, అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతి కూడలిలో ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలతో పుష్పాంజలి సమర్పించి ఘననివాళులర్పిస్తూ వెంకయ్యనాయుడు మాట్లాడారు. ప్రకాశం ఇటు నాయకులకు అటు నేటి యువతకు ఆదర్శప్రాయమని ఎన్. రామచంద్రరావు అన్నారు. కె.వి.పి.రామచంద్రరావు, గిడుగు రుద్రరాజులు పంతులు మాట్లాడుతూ నాటి నేటి రానున్న తరాలకు కూడా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, ప్రకాశం మనవడు టంగుటూరి శ్రీహరి, ప్రకాష్, సంస్థ సభ్యులు డా. మోహన్‌రావు, నిరంజన దేశాయ్, సి.వి. రెడ్డి, రాజశేఖర్, సుబ్రహ్మణ్యశర్మ తదితరులు పాల్గొని ప్రకాశం పంతులుకు ఘననివాళులర్పించి ప్రసంగించారు.

### ఇండియా-మలేసియా స్టార్టప్ ఎకోసిస్టం బలోపేతానికి

# బియాండ్4తో టిహబ్ భాగస్వామ్యం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**ప్రముఖ స్టార్టప్ ఇంక్యుబేటర్ టి హబ్ మలేషియా ప్రీమియర్ యాక్సిలరేటర్ ఎకోసిస్టమ్ బియాండ్4తో ఒప్పందం చేసుకున్నాయి. ఇండియా, మలేషియా మధ్య సరిహద్దు ఆవిష్కరణ, మార్కెట్ యాక్సెస్ ప్రోత్సహించడం, రెండు దేశాల నుంచి స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి ఫ్రేమ్‌వర్క్‌ను సృష్టించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈ ఒప్పంద సంతక కార్యక్రమంలో మలేషియా ఇన్వెస్టెంట్‌మెంట్, ట్రేడ్, ఇండస్ట్రీ మంత్రి వైబి సెనేటర్ తెంగ్కూ డాటుక్ సిరి ఉత్తమా జాఫూల్ తెంగ్కూ అబుద్దల్ అజీజ్, టి హబ్ తరుపున సిఈఓ మహంకాళి శ్రీనివాసరావు, బియాండ్ 4 మలేషియా సిఈఓ ఎస్‌టి రుబనేశ్వరావులు ఉన్నారు. టి హబ్ సీఈఓ శ్రీనివాస్‌రావులు మాట్లాడుతూ బియాండ్4తో మా భాగస్వామ్యం ఇండియ, మలేషియా స్టార్టప్‌ల కోసం ఒక పరివర్తనాత్మక క్షణాన్ని సూచిస్తుందన్నారు. మా ఎకోసిస్టంలను సమన్వయం చేయడం ద్వారా గ్లోబల్ విస్తరించడానికి, ఉన్నత స్థాయిలో ఆవిష్కరణలు చేయడానికి శక్తివంతమైన వేదికను సృష్టిస్తున్నామన్నారు.

# ఎసిబికి చిక్కిన వాణిజ్యపన్నుల శాఖ అధికారి



ఎసిబికి చిక్కిన నారాయణగూడ సర్కిల్ ఉప వాణిజ్యపన్నుల శాఖ అధికారి బి.వసంత ఇందిర

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతి నిరో ధక శాఖ అధికారులు దా డులు కొనసాగుతూనే ఉన్నాయి. రోజురోజుకు వివిధ శాఖల్లో అవినీతికి పాల్పడుతున్న అధికా రులు పట్టుపడుతూనే ఉన్నారు. శుక్రవారం ఏసీబీ దాడుల్లో నారా యణగూడ సర్కిల్ ఉప వాణిజ్యపన్నుల శాఖ అధి కారి బి.వసంత ఇందిర ఫిర్యాదుదారుడి నుంచి రూ.35వేల లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆమెను అదుపులోకి తీసుకున్న అధికారులు నాంపల్లిలోని ఎసిబి ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా, న్యాయ స్థానం ఆమెను జూడీషియల్ కస్టడికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

# పీర్జాదిగూడ రాఘవేంద్ర హోటల్‌లో దారుణం!

## దోశలో బొద్దింక దర్శనం

**బోడుప్పల్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాఘవేంద్ర హోటల్‌లో దారుణం చోటు చేసు కుంది. వరంగల్ హైవే పీర్జాదిగూడలోని రాఘవేంద్ర హోటల్‌లోన టిఫిన్ చేయ డానికి వెళ్లిన ఓ కుటుంబానికి చేదుఅనుభవం ఎదురైంది. హోటల్‌లో దోశ ఆర్డర్ చేయగా అందులో బొద్దింక కనిపించింది. బిత్తరపోయిన కుటుంబసభ్యులు హోటల్ సిబ్బందిని నిలదీశారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు విచారణ చేపట్టారు. ఎన్ని తనిఖీలు నిర్వహించినా హోటల్ నిర్వాహకులలో మార్పు రావడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నామమాత్రపు తనిఖీలు చేస్తుండటంతో హోటల్ నిర్వాహకులలో ఎలాంటి భయంలేదని స్థానికులు పేర్కొం టున్నారు. అధికారులు నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# రీల్స్ పేరిట వెర్రివేషాలు వేస్తే జైలుకే

## యూట్యూబర్లకు పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :**సోషల్ మీడియాలో అతిచేస్తున్న కొందరు యూ ట్యూబర్లకు టి. పోలీసు ఘాటుగా హెచ్చరించింది. రీల్స్ పేరిట వెర్రి వేషాలు వేస్తే వెంటనే అరెస్టుచేసి జైలుకు పంపుతామని పేర్కొంది. సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం ఇటీవల కూకట్‌పల్లిలో ఓ యువకుడు రోడ్డుపై నోట్లు వెదజల్లుతూ రీల్స్ చేయగా దీనివల్ల స్థానికులు తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారు. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు సదరు యూ ట్యూబర్‌ను అరెస్టు చేశారు. అంతకుముందు మరో యువకుడు ఇదే ప్రాంతంలో బురకా ధరించి బైక్‌పై రోడ్డుమీద స్టంట్ చేయగా అతన్ని కటకటాల్లో నెట్టారు. ఈ తరహా ఘటనలపై తెలంగాణ పోలీసు శాఖ శుక్రవారం ట్విటర్ ద్వారా స్పందించి యూ ట్యూబర్లను హెచ్చరించింది. పిచ్చి పిచ్చి వేషాలు వేయవద్దని బుద్ధిగా మసలుకోవాలని, ఇతరులకు ఎలాంటి ఇబ్బందు లు గురిచేయవద్దని పేర్కొంది.

# గంజాయి అమ్ముతున్న ఐదుగురు మహిళల అరెస్ట్

## 8 మందిపై కేసు నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** అక్రమమార్గంలో డబ్బు సంపాదనకు ఆడ, మగ తేడా లేకుండాపోయింది. నిషేధిత మాదక ద్రవ్యాలు ఉన్న గంజాయిని అంగడి సరుకుగా అమ్మకానికి సిద్ధపడిన ఐదుగురు మహిళలను ఎక్సైజ్ ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. అయిదుగురు మహిళల వద్ద 11.3 కేజీల గంజాయిని ధూల్‌పేట్ ఆపరేషన్ టీం లీడర్ అంజిరెడ్డి టీం సభ్యులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే...లోయర్ ధూల్పేట్ జుంగూర్ బస్తీలో కమలాబాయ్ అనే మహిళ అమ్మకాలు సాగిస్తుండగా ఆమెను పట్టుకున్నారు. గంజాయి అమ్మకాలు సాగిస్తూ పట్టుబడిన వారిలో కమలా బాయి, దుర్గా సింగ్, దివ్య సింగ్, దీక్ష సింగ్, నేహా సింగ్ ఉన్నారు. వీరికి గంజాయి సరఫరా చేసిన ప్రధాన నిందితులు దీపికా సింగ్, మహేశ్ సింగ్, సంగీతాసింగ్‌లు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా పరారీలో ఉన్నట్లు వెల్లడిం చారు. గంజాయిని పట్టుకున్న టీంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపర్ ఎస్టీఎఫ్ టీంలీడర్ అంజిరెడ్డితోపాటు సిఐలు గోపాల్ కోటమ్మ, ఎస్సైలు విష్ణు గౌడ్, మధు, హెడ్‌కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# జూరాలకు పెరిగిన వరద

### 16 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

### నారాయణపూర్ జలాశయం నుంచి ఆరువేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** కృష్ణా పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులకు వరద పెరిగింది. ఎగువ నుంచి జూరాల డ్యాంకు వరద నీరు వచ్చి చేరుతున్నది. శుక్రవారం జూరాలకు సాయంత్రం 6గంటల వరకు అందిన సమాచారం మేరకు 89,000 క్యూసెక్కుల వరద చేరగా 16గేట్లు ఎత్తి స్పిల్‌వే ద్వారా 66,112 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 35,655 క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 9.132టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగు తున్నది. మధ్యాహ్నం వరకు 20గేట్ల ద్వారా నీటిని దిగువకు వదిలారు. జూరాల ఎడమ కాలువకు 550క్యూసెక్కులు, కుడి కాలువకు 500, ఆర్డీఎస్ లింక్ కెనాల్‌కు 100, నెట్టెంపాడుకు 1500, కోయిల్‌సాగర్‌కు 630క్యూసెక్కులు విడు దల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 1,05,042 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమో దైంది. కర్ణాటకలోని నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. సాయంత్రం 6 గంటల సమాచారం మేరకు ప్రాజెక్టుకు 30,000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 6,000 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313 టీఎంసీలు కాగా ప్రస్తుతం 491.88మీటర్లు, 31.59 టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది.

# పాలమూరు డిసిసిబి 'హస్త'గతం

### చైర్మన్‌గా మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఏకగ్రీవం

### సిఎం రేవంత్‌రెడ్డి ఇలాఖాలో కాంగ్రెస్ ఖాతాలోకి మరో పదవి



మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డికి ఏకగ్రీవ ధ్రువపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి టైటస్‌పాల్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి ఇలాఖాలో కాంగ్రెస్ ఖాతాలోకి మరో కీలక పదవి చేరింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నేత, పాన్‌గల్ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డీసీసీబీ చైర్మన్ చిట్యాల నిజాం పాషా అనారోగ్యం కారణంగా గత నెల రాజీనామా చేయడంతో ప్రస్తుతం చైర్మన్ ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈక్రమంలో శుక్రవారం ఎన్నిక నిర్వ హించగా ఎవరు నా మినేషన్ వేయక పోవడంతో మామిళ్లపల్లి విష్ణు వర్ధన్‌రెడ్డి ఒక్కరే నామి నేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్, ఎన్నికల అధి కారి టైటాస్‌పాల్ ప్రకటిం చారు. నాలుగేండ్ల కిందట డీసీసీబీలో మొత్తం 15 మంది డైరెక్టర్లకుగానూ బీఆర్ఎస్ 13స్థానాలు గెలుచుకొని డీసీసీబీ చైర్మన్ పదవి కైవసం చేసుకున్నది. అనారోగ్యం కారణంగా నిజాంపాషా చైర్మన్ పదవికి రాజీనామా చేయ డంతో ఎన్నిక ఏర్పడిన సంగతి తెలిసిందే. అసెం బ్లీ ఎన్నికల అనంతరం చాలా మంది డైరెక్టర్లు కాంగ్రెస్ వైపు వెళ్లిపో యారు. ఈ క్రమంలో శుక్రవారం నిర్వ హించిన ఎన్నికలో మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం అయింది. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎవరూ నామినేషన్ వేయక పోవడంతో మామిళ్లపల్లి ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు అధికారి ప్రకటించారు. 11మంది డైరె క్టర్లు ఎన్నికల ప్రక్రియకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి, చిట్టెం పర్ణికా రెడ్డి, వాకిటి శ్రీహరి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# 156 ఔషధాలపై కేంద్రం నిషేధం

### జాబితాలో జ్వరాలు, నొప్పులు, ఎలర్జీలకు వాడే మందులు

### నిషేధిత ఔషధాలకు మార్కెట్‌లో అధిక డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రోగులకు ముప్పు తెచ్చే అవకాశం ఉందనే కారణంతో కేంద్ర ప్రభుత్వం 156 రకాల ఔషధాలను నిషేధిం చింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.

వీటిని ప్రధానంగా జ్వరం, జలు బు, నొప్పులు, ఎలర్జీలకు వాడుతుంటారు. స్థిర మోతాదులో రెండు, అంతకంటే ఎక్కువ క్రియా శీల ఔషధ పదార్థాలను కలిపి వాడే మందులను (కాక్‌టెయిల్ డ్రగ్స్) అని వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వం నిషేధించిన జాబితాలో ప్రజలు ఎక్కువగా వాడే మందులు ఉండటం గమనార్హం. వీటిలో ఎసెక్లోఫెనాక్ 500 ఎంజీ+పారా సెటమాల్ 125, మెఫెనమిక్ యాసిడ్+పారా సెటమాల్ ఇంజెక్షన్, సిట్రిజిన్ హెచ్‌సిఎల్+పారా సెటమాల్, ఫినైలెఫ్రెన్ హెచ్‌సిఎల్, లివోసిట్రిజిన్+ ఫినైలెఫ్రైన్ హెచ్‌సిఆర్+పారా సెటమాల్ వంటివి ఉన్నాయి. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫి కేషన్ జారీ చేసింది. సురక్షితమైన ప్రత్యామ్నాయ మందులు ఉండగా, ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ ఔషధాలను వాడటం ప్రమాదాన్ని ఆహ్వానించడమే అవుతుందని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. కాగా, కేంద్ర ప్రభుత్వం నిషేధించిన జాబితాలో ఉన్న ఔషదాలకు ప్రస్తుతం అధిక డిమాండ్ ఉంది. ఈ మందులన్నీ ఇప్పటికే బహిరంగ మార్కెట్‌లో ఉన్నాయి. వీటిని ఎప్పటి లోగా ఉపసంహరించుకోవాలి ? ఇప్పుడు మార్కెట్లో ఉన్న మందులను నిషేధిస్తే ఆయా మందుల తయారీ కంపెనీలు వాటిని ఏం చేస్తాయన్నది ప్రస్తుతానికి ప్రశ్నార్థకంగా మారింది.

# వర్గీకరణపై సుప్రీంతీర్పు అమలుకు సర్కారు కృషి చేయాలి

### డిప్యూటీ సిఎం, మంత్రులను కలిసిన కృష్ణ మాదిగ

### మంత్రి దామోదర నేతృత్వంలో మాదిగ ఎమ్మెల్యేల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణలో త్వరితగతిన అమలు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ పలువురు మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావును మందకృష్ణతో పాటు మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు, సామాజిక వేత్తలు కలిసి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర మంత్రులను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డా.కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల సామ్యేల్, ప్రొ.మల్లేశం, ప్రొ.ఖాసీం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి మల్లయ్య, విజయ్‌కుమార్, బాపిరాజుతో పాటు ఎమ్మార్పీఎస్ నేతలు పాపయ్య, గోవింద్, నరేశ్ ఉన్నారు.

# ప్రజలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిజెపి అధికార ప్రతినిధి సోలంకి శ్రీనివాస్


**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆగమ్యగోచరంగా పాలన నడుస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా గాలికొది లేసిందని బిజెపి అధికార ప్రతినిధి డా.సోలంకి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల పాటు అవినీతి, వనరుల దోపిడి, అరాచకత్వం, కుటుంబ పాలన కొనసాగిందన్నారు. ఓట్లు, సీట్ల పరంగా మాత్రమే అధికారం కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. ప్రజా మద్దతు బిజెపికి మాత్రమే ఉందన్నారు. గత బిఆర్ఎస్ తరహాలోనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రుల వ్యవహారశైలికి, నేటి ప్రభుత్వంలో మంత్రుల శైలికి ఏ మాత్రం తేడా లేదన్నారు. కాంగ్రెస్ నుంచి మేలు జరుగుతుందని ఆశ పెట్టుకున్న ప్రజలకు మొండిచేయి మిగిలిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు పరచకుండా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేలా కొత్త విగ్రహాల సంస్కృతిని తెరపైకి తీసుకుని వచ్చా రన్నారు. అసలు తెలంగాణాకు, రాజీవ్‌గాంధీ కుటుం బానికి ఏం సంబందం అన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం ఒత్తిడితోనే నాడు హైదరాబాద్ స్టేట్ ఆంధ్రాలో విలీనమైందన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో 1200 మంది విద్యార్థుల బలిదానానికి కారణం సోనియాగాంధీ కుటుంబ అన్నారు. రైతులకు రూ.2లక్షల రుణామల మాఫీ ఏమైందన్నారు. మహిళలపై దాడులు పెరిగిపోయా యన్నారు. వర్సిటీ కనీసం మౌలిక సదుపాయాలు లేవు అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డిపై రాహుల్‌గాంధీ కుటుంబం ఒత్తిడి పెరిగిపోయిందన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పాలనను గాలికొదిలేదిలేసి కేవలం సోనియాగాంధీ కుటుం బాన్ని ప్రసన్నం చేసుకోవడానికి, వారికి ఊడిగం చేయడానికి వారానికి ఒకసారి ఢిల్లీ చుట్టూ తిరుగుతు న్నారన్నారు. ఆరుగ్యారంటీలు, 400పైగా హామీలను తక్షణమే నెరవేర్చాలన్నారు.

# ప్రజావాణికి భారీగా 1,150 దరఖాస్తులు

### 'దళితబంధు' బాధితుల ఆందోళన

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 23, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చి సమస్యలపై దరఖాస్తులు అందజేసారు. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో అత్యధికంగా 1,150 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 610 దరఖాస్తులు, విద్యుత్‌శాఖ, సింగరేణికి సంబంధించి 115 దరఖాస్తులు, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 113 దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్‌కు సంబంధించి 85 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 69 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అంది నట్లు అధికారులు తెలియ జేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి, ప్రజా పాలన ప్రత్యేక అధికారి దివ్యలు ఈ కార్యక్ర మంలో పాల్గొని దర ఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు.



మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న డా.జి.చిన్నారెడ్డి, దివ్య.

### న్యాయం చేయాలంటూ 'దళిత బంధు' బాధితులు ఆందోళన

రెండవ విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ప్రజావాణీలో భాగంగా ప్రజాభవన్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్న బాధితులు పంజాగుట్ట నుంచి ప్రజాభవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు న్యాయం చేసి ఆదుకోవాలంటూ నినాదాలు చేసారు.

అనంతరం ధర్నాకు దిగారు. రెండో విడత దళిత బంధుకు ఎంపికైన వారి ఖాతాల్లో డబ్బులు వెంటనే జమ చేయాలని వారు డిమాండ్ చేసారు. లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రేవంత్ ప్రభుత్వ తీరును వారు ఈ సందర్భంగా ఎండగట్టారు. దళితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివక్ష చూపుతున్నా రంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. తమకు కాంగ్రెస్ ప్రభుత్వం చెయ్యించ్చిందంటూ విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో 500 మంది పాల్గొన్నారు.

# రుణమాఫీ బాధ్యత ప్రభుత్వానిదే

### టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**రుణమాఫీ చేసే బాధ్యత ప్రభుత్వ మీద ఉందని టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం రేవంతరెడ్డి రైతులను, దేవుళ్లను మోసం చేశారని బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారన్నారు. పది సంవత్సరాలలో మీరు చేసిన రుణమాఫీ రైతులకు వడ్డీ కూడా సరిపోవడం లేదన్నారు. మేము ఇచ్చిన మాటల నిలబెట్టుకుని రుణమాఫీ చేశామన్నారు. రూ.2లక్షల రుణం ఉన్న రైతులకు కూడా పైన ఉన్న బకాయిలు కడితే రుణమాఫీ అవుతుందన్నారు. కొంత మందికి వివిధ కారణాల వల్ల రుణమాఫీ కాలేదన్నారు. అందుకు ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేయడం, రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు. రైతులకు రోడ్ల మీదకు తెచ్చి రెచ్చగొడితే రైతులకు లాబం జరుగుతుందా అంటూ ప్రశ్నించారు. ఇది రైతు ప్రభుత్వం, రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. రైతులు బిఆర్ఎస్ నేతల ఉచ్చులో పడవద్దన్నారు. కెటిఆర్ తెలంగాణ ఉద్యమం మాదిరి ప్రభుత్వం మీద ఉద్యమం చేస్తాం అంటున్నాడు, కానీ రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకున్నరోజే తెలంగాణ పదం పలికే అర్హత కోల్పోయారన్నారు. వ్యవస్థలను నాశనం చేశారని, ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామన్నారు. రుణమాఫీ చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.



ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

# రెండు వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు


### కేన్స్ టెక్నాలజీ కేంద్రం ప్రారంభోత్సంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండలం కొంగర కలాన్‌లో ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, మాన్యుఫాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో 7 రాష్ట్రాల్లోని 10 పట్టణాల్లో కేన్స్ టెక్నాలజీ సంస్థ విస్తరించి ఉందని, ఇప్పుడు తెలంగాణలో ఏర్పాటు చేయడం శుభసూచకమన్నారు. 2,018 కోట్ల పెట్టుబడితో హై-ప్రెసిషన్ ఎలక్ట్రానిక్ అసెంబ్లీ, 3డి ఆప్టికల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎవెబుల్ అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు, లీడ్-ఫ్రీ ఆర్ఓహెచ్ఎస్ కంప్లైంట్ ప్రాసెస్‌లతోసహా తాజా తయారీ సాంకేతికతలను సౌకర్యం కలిగి ఉంటుందని అన్నారు. ఈ ఎలక్ట్రానిక్ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతంలో రెండువేల మంది యువతి, యువకులకు ఉపాధి లభిస్తుం దని తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడి యువతకు ఉపాధి అవకాశములో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని యాజమాన్యాని కోరారు. ఇటీవలే ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయు టకు పనులు ప్రారంభించిందని దీనితో 4వ పట్టణంగా ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని త్వరలో హైదరాబాద్‌కు మరోక తలమణికంగా రిజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్ సంస్థను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఇక్కడి వారి అదృష్టమని అన్నారు. ఎలాంటి కాలుష్యంలేని సంస్థలని అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, కేన్స్ టెక్నాలజీ సంస్థ చైర్మన్ సబిత రమేష్, ఎండి రమేష్, కణ్ణన్, సిఇఒ రఘుపాణికర్, రాష్ట్ర మౌలిక, పారిశ్రామిక కల్పన సంస్థ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపిపి నిరంజన్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఇతర ప్రముఖ ప్రభుత్వం అధికారులు, పరిశ్రమల ప్రమఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో ప్రయాణిస్తూ దోపిడీచేస్తున్న అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠా అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఆటోలో ప్రయాణీకుల్లా ప్రయాణిస్తూ తమతో ప్రయాణించే వారి విలువైన వస్తువులను దొంగిలిస్తున్న అంతరాష్ట్ర నేరగాళ్ల ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 8.82 లక్షల రూపాయల విలువచేసే బంగారు నగలు, ఇతర వస్తువుల ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసి పి సుధీంద్ర శుక్రవారం మీడి యాకు వె ల్లడిం చారు. తూర్పు ఢిల్లీకి చెందిన ఇర్ఫాన్ (49) ఈ ముఠాకు నాయ కుడు. ఇతని ముఠాలో బోర బండకు చెందిన మహమ్మద్ ఫెరో జ్ (38) అతని భార్య ఢిల్లీ ఇంద్ర పురికి చెందిన రుబి (23), షకీర్ (30)లు స భ్యులుగా వున్నారు. వీరంతా కలిసి ఒక ఆటోలో వెళుతూ దారిదోపిడీలకు పాల్పడుతున్నారు. ఇందులో ఫెరోజ్ ఆటో డ్రైవర్‌గా నటిస్తూ షేరింగ్ ఆటోను నడుపుతాడు. ఈ ఆటోలో మిగతా ముగ్గురు ప్రయాణీకు ల్లా ముందుగానే కుర్చుంటారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ల వద్ద ఆటోను ఆపుతూ షేరింగ్ ఆటోలలో వచ్చే వారి కోసం వీరు వాకబు చేస్తారు. దీని తరువాత తమ ఆటోలో వచ్చే వారిని ఎక్కించుకుంటారు. అనంతరం వారి సామాన్లను వెనకాల వుంచమని కోరు తూ ప్రయాణీకులను ముందర కూర్చోమంటారు. ఇదే సమయంలో ప్రయాణీకుల్లా వుండే మిగతా ముగ్గురు నేరగాళ్లు సాధారణ ప్రయాణీకుల లగేజి నుంచి బంగారు నగలతోపాటు ఇతర విలువైన వస్తువులను దోచేస్తుం టారు. కాగా ఆటో కొద్ది దూరం వెళ్లి జనం రద్దీ తక్కువగా వున్న చోటు లేదా నిర్జన ప్రాంతానికి రాగానే డ్రైవర్‌గా వుండే ఫెరోజ్ ఆటో పాడైందని చెబుతాడు. ప్రయాణీకులను కొద్దిదూరం నడిచి వెళ్లి మరో ఆటోలో వెళ్లాలని కోర తాడు. దీంతో సాధారణ ప్రయాణీకులు ఇది నిజమని నమ్మి ఆటో దిగగానే నేరగాళ్ల ముఠా ఆటోతో ఉడాయిస్తుంది.

# ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య



వరుణ్‌రావు (ఫైల్)

**హైదరాబాద్ (అల్వాల్) ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఎంబీబీఎస్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వెంకటాపురం సాయినగర్ అపార్ట్‌మెంట్లో నివాసం ఉండే వరుణ్ రావు ఉజ్బెకిస్తాన్ లో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. రెండు నెలల క్రితం వరుణ్ రావు సెలవులపై అల్వాల్‌కు వచ్చాడన్నారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెల్సుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న అల్వాల్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలి పారు. వరుణ్‌రావు మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో ఆరాతీస్తున్నారు. కుమారుడి ఆత్మహత్యతో తల్లి దండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది.



శుక్రవారం డిజిపి జితేందర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తదితరులు

## రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

### డిజిపిని కలిసిన కెటిఆర్ బృందం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ సహచర నాయకులతో కలిసి శుక్రవారం నాడు డిజిపి జితేందర్‌తో భేటీ అయ్యా రు. తిరుమల్‌గిరిలో బిఆర్ఎస్ నా యకుడు, తుంగతుర్తి మాజీ ఎంఎల్ఎ గాదరి కిషోర్ నిర్వహిస్తున్న ర్యాలీపై దాడి జరగడం, దీంతో పాటు సిఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డి పల్లిలో ఇద్దరు మహిళా జర్నలిస్టులు రుణ మాఫీ గురించి గ్రామస్తుల నుంచి వివరాలు తీసుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ నాయకులు జరిపిన దాడి గురించి ఈ సందర్భంగా ఆయన డిజిపికి ఫిర్యాదు చేశారు. అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయనడానికి ఈ ఘటనలు ఉదాహరణగా ఆయన అభివర్ణించారు. సిఎం రేవంత్ రెడ్డిపై కెటిఆర్ తీవ్రంగా విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో ఒక్క నెలలోనే 28 హత్యలు జరిగా యని, పోలీసుల్లో కొందరు ఏకపక్షంగా వుంటున్నారని, అత్యుత్సాహం చూపుతున్నారని ఇది సరైంది కాదని ఆయన తెలిపారు. తిరుమలగిరిలో గాదరి కిషోర్‌తో పాటు ఆయన వెంట వున్న వారిపై దాడిచేసిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కెటి ఆర్ డిమాండ్ చేశారు. దీంతో పాటు మహిళా జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డ వారిని కూడా అరెస్టు చేయాలని ఆయన కోరారు. కెటిఆర్ వెంట మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఎంఎల్ఎ మాగంటి గోపీనాథ్ తదతరులు వున్నారు.

## సినీహీరో రవితేజకు షూటింగ్‌లో ప్రమాదం

### కుడిచేతికి గాయం.. కొన్ని వారాలపాటు విశ్రాంతి



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సినీహీరో రవితేజ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటుడు, రవితేజకు షూటింగ్‌లో గురువారం ప్రమాదం జరిగింది. రవితేజ ఆర్‌టి67 (వర్కింగ్ టైట ిల్) ప్రాజెక్టు షూటింగ్ సమయంలో రవితేజకు ప్రమాదం జరిగి కుడిచేతికి గాయమైంది. అయితే నొప్పి భరిస్తూనే షూటింగ్‌లో పాల్గొ న్నారు. ఈ చిత్రం తోనే రచయిత భోగవరపు దర్శకుడిగా పరిచయ మవుతున్నారు. హీరో యిన్‌గా శ్రీలీల యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ చిత్రాన్ని తీర్చి దిద్దుతున్నారు. అయితే షూ టిం గ్ అనంతరం ఈ గాయం ఎక్కువ కావడం వల్ల చిత్ర బృం దం ఆయనను ఆసుపత్రికి తరలించారు. రవితేజను పరిశీలించిన వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స చేసి, ఆరువారాలపాటు విశ్రాంతి తీసు కోవాలని సూచించారు. ఇక రవితేజకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న అతడి అభిమానులు ఆసుపత్రికి తరలి వస్తున్నారు. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని వేడుకుంటున్నారు.

## ట్రంప్ ఎన్నికైతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి: కమలాహారిస్

**వాషింగ్టన్, ఆగస్టు 23:** తాను అధ్యక్షురాలిగా ఎన్నికైతే అమెరికా వలస విధానాన్ని సంస్కరిస్తానని డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ హామీ ఇచ్చారు. ఉక్రెయిన్ సహా నాటో కూటమి దేశాలకు అండగా ఉంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై విరుచుకుపడ్డారు. ఆయన నిబద్ధత ఉన్న నాయకుడు కాదని విమర్శించారు. ఆయన ఎన్నికై తిరిగి శ్వేతసౌధంలోకి అడుగుపెట్టే అవకాశం వస్తే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని అధికారికంగా స్వీకరిస్తూ డెమొక్రటిక్ పార్టీ జాతీయ సమావేశంలో ఆమె ప్రసంగించారు. పార్టీ, జాతి, లింగం లేదా మీ బామ్మ మాట్లాడే భాషతో సంబంధం లేకుండా ప్రతి అమెరికన్ తరఫున యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్ష పదవికి మీ నావినేషన్‌ను అంగీకరిస్తున్నాను అని కమలా హారిస్ ఉద్వేగపూరితంగా ప్రసంగించారు. డిఎన్‌సి చివరిరోజు సమావేశానికి ఆమె మద్దతుదారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చప్పట్లు, స్టాండింగ్ ఒవేషన్‌లు, నినాదాలు, ప్లకార్డులతో తమసంపూర్ణ మద్దతును ప్రకటించారు. అమెరికాను ఐక్యం చేస్తూ దేశ భవిష్యత్తుకోసం పనిచేసే అధ్యక్షురాలిగా నిలుస్తానని ఆమె ఇచ్చిన హామీని కార్యకర్తలు తమ కరతాళ ధ్వంసులతో స్వాగతించారు. బైడెన్‌పై కమలా హారిస్ ప్రశంసలు కురిపించారు. ఆయన ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన చేసిన పనులు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. అంతకుముందు జోబైడెన్ దంపతులు సైతం కమలాహారిస్ ప్రసంగం కోసం ఆత్రుతగా వేచి చూస్తున్నామంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. హారిస్, ఉపాధ్యక్ష అభ్యర్థి టిమ్‌వాజ్ కలిసి దేశానికి గొప్ప భవిష్యత్తును అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# వక్ఫ్ చట్ట సవరణలపై మిత్రపక్షంలోను ఎన్డీయేకు చుక్కెదురే!

### తాజాగా బిల్లుపై అభ్యంతరాలు తెలిపిన బీహార్ సిఎం నితీష్‌కుమార్



**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు బిల్లుపై తీవ్ర అభ్యంతరాలు విమర్శలు వ్యక్తం అవుతుండటంతో బిల్లుపై మోడీ సర్కారు జాయింట్ పార్లమెంటరీ కమిటీనివేసింది. కబ్జాకు గురయిన వక్ఫ్‌బోర్డుల భూములను తమకు దక్కకుండాచేసేందుకు కేంద్ర ప్రభుత్వంఈబిల్లును తెచినచందనిమైనార్టీలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఈ కొత్తవక్ఫ్‌బిల్లు మొత్తం వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉందని వారు మండిపడుతున్నారు. తాజాగా ఎన్డీయేలో కీలకభాగస్వామి నితీష్‌కుమార్ పార్టీ జెడియు కూడా అభ్యంతరాలువ్యక్తంచేసింది. ముస్లింలప్రయోజనాలు కాపాడేందుకు ప్రతిపాదిత చట్టంలో సవరణలుచేయాలని జెడియుకోరుతోంది. లోక్‌సభలో వక్ఫ్‌బోర్డుసవరణ బిల్లును ప్రవేవపెట్టిన సమయంలో జెడియు ఎంపి రాజీవ్‌రంజన్‌సింగ్ అనుకూలంగా మాట్లాడారు. అయితే దీనిపై జెడియులో భిన్నాభిప్రాయాలువ్యక్తం అయ్యాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను కలిసిన బీహార్ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్‌జమాఖాన్ తీవ్రనిరసన తెలిపారు. ఆయనతోపాటు నితీశ్‌కు అత్యంతసన్నిహితు శాసనసభ వ్యవహారాల మంత్రి విజయ్‌కుమార్‌చౌదరి కూడా ముస్లిం సమాజం ఆందోళన గురించి ప్రస్తావించారు. బీహార్‌లో 18శాతం ముస్లిం మైనార్టీలు ఉండగా వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో వారినుంచి వ్యతిరేకతను ఎదుర్కొనక తప్పదని భావిసునతన్న జెడియు వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై అభ్యంతరం వ్యక్తంచేస్తోంది. దీనిపై జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్‌ఝా, మంత్రి జమాఖాన్‌లు కేంద్రమైనార్టీ వ్యవహారాలమంత్రి కిరణ్ రిజిజును కలిసారు. కానీ సవరణలను కేంద్రం సమర్థిస్తోంది. వక్ఫ్‌బోర్డుల పనితీరులో పారదర్శకతతో ముస్లిం మహిళలు మేధావుల ప్రాతినిధానయన్ని తప్పని సరి చేస్తుందని చెపుతోంది ఎన్డీయే లోని మిత్రపక్షం టిడిపి పార్లమెంటరీ పార్టీనాయకుడు జెపిసి సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు ఇటీవలే మాట్లాడుతూ మైనార్టీ ఇతర వర్గాల అభిప్రాయాలు తీసుకని 31 మందిసభ్యుల జెపిసి ముందుంచుతామన్నారు. మేం అన్ని అభిప్రాయాలను వింటాం. ముందుగా వాటిని పార్టీముందు పెట్టి ఆ తర్వాతజెపిసిలో లేవనెత్తుతాం. బిల్లులోఅందరూ ఒకే పేజీలో ఉండాలని అన్నారు. ఇక ఇండియాకూటమి అయితే ఈ ప్రతిపాదనలు సమాఖ్య వ్యవస్థపై దాడిచేస్తున్నట్లు ఉన్నాయని, ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా విమర్శిస్తున్నాయి. దీనిపై కేంద్రమంత్రి కిరణ్‌రిజిజుమాత్రం సాధారణ ముస్లింలకు న్యాయంచేసేందుకు ఈ బిల్లును తెచ్చామని ఆయన ప్రకటించారు.

# సామాజిక న్యాయమే రాములు లక్ష్యం

### అమృతోత్సవంలో ఏపి మాజీ ముఖ్యకార్యదర్శి డా. ఎ.విద్యాసాగర్

### విశ్లేషణాత్మకంగా 25 యేళ్ల తెలంగాణ సాహిత్యంపై సదస్సు, ప్రముఖుల పత్రసమర్పణలు



బిఎస్.రాములును సత్కరిస్తున్న విద్యాసాగర్, నర్సింగరావు, వకుళాభరణం, యాదగిరి, గౌరి, ప్రభంజన్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 23, ప్రభాతవార్త :** సామాజిక న్యాయమే తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ తొలి ఛైర్మన్, ప్రముఖ రచయిత బి.ఎస్.రాములు లక్ష్యమని, తన రచనలు, ఉపన్యాసాలతో జీవన నైపుణ్య కార్యశాలలు నిర్వహించిన తాత్వికవేత్త అన్న సమైక్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ ముఖ్యకార్యదర్శి, ప్రముఖకవి డా. ఎ.విద్యాసాగర్ జనచైతన్య మార్గాన్వేషకుడని, గొప్ప సృజనశీలి అని కవితాత్మకంగా ఆయన్ను అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీల సౌజన్యంతో విశాల సాహిత్య అకాడమీ, సామాజిక తాత్విక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు ప్రముఖ దర్శకుడు, గద్దర్ అవార్డ్స్ కమిటీ ఛైర్మన్ బి.నర్సింగరావు సభాధ్యక్షతన వైభవంగా జరిగిన 25 ఏళ్ల తెలంగాణ సాహిత్యంపై సదస్సు, బి.ఎస్.రాములు అమృతోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎ.విద్యాసాగర్ నేటి అమానవీయ, అసమానతల సమాజంలో జ్ఞానం, ప్రేమాభిమానాలను పెంపొందించడానికి విశేషంగా కృషిచేస్తున్న ధన్యజీవి రాములు అని, పాతబాటపై తనదైన కొత్తరాళ్లను పాతిన గొప్ప తాత్వికవేత్త అని శ్లాఘించారు. బి.నర్సింగరావు అధ్యక్షోపన్యాసంలో బిఎస్.రాములు ఉద్యమ ప్రవాహమని, తెలంగాణ సాహిత్య, సామాజిక, రాజకీయ, తాత్వికరంగాల్లో అద్భుత ముద్రవేసిన బహుముఖ ప్రజ్ఞాశాలని కొనియాడారు. ఈ సందర్భంగా బిఎస్. రాములును ఘనంగా సన్మానించి, వివిధ రచయితల 25 గ్రంథాలను ఆవిష్కరించారు.

ఒక్కరోజు సదస్సులో పాతికేళ్ల తెలంగాణ కథ, వచన కవిత, నవల, సాహిత్య విమర్శ, బహుజన సాహిత్యం, బాల సాహిత్యం, మహిళా సాహిత్యం, సంపా దకుల భూమిక, ఉద్యమ సాహిత్యం, అస్తిత్వవాదం, తెలంగాణ పాట తదితర అంశాలపై సదస్సు నిర్వహించగా ప్రముఖ రచయితలు, కవులు గోరెటి వెంకన్న, అందెశ్రీ, డా. కంచఐలయ్య, డా. కాలువ మల్లయ్య, పాశం యాదగిరి, డా. ప్రభం జన్ యాదవ్, డా. యాకూబ్, డా. పత్తిపాకమోహన్, ఎ.దేవేందర్, డా. కె.కోటేశ్వరరావు, పి.రవీందర్, జి.శంకర్, అల్లంనారాయణ, ఘంటా చక్రపాణి, డా. ఎస్వీ సత్యనారాయణ, అనిశెట్టి రజిత, జూపాక సుభద్ర, బైసదేవదాసు తదితరులు పత్ర సమర్పణ కావించారు. చివరిగా బి.ఎస్.రాములు కీలకోపన్యాసంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో తన లక్ష్యం నెరవేరినా ఆధిపత్య వర్ణ సిద్ధాంతంతో సమాజం పాడైపోయిందని ఆవేదన చెందారు. ప్రజాస్రవంతిలో జీవిస్తూ సమసమాజం కోసం కృషి చేయాలని, ప్రజాప్రతినిధులుగా పోటీచేసి సమాజాభివృద్ధికి పాటుపడాలని, అప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని నక్సలైట్లకు హితవు పలికారు. సిద్ధాంతాలు ఎలావున్నా జీవితం, మానవత్వం, ప్రాథమిక హక్కులు ప్రధానంగా ఇకనుండి దక్కన్ రచయితల వేదికగా కృషిచేయనున్నట్లు బి.ఎస్.రాములు ప్రకటించారు. తెలంగాణ రచయితలు గుర్తింపుపరంగా వివక్షకు గురవుతున్నారనే ఉద్దేశంతో సాహితీపురస్కారాలు ఏర్పాటుచేసి ఎంతో మందిని సత్కరించి ప్రోత్సహిస్తున్నామన్నారు.

# రూ. 300కే ఫైబర్ కనెక్షన్!

>> వ్యయం రూ.1779 కోట్లను యూనివర్సల్ సర్వీస్ అబ్లిగేషన్ ఫండ్(యూఎస్ఎఫ్ఓ) ద్వారా వడ్డీ లేకుండా దీర్ఘకాలిక రుణంగా ఇవ్వాలని కేంద్ర మంత్రి సింధియాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. జాతీయ ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్(ఎన్ఓఎఫ్ఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి సకాలంలో అందించాలని కేంద్రమంత్రి సింధియాను ముఖ్యమంత్రి కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఎన్ఓఎఫ్ఎన్ మొదటి దశ లైనియర్ ఆర్కిటెక్చర్ ఆధారంగా నడుస్తుంటే... మిగతా ప్రాంతాల్లో రింగ్ ఆర్కిటెక్కర్ ఆధారంగా టి-ఫైబర్ నడుస్తోందని కేంద్ర మంత్రికి సిఎం వివరించారు. ఈ రీత్యా నెట్ వర్క్ సమర్థ నిర్వహణ, వినియోగం కోసం సకాలంలో ఎన్‌టీఎఫ్ఎన్ మొదటి దశ మౌలిక సదుపాయాలకు అందించాలని ప్రతిపాదించారు. ఎన్ఓఎఫ్ఎన్ మొదటి దశను భారత్ నెట్-3 ఆర్కిటెక్చర్‌కు మార్చడానికి గతేడాది అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం డిపిఆర్‌ను పంపించిందని కేంద్ర మంత్రికి సిఎం గుర్తు చేశారు. ఆ డీపీఆర్‌ను త్వరగా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. భారత్ నెట్-3 ద్వారా రాష్ట్రంలోని 33 జిల్లాల పౌరులకు ఈ-గవర్నెన్స్‌ను అందించగలుగుతామని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. గ్రామీణ ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాల కల్పనకు ఉద్దేశించిన భారత్ నెట్ ఉద్యమ (మూమెంట్) పథకాన్ని టీ-ఫైబర్‌కు వర్తింపజేయాలని కేంద్ర మంత్రిని సిఎం రేవంత్ కోరారు.



శుక్రవారం కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అయిన సిఎం రేవంత్, డి.సిఎం భట్టి

## కాంగ్రెస్ పాలనలో ప్రజారోగ్యం పడకేసింది

### సిఎం రేవంత్‌రెడ్డికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 23:** కాంగ్రెస్ పాలనలో ప్రజారోగ్యం పడకేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్ర యంత్రాంగమంతా ప్రజారోగ్య వ్యవస్థను గాలికొదిలేయడంతో జనం విష జ్వరాలతో మంచం పట్టే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గత ఎనిమిది నెలలుగా పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా దిగజారిపోయిందని, ఫలితంగా తీవ్రమైన దోమల బెడద కారణంగా డెంగీ, మలేరియాతో పాటు చికెన్ గున్యాలాంటి జ్వరాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె,పట్టణం అనే తేడా లేకుండా అన్ని చోట్ల రోగుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడం ఆందోళన కలిగించే పరిణామమేనన్నారు. వర్షాకాలానికి ముందే ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజన్‌కు ముందే విష జ్వరాలు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్న కనీస అవగాహన కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. ఫలితంగానే ఇప్పుడు ప్రజలంతా ఇలా విష జ్వరాల బారిన పడే దుస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. అధికారిక లెక్కల ప్రకారమే ఈ ఏడాదిలో దాదాపు 5,700 డెంగీ కేసులు నమోదయ్యాయని,కానీ అనధికారికంగా దీనికి పది రెట్లు ఎక్కువగా ఈ సంఖ్య ఉంటుందని తెలిపారు. డెంగీకి సరైన సమయంలో చికిత్స అందకపోవడం వల్ల ఒక్క డెంగీతోనే ఇటీవల దాదాపు 50 మంది చనిపోయారని,ఇందులో చిన్న పిల్లలు కూడా ఉండటం అత్యంత బాధాకరమన్నారు. గత మూడు నెలలుగా విష జ్వరాల బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అటు ఆరోగ్యం ఇటు డబ్బులు పోగొట్టుకొని జనం అవస్థలు పడుతుంటే... పట్టించుకోవాల్సిన ముఖ్యమంత్రి,మంత్రులు ఢిల్లీకి రాజకీయ యాత్రలు చేయడం దారుణమని దుయ్యబట్టారు.

## సబ్ కే సాత్.. సబ్ వికాస్ విధానాన్ని మార్చుకున్న బిజెపి

### సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె.నారాయణ



మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ

**హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త:** మహిళలకు న్యాయం చేస్తాం. సబ్‌కే సాత్... సబ్ వికాస్ అని ప్రకటించిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పుడు తమ నినాదాలన్ని మార్చుకొని మాతో ఎవరుంటే... మేము వారితో ఉంటాం.. అని కొత్త విధానాన్ని బిజెపి అమలు చేస్తున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కే.నారాయణ అన్నారు. అందులో భాగంగానే బిజెపి వ్యతిరేక పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు లక్ష్యంగా చేసుకొని గవర్నర్లతో పరిపాలిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేత నామినేట్ చేయబడిన గవర్నర్ ప్రజల చేత ఎన్నుకోబడిన కర్నాటక ముఖ్యమంత్రిని ప్రాసిక్యూటర్ చేసేందుకు అనుమతించడం అందుకు నిదర్శనమని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానం రాజ్యంగానికి, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. హన్మకొండలో జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి నిర్మాణ సమావేశాలు సందర్భంగా శుక్రవారం హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపి సయ్యద్, అజీజ్‌పాషా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కార్యదర్శి వర్గ సబ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, తక్కళ్లపల్లి శ్రీనివాస్, పశ్య పద్మ, కలవేణి శంకర్, ఎం.బాలనరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయసారథి, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతిలో కలిసి డాక్టర్ నారాయణలు మాట్లాడారు. కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య సంఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవడాన్ని డాక్టర్ నారాయణ స్వాగతించామన్నారు. ఈ సంఘటన వైద్యురాలి హత్యకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ దోషిగా నైతికబాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గంజాయి మత్తులో ఉన్మాదులుగా మారుతున్న నేరగాళ్లు

### కుత్బుల్లాపూర్‌లో పెంపుడు తల్లిని హత్య చేసిన కసాయి

### బాలాపూర్‌లో స్నేహితుడిని హత్య చేసిన విద్యార్థులు

### మంగళ్‌హాట్, ఊంట్‌వాడిసహా పలుచోట్ల నిత్యం గొడవలు, ఘర్షణలు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** గంజాయి మత్తులో కొందరు ఉన్మాదులుగా మారుతూ విచక్షణ కోల్పోతూ హత్యలతో పాటు హత్యాచారాల వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడుతుండడం పోలీసులకు సవాల్‌గా మారుతోంది. ఇప్పటికే రాష్ట్రంలోని పలుచోట్ల విద్యార్థులతో పాటు యువకులు గంజాయి సహా ఇతర డ్రగ్స్ మత్తు లో కిరాతకాలకు పాల్పడుతున్న ఘటనలు అనేకం వెలుగు చూడడం తెలిసిందే. తాజాగా శివార్లలోని కుత్బుల్లాపూర్‌లో గంజాయికి బానిసగా మారిన ఓ వ్యక్తి తనకు డ బ్బులు ఇచ్చేందుకు నిరాకరించినందుకు పెంపుడు తల్లిని దారుణంగా హత్య చేయడం కలకలం రేపింది. గంజాయి మత్తులో వున్న కొందరు విద్యార్థులు తమ స్నేహి తుడిని చిన్నపాటి తగాదా కారణంగా హత్య చేసిన ఉదంతం శివార్లలోని బాలాపూర్‌లో వెలుగు చూసింది. రెండేళ్ల క్రితం శివార్లలోని మీర్‌పేట్‌లో 16 ఏళ్ల మైనర్ బా లికపై నలుగురు కామాంధులు గంజాయి మ త్తులో సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఇంతకు ముందు గంజాయి మత్తులో 19ఏళ్ల యువకుడు డబ్బులు ఇవ్వనందుకు కన్నతల్లినే కత్తితో పొడిచి దారుణంగా చం పిన ఘటన ఎస్ఆర్ నగర్‌లో వెలుగు చూసింది. ఈ ఘటనల సంగతి ఇలావుంచితే నగరంలోని మంగల్‌హాట్, ఇదే ప్రాంతంలో గల ఊంట్‌వాడి సహా జంట నగరాలు, శివార్లలో గంజాయి బ్యాచ్ ఆగడాలు ఆయా ప్రాంతాల ప్రజలకు నిత్యం తలనొప్పిగా మారుతున్నాయి.

మద్యం, మాదకద్రవ్యాల సేవనం మనుషుల్లో విచక్షణను కోల్పోయేలా చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇందులో మద్యం విషయం ఎలావున్నా నిషిద్ధ మాదకద్రవ్యాలు యువకుల పాలిట ప్రాణంతంగా మారుతూ వారిని నేరగాళ్లుగా మారుస్తున్నాయి.

మూడేళ్లర క్రితం ఎస్ఆర్ నగర్ పరిధిలో 19 ఏళ్ల ఓ యువకుడు గ ంజాయి మత్తులో ఇంటికి వచ్చి తనకు డబ్బులు కావాలని తల్లిని కోరగా తన వద్ద లేవని ఆమె చెప్పింది. అంతే వెంటనే ఇంట్లోని కత్తిని తీసుకుని తల్లిని అనేకసార్లు పొడిచి శవాన్ని ఇంట్లోనే పారవేసి ఆ యువకుడు పారిపోయాడు. అయితే దీనిపై పోలీసులు వెంటనే స్పందించి సదరు నేరగాడిని అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో కేసు విచారణ జరిగేలా చూసి నెలల వ్యవధిలోనే నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష పడేలా చేశారు. గంజాయి మత్తులో తల్లిని హత్య చేసిన కిరాతకుడికి సరైన శిక్ష పడి ంద ని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇక ఈ ఘటన తరువాత మీర్‌పేట్‌లో 16 ఏళ్ల మైనర్ బాలికపై నలుగురు కామాంధులు గంజాయి మత్తులో ఇంట్లో వుండ గానే మేడపైకి కత్తితో బెదిరించి తీసుకుపోయి ఆ బాలిక తమ్ముడి ఎదుటే సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ ఘాతుకానికి పాల్పడ్డ నలుగురిలో ఇద్దరిపై రౌడీ షీట్ వుంది. ఇక తాజా ఘటనల విషయానికి వస్తే కుత్బుల్లాపూర్‌లో జయమ్మ (61) అనే మహిళకు ఐదుగురు అమ్మాయిలు వున్నారు. కుమారుడు లేక పోవడంతో బ ంధువుల అబ్బాయి వేణు (36)ను పెంచుకుంది. దీని తరువాత ఆమెకు కుమారుడు పుట్టినా వేణును కూడా సొంత కొడుకులాగా చూసుకుంది. కొంతకాలంగా గంజా యికి అలవాటు పడ్డ వేణును అతని భార్య వదిలివేసింది. దీంతో ఇంట్లోనే తల్లిని వేధిస్తూ డబ్బులు తీసుకుంటూ జల్సాగా తిరుగుతున్నాడు. బుధవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన వేణు గంజాయికి డబ్బులు కావాలని తల్లిని కోరగా అందుకు ఆమె తిరస్కరించింది. దీంతో విచక్షణ కోల్పోయిన వేణు ఇనుప రాడుతో తల్లి తల పై మోది హత్య చేశాడు. అనంతరం ఇంట్లోనే నిద్రించాడు. గురువారం ఉదయం ఈ ఘటన వెలుగు చూసింది. పోలీసులు వేణును అరెస్టు చేయగా తన నేరాన్ని అంగీ కరించాడు. కాగా జయమ్మ కన్న కుమారుడు కొంతకాలంగా కనిపించడం లేదు. దీని వెనుక కూడా వేణు హస్తం వుండి వుంటుందని పోలీసులు భావిస్తున్నారు. కాగా శి వార్లలోని బాలాపూర్‌లో జరిగిన మరో ఘటన కూడా గంజాయి బ్యాచ్ నేరాలకు పరాకాష్టగా చెప్పాలి. ఇంజనీరింగ్ చదువులున్న నలుగురు విద్యార్థులు గంజాయికి అ లవాటు పడి అమ్మాయి విషయంలో గొడవపడ్డాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ప్రశాంత్ (21) అనే యువకుడిని సహచరులు హత్య చేశారు. ఈ హత్యకు అమ్మాయి విషయంలో గొడవ వుందని పోలీసులు చెబుతున్నా అందరు ఒకే ప్రాంతానికి చెందిన వారు కావడం, అందరికి గంజాయి అలవాటు వుందని స్థానికులు చె బుతున్నారు.

**గంజాయి బ్యాచ్ ఆగడాలతో అనేక ప్రాంతాలలో నిత్యం సమస్యలు**

ఇదిలావుండగా గంజాయి మత్తులో కొందరు యువకులు, నేరగాళ్లు హైదరాబాద్‌లోని మంగల్‌హాట్, ఊంట్‌వాడి, ధూల్‌పేట్ సహా శివార్లలోని పలు ప్రాంతాలలో నిత్యం అర్ధరాత్రి వరకు ఆగడాలు కొనసాగిస్తుండడం ఆయా ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇందులో మంగల్‌హాట్, ఊంట్‌వాడి గురించి ముం దుగా చెప్పుకోవాల్సి వుంది. గోషామహల్ పరిధిలో గల ఊంట్‌వాడి చౌరస్తాలో టిఫిన్ బళ్లు రాత్రి ఏడు గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట, రెండు గంటల వరకు వ్యాపారాలు సాగిస్తుంటాయి. ఇక్కడకు టిఫిన్ తినేందుకు వచ్చేవారంతా గంజాయి బ్యాచ్ వారేనని స్థానికులు అంటున్నారు. వీరంతా రాత్రి వేళలో రోడ్లపై టిఫిన్ తినడ ం ఎలావున్నా రహదారులపై చేసే ఆగడాలు, ఆ మార్గాలలో వచ్చీపోయే వారికి కలిగిస్తున్న అసౌకర్యం అంతా ఇంతా కాదని స్థానికులు చెబుతున్నారు. మంగల్‌హాట్, ధూల్‌పేట్‌లో కూడా ఇటువంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. కొన్నిసార్లు గంజాయి బ్యాచ్‌లో కొందరు పరస్పరం దాడులకు పాల్పడుతున్న ఘటనలు సైతం వె లుగు చూస్తున్నాయి. ఈ ప్రాంతాలు నిన్నటి వరకు గుడుంబా అడ్డాలు కాగా ఇప్పుడు గంజాయి హబ్‌లుగా మారాయి.

## కన్నకొడుకును నరికిచంపిన కసాయి

### డబ్బుల కోసం వేధించడంతో హత్య

### తొండపల్లి ఇందిరమ్మ కాలనీలో ఘటన

**శంషాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మద్యానికి బానిసగా మారిన కొడుకు తరచు డబ్బుల కోసం తల్లిదండ్రులను వేధిస్తుండడంతో విసిగిపోయిన కన్న తండ్రి కత్తితో మెడ నరికి చంపిన సంఘటన తొండుపల్లి ఇందిరమ్మ కాలనీలో చోటు చేసుకుంది. ఈ సంఘటన శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిదిలోని ఇందిరమ్మ కాలనీలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన దూలప్ప రెడ్డి అతని భార్య వారి రెండవ కుమారుడు శివకుమార్ రెడ్డితో కలిసి గత కొంత కాలంగా తొండుపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు. కర్ణాటక రాష్ట్రంలో నుంచి 34 సంవత్సరాల క్రితం వలస వచ్చారు. లారీ డ్రైవర్‌గా గతంలో పనిచేసిన శివకుమార్ రెడ్డి మధ్యానికి బానిసగా మారి జూలాయిగా తిరుగుతున్నాడు. మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులను తరచుగా వేధించేవాడు. ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పెన్షన్ డబ్బులు ఇవ్వాలని తండ్రితో శుక్రవారం గొడవపడ్డాడు. తల్లి సరస్వతి వీరిద్దరి మధ్య జోక్యం చేసుకుని సర్ది చెప్పి ఇంటి బయటకు వెళ్లి కూర్చుంది. కొద్దిసేపటి తరువాత కొడుకు అరుపులు వినిపించడంతో ఆమె ఇంట్లోకి వెళ్లి చూసింది. ఆప ్పటికే శివకుమార్ మెడపై కాలిపై తీవ్ర గాయాలు కనిపించాయి. భర్త దూలపరెడ్డి చేతిలో కత్తి ఉన్నది అంతలోనే శివకుమార్ రెడ్డి తుదిశ్వాస విడిచాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 141 అదనపు థియేటర్లలో 'తంగలాన్'



ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన 'తంగలాన్' సినిమా భారీ నిర్మాణ విలువలు, చియాన్ విక్రమ్ అద్భుత నటనతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించింది దర్శకుడు. దర్శకుడు పా రంజిత్ మరోసారి తన వెండితెర మాయాజాలం చేశాడు. ఈ పీరియాడిక్ యాక్షన్ మూవీ ఈ నెల 15న థియటర్స్‌లోకి వచ్చి బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది. అన్ని సెంటర్స్ నుంచి సక్సెస్ ఫుల్ టాక్‌తో పాటు మంచి కలెక్షన్స్ రాబడుతోంది. మొదటి వారంతో చూస్తే రెండో వారంలో 'తంగలాన్' సినిమాకు తెలంగాణ, ఏపీలో అదనంగా 141 థియేటర్స్ పెరిగాయి. నైజా ఏరియాలోనే 90 థియేటర్స్ జోడించారు. తెలుగ స్టైట్ సినిమాలతో పాటు విడుదలైన 'తంగలాన్' గట్టి పోటీని తట్టుకుని బాక్సాఫీస్ వద్ద నిలబడింది. ఈ సినిమా దిగ్విజయానికి రెండో వారంలోనూ భారీగా పెరిగిన ఈ థియేటర్స్ నిదర్శనంగా నిలుస్తున్నాయి. 'తంగలాన్' చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా.. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కే ఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. పీరియాడిక్‌యాక్షన్ డ్రామా కథతో మ్యూజికల్ రియలిజం స్క్రీన్‌ప్లేతో తెరకెక్కిన 'తంగలాన్' అన్ని వార్గల ప్రేక్షకుల్ని అలరిస్తుంది. నటీనటులు: చియాన్ విక్రమ్, మాళవికమోహనన్, పార్వతీతిరువోతు, పశపతి, హరి కృష్ణన్, అన్బు దురై తదితరులు. టెక్నికల్ టీమ్: సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, ఆర్ట్: ఎస్ఎస్ మూర్తి, ఎడిటింగ్: ఆర్కే సెల్వ, స్టంట్స్: స్టన్నర్ సామ్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా.

# 'ఆయ్' చూసి ఎన్టీఆర్, బన్నీ మెచ్చుకున్నారు

**డైరెక్టర్ అంజి**



మ్యాడ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులు ఆకట్టుకున్న ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్.. తాజాగా ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. నయన్ సారిక హీరోయిన్ నటించిన ఈ సినిమాకి అంజి.కే. మణిపుత్ర దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా ఆగస్ట్ 15న విడుదలైంది. గోదావరి నేపథ్యంలో కామెడీ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. విడుదలకి ముందు నుంచి మంచి బజ్ అందుకున్న ఈ సినిమా విడుదలైన తరువాత బాక్స్ ఆఫీస్ వద్ద మంచి కలెక్షన్లు అందుకుంటూ బ్లాక్‌బస్టర్ దిశగా పరుగులు తీస్తోంది. తాజాగా ఈ సినిమా డైరెక్టర్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో ముచ్చటించారు.

**సినిమా చూశాక ఎన్టీఆర్, అల్లుఅర్జున్ ఎలా రియాక్ట్ అయ్యారు?**
- సినిమా చూశాక ఎన్టీఆర్ బావుంది. కామెడీని బాగా డీల్ చేశావు. క్లైమాక్స్ కూడా చాలా బాగా డీల్ చేశావు అన్నారు. అల్లు అర్జున్ మాటలు మీరు వినే ఉంటారు. అందరూ థియేటర్లకి రావడం లేదు అంటారు కానీ మంచి సినిమా వస్తే ఖచ్చితంగా థియేటర్లకు వస్తారని నిరూపించావు. సెకండ్ సినిమా ఎప్పుడు తీస్తున్నావు అని అన్నారు.

**ఇన్ని డబ్బులు వచ్చినందుకు ఎలా ఫీలవుతున్నారు?**
-నేను చాలా హ్యాపీ. పెద్దసినిమాలు ఆడట్లేదనుకున్న సమయంలో చిన్న సినిమా అయినా అందరూ వచ్చి చూశారు. డబ్బులు ఎక్కువ వచ్చినందుకు నిర్మాత హ్యాపీగా ఫీల్ అవుతారు.

**సినిమాలో అన్నీ నిజ జీవితంలో జరిగిన సంఘటనలేనా?**
-సినిమా అందరికీ నచ్చడానికి కారణం సినిమాలో అన్ని రియల్‌గా జరిగేవే. కొన్ని సీన్లు కూడా నిజంగా నాకు జరిగినవి నేను చూసివే. అందుకే సినిమా బాగా కనెక్ట్ అయింది.

**కథ నార్నే నితిన్ దగ్గరికి ఎలా వెళ్లింది?** ముందు చాలా మంది హీరోల దగ్గరికి వెళ్లాను. కానీ కొన్ని కారణాల వల్ల నితిన్ కలవాల్సి వచ్చింది. ఆయన లేకపోతే సినిమాలేదు. సినిమాలో కూడా చాలా బాగా నటించారు.

**అంకిత్, కసిరెడ్డి సినిమాలోకి ఎలా వచ్చారు?** కసిరెడ్డి కలెక్టివ్ డెసిషన్ కానీ అంకిత్ నా ఛాయిస్. అతను బాగా నటిస్తాడు అని తెలుసు. వాసు కూడా షూటింగ్ ముందు డౌట్ పడ్డారు. కానీ రష్ చూశాక ఆయన చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు.

**క్యాస్ట్ అనేసెన్సిటివ్ టాపిక్ తెచ్చారు ఇబ్బంది అవ్వలేదా?**
లేదు.. సెన్సిటీవ్ టాపిక్ అయినా కామెడీతో నడుస్తుంది కాబట్టి అంత ఇబ్బంది అవ్వలేదు.

**ఈ మధ్యకామడీ సినిమాలు తీయడం కష్టం అయింది కదా?**
నేను డైలాగ్ కామెడీ కంటే ఎక్కువ సిచ్యువేషన్ కామెడీని నమ్ముతాను. నా సినిమాకి అది బాగా వర్కౌట్ అయింది.

**టైటిల్‌కు ముందు వెనక ఏమన్నా అనుకున్నారా?**
మేం ముందు ఈ సినిమాకు రామాలయం కలిసేట్టు టైటిల్ పెడదామనుకున్నాం. ఆయన్ అనే టైటిల్ కూడా నేనే చెప్పాను. కానీ లెన్త్ఎక్కువ ఉంటే బాగుండదని అల్లు అరవింద్ ఆయ్ టైటిల్ ఓకే చేశారు.

**ఓటీటీలో డిలీట్ చేసిన సీన్స్ యాడ్ చేస్తారా?**
లేదు. ఈ మధ్య ఏదో కొత్త రూల్ వచ్చింది అంట. సినిమా థియేటర్లో ఎంత రన్ టైం ఉంటే ఓటీటీలో కూడా అంతే ఉండాలి. కాబట్టి ఓటీటీలో అయితే యాడ్ చేయడం లేదు. కానీ కొన్ని సన్నివేశాలు మాత్రం వాసు విడిగా చేద్దాం అన్నారు.

**షూటింగ్ సమయంలో వాతావరణం కోసం ఇబ్బందులు పడ్డారట?**
అది నిజం. మీరు సినిమా చూసినంత సేపు వాతావరణం వర్షంతో తడిచినట్టు ఉంటుంది. లేదా అప్పుడే వర్షం పడి ఆరిపోయినట్టు ఉంటుంది. మధ్యలో ఎండలు వచ్చేవి. దాని కోసం మేము అనుకున్న దాని కంటే ఎక్కువ సమయం పట్టింది.

**పెద్ద సినిమాల మధ్య వచ్చిన చిన్న సినిమా మీది హిట్ అయినందుకు మీకు ఎలా అనిపిస్తుంది?**
ఒక డెబ్యుటెంట్‌గా నేను చాలా హ్యాపీ. నేను మీకు ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా చెప్పాను. జాతి రత్నాలు సినిమా నా ఇన్స్పిరేషన్. ఆసినిమా చూసేనేను డైరెక్టర్‌అయ్యాను.

**పెద్ద బ్యానర్‌లో బ్యాగ్రౌండ్ హీరోతో సినిమా మీకు ఎలా అనిపించింది?** పెద్ద బ్యానర్ అయినా షూటింగ్ సమయంలో ఒత్తిడికి గురవ్వలేదు. బన్నీవాసుగారు చాలా సపోర్టు చేశారు.

**మీరు రాసిన క్లైమాక్స్ మీకు నిజ జీవితంలో జరిగిందా?** నేనెప్పుడూ చూడలేదండీ. కానీ అలా అయితే బాగుంటుందనే ఉద్దేశంలో రాశాను. కానీ బన్నీ వాసు అలాంటిది ఒకటి చూశారట అందుకే ఆయన బాగా కనెక్ట్ అయిపోయారు.

**ఈ సినిమా హిట్ అయింది కదా..నెక్స్ట్ సినిమాకి అవకాశం ఇస్తారా?** అది మన చేతుల్లో ఉండదండి. మనం చెప్పే కథ వాళ్లకి నచ్చితే దాని మీద ఆధారపడి ఉంటుంది.

# ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో నాగ చైతన్య

**టాలీవుడ్ యువ సామ్రాట్**
అక్కినేని నాగచైతన్య, కొత్త ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. చైతుకి ఆటోమొబైల్స్ అంటే చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి కారు రేసింగ్స్ అన్నా, ఫార్ములా వన్ అంటే చాలా చాలా ఇష్టం. ఈ విషయాన్ని ఆయన పలు సందర్భాల్లో తెలియజేశారు. అలాగే ఆయన ఇప్పుడు తనకు ఎంతో ఇష్టమైన రేసింగ్ కార్లను మోటార్ సైకిల్స్ ను కూడా సేకరిస్తుంటారు. అలాంటి ఇష్టమైన రంగంలోకి చైతన్య అడుగుపెట్టారు. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో పోటీ పడే హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్ ఫ్రాంచైజీని నాగచైతన్య సొంతం చేసుకున్నారు. దీని వల్ల ఆయన ఐఆర్ఎఫ్ నిర్వహించే ఫార్ములా 4లో భాగమయ్యారు. ఈ సందర్భంగా అక్కినేని నాగచైతన్య మాట్లాడుతూ 'నాకు చిన్నప్పటి నుంచి మోటార్ స్పోర్ట్స్ అంటే చాలా ఇష్టం. ఫార్మాలా వన్‌ను ఎంతగానో ప్రేమిస్తాను. ఫార్ములా వన్‌లోని హైస్పీడ్ డ్రామా, వేగంగా కార్లు, బైక్స్, నడపడంలోని థ్రియల్ నన్నెంతగానో ఆకట్టుకుంటుంది. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ నాకు కాంపిటేషన్ కంటే ఎక్కువ అని నేను భావిస్తాను. నా ఫ్యాషన్‌ను చూపించుకునే చక్కటి వేదిక ఇదని నేను భావిస్తున్నాను. హైదరాబాద్ బ్లాక్



బర్డ్స్‌ను సొంతం చేసుకోవటం ఎంతో ఆనందంగా ఉంది. ఫ్యాన్స్‌కు ఐఆర్ఎఫ్ అనేది మరిచపోలేదని అనుభూతినిస్తుందటంలో సందేహం లేదు. అలాగే దీంతో ఇండియన్ మోటార్ స్పోర్ట్స్ నెక్స్ రేంజ్‌కు చేరుకుంటుంది. న్యూటాలెంట్ బయటకు వస్తుంది. అని అన్నారు. ఇండియన్ రేసింగ్ లీగ్‌లో పాల్గొంటున్న ఆరు టీమ్స్‌లో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ ఒకటి. ఇందులో నాగచైతన్య భాగం కావడం అనేది స్పీడ్ గేమ్‌కి మరింత ఆకర్షణగా మారింది. ఇంకా ఇందులో అర్జున్ కంపూర్ జాన్ అబ్రహం, మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ భాగమయ్యారు.

# 'మిరాయ్' పోస్టర్ రిలీజ్

పాన్ ఇండియా సక్సెస్ 'హను-మాన్'తో దూసుకుపోతున్న సూపర్ హీరో తేజ సజ్జా నెక్స్ ఇండియా మూవీ 'మిరాయ్'లో అలరించనున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్ - అడ్వెంచర్‌లో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపిస్తారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. తేజ సజ్జ పుట్టినరోజు సందర్భంగా బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. సినిమాలో తేజ సజ్జా పాత్రలోని కరేజియస్ స్పిరిట్‌ని హైలెట్ చేస్తూ పోస్టర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పోస్టర్‌లో తేజ సజ్జ ముందుతున్న ఐరెన్ రాడ్‌ను పట్టుకుని పైకి చూస్తున్న ట్లు టెర్రిఫిక్‌గా కనిపించారు. ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకుపోయినప్పటికీ ఇంటెన్స్‌గా వున్నారు. బ్యాక్‌డ్రాప్ వెనుక ఒక పురాతన దేవాలయం ఉంది. ఈ పోస్టర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. తేజా సజ్జా చాలా హార్డ్ వర్క్ చేసిన సినిమా కోసం బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారని బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. న్యూవరల్డ్‌ని క్రియేట్ చేయడంలో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని నైపుణ్యం కనిపిస్తుంది. అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా టెక్నికల్‌గా టాప్ క్లాస్‌లో వుండబోతోంది. తేజ సజ్జ, మంచు మనోజ్ పాత్రలను పరిచయం చేసిన ఫస్ట్-లుక్ పోస్టర్లు, గ్లింప్స్‌లకు ట్రెమండస్ రెస్పాన్స్‌తో అంచనాలను నెలకొల్పాయి. ఈ కొత్త పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీతో పాటు డైలాగ్ రైటర్ మణిబాబు కరణంతో కలసి అందిస్తున్నారు. గౌరహరి సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్. 'మిరాయ్'ని 8 భాషల్లో ఏప్రిల్ 18, 2025న వేసవిలో 2డి వెర్షన్‌లలో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. తారాగణం: సూపర్ హీరో తేజసజ్జ, మనోజ్‌మంచు, రితికా నాయక్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: కార్తీక్ ఘట్టమనేని, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, బ్యానర్: పీపుల్ మీదయా ఫ్యాక్టరీ: క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతి ప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్‌కుమార్ కొల్లి, సంగీతం: గౌర హరి, ఆర్ట్‌డైరెక్టర్: శ్రీనాగేంద్ర తంగాల, రైటర్: మణిబాబు కరణం: పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.




# 'ఎస్ ఒరిజినల్స్ అండ్ మూవీ వెర్స్' డబ్బింగ్ షురూ

మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బ లీడ్ రోల్స్‌లో ఎస్ ఒరిజినల్స్ అండ్ మూవీ వెర్స్ స్టూడియోస్ కలిసి నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నాయి. తాజాగా పూజా కార్యక్రమాలతో ఈ సినిమా డబ్బింగ్ పనులు మొదలు పెట్టారు. కొత్త దర్శకుడు ఏఆర్‌సజీవ్ ఏ మూవీ ద్వారా పరిచయం అవుతున్నారు. సృజన్ యబోలు, వివేక్‌కృష్ణాని, సాధిక్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బ్రహ్మాజీ బ్రహ్మానందం శివన్నారాయణ, గోపరాజు విజయ్, సురభి ప్రభావతి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం జయ్ క్రిష్. దీపక్ ఎరగరా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. నందకిషోర్ ఈమని డైలాగ్స్ అందిస్తున్నారు. నటీనటులు: తరుణ్ భాస్కర్, ఈషారెబ్బ, బ్రహ్మాజీ, శివన్నారాయణ, సురభి ప్రభావతి, బిందు చంద్రమౌళి, గోపరాజు విజయ్. సాంకేతిక నిపుణులు: దర్శకత్వం: సజీవ్ ఏఆర్, బ్యానర్: ఎస్ ఒరిజినల్స్ అండ్ మూవీ వెర్స్, నిర్మాతలు: సృజన్ యరబోలు, వివేక్‌కృష్ణాని, సాధిక్, సంగీతం: జయ్‌క్రిష్, డీవోపీ: దీపక్ ఎరగెరా, కాస్ట్యూమ్ డిజైనర్: ప్రిన్సిపైడ్, మాటలు: నంద కిషోర్ ఈమని, ఫైట్స్: మల్లేష్, అంజి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ -నవీన్, అనూప్‌చంద్రశేఖరన్, పీఆర్వో: వంశీ-శేఖర్ తదితరులు.



# '35 - చిన్నకథ కాదు' వింతలోకం సాంగ్


నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్. '35- చిన్న కథ కాదు. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ చిన్నా ఇది వింతలోకం సాంగ్ చేశారు. చిల్డ్రన్స్, ఇన్సోసెంట్ హార్ట్స్‌ని బ్యూటీఫుల్‌గా ప్రజెంట్ చేసిన ఈ పాటని వివేక్ సాగర్ సూపర్బ్‌గా కంపోజ్ చేశారు. భరద్వాజ్ గాలి రాసిన లిరిక్స్ అందరూ రిలేట్ చేసుకునేలా వున్నాయి. సింగర్ విజయ్‌ప్రకాష్ లైవ్లీగా పాడిన ఈ పాట మళ్లీ వినాలనిపించేలా వుంది. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా ఎంటర్‌టైన్‌మెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టిసిప్రసన్న ఎడిటర్. '35- చిన్న కథ కాదు' తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది.



# 'మర్దానీ' 10వ వార్షికోత్సవం

రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన బ్లాక్ బస్టర్ చిత్రం 'మర్దానీ'. ఈ సినిమా విడుదలై 10 యేళ్లు అవుతుంది. 2014లో ఈ చిత్రం విడుదలైంది. 2019లో దీనికి సీక్వెల్‌ను రూపొందించారు. ఈ రెండు చిత్రాలు సూపర్ హిట్ చిత్రాలుగా బాక్సాఫీస్ దగ్గర రాణించాయి. అలాగే ఈ సినిమాలకంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయ్యింది. మర్దానీ సినిమా మూడో భాగానికి సంబంధించి ఆకట్టుకునే వీడియోను మేకర్స్ విడుదల చేశారు. మర్దానీలో శివానీ శివాజీ రాయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రాణి ముఖర్జీ నటించారు. న్యాయం కోసం పోరాడే వారి కోసం ధైర్యంగా నిలబడే పాత్ర ఇది. తనదైన నటనతో రాణిముఖర్జీ ఆ పాత్రకు ప్రాణం పోశారు. లింగ వివక్షను చూపించే ఈ సమాజంలో ఓ స్త్రీ తనపాత్రను సమర్థవంతంగా ఎలా పోషించిదనేది ఈ సినిమాతో నిరూపణ అయ్యింది. కష్టాల్లో ఉన్న వారిని కాపాడటం కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే రోల్‌లో రాణి ముఖర్జీ అద్భుతంగా నటించి మెప్పించారు. మర్దానీలో శివానీ శివాజీ రాయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రాని ముఖర్జీ నటించారు. న్యాయం కోసం పోరాడే వారి కోసం ధైర్యంగా నిలబడేపాత్ర ఇది. తనదైన నటనలో రాణి ముఖర్జీ ఆ పాత్రకు ప్రాణం పోశారు. లింగ వివక్షను చూపించే ఈ సమాజంలో ఓ స్త్రీ తన పాత్రను సమర్ధ వంతంగా ఎలా పోషించారనేది. ఈ సినిమాతో నిరూపణ అయ్యింది. కష్టాల్లో ఉన్న వారిని కాపడటం కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే రోల్‌లో రాణి ముఖర్జీ అద్భుతంగా నటించి మెప్పించారు. శివానీ శివాజీ రాయ్ అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రాణి ముఖర్జీ నటించారు. న్యాయం కోసం పోరాడే వారి కోసం ధైర్యంగా నిలబడే పాత్ర ఇది. తనదైన నటనతో రాణి ముఖర్జీ ఆ పాత్రకు ప్రాణం పోశారు. లింగ వివక్షను చూపించే ఈ సమాజంలో ఓ స్త్రీ తన పాత్రను సమర్ధవంతంగా ఎలా పోషించిందనేది ఈ సినిమా నిరూపణ అయింది. కష్టాల్లో ఉన్న వారిని కాపాడటం కోసం ఎంతటి రిస్క్ అయినా చేసే రోల్‌లో రాణి ముఖర్జీ అద్భుతంగా నటించి మెప్పించారు.





సాయిధన్సిక న్యూ లుక్

# చినుకుల్లో కురులు జాగ్రత్త !



**వేడి తగ్గి చల్లదనం వస్తుంది, చుట్టూ పచ్చని వాతావరణం పరుచుకుంటుంది అని వానాకాలాన్ని ఇష్టపడతం. చిటపట చినుకుల్లో తడిస్తే తెలియని ఆనందం కూడా. కానీ అది మన కురులకు తెచ్చే తిప్పలు అంతాఇంతా కాదని తెలుసా?**

వర్షమంటే కేవలం నీళ్లే కాదు కదా! వాటితో దుమ్మూధూళీ, రసాయనాలు చేరతాయి. ఇక సూక్ష్మజీవులూ తోడైతే తలపై ఇన్‌ఫెక్షన్లు, కుదుళ్ల బలహీనమవడం వంటి సమస్యలొస్తాయి. దీంతో కురులూ రాలతాయి. గాల్లో ఉండే తేమకి జుట్టూ గడ్డిలా తయారవుతుంది. అందుకే పరిరక్షణ తప్పనిసరి. వర్షంలో తడిసేనత తలస్నానం తప్పనిసరి. సల్ఫేట్స్, పారాబెన్స్ లేని, గ్లిజరిన్, హైలురోనిక్ యాసిడ్ ఉన్న మైల్డ్ షాంపూలనే వాడండి. అలాగే కండిషనర్, సీరమ్‌లనూ వాడుతోంటే కురులు పొడిబారవు. జుట్టు ఊరికే జిడ్డుగా పొడిబారుతుంది. దీంతో చుండ్రు సమస్య వేధిస్తుంది. అలాంటివారికి ఈ కాలంలో మరింత ఇబ్బంది. అలాంటివారు కీటోకొనజాల్ ఉన్న షాంపూలను వాడితే మేలు. తడిస్తే తలస్నానం తప్పనిసరి అన్నారు కదా అని అతిగా చేసినా ప్రమాదమే. తలపై సహజ నూనెలు కోల్పోయి చుండ్రుకు కారణమవుతాయి. కాబట్టి, వీలైనంతవరకూ తడవకుండా చూసుకోవడమే పరిష్కారం. అలాగే తలను పొడి ఉంచుకోండి. పూర్తిగా ఆరాకే జడ వేసుకోండి. ఇంకా.. వీలైనంతవరకే స్టైలింగ్ ఉత్పత్తులకు దూరంగా ఉంటేనే మంచిది. వాటిల్లోని వేడి కురులను మరింత పొడిబారేలా చేస్తుంది. డ్రై, కలరింగ్ వంటివీ చేయకపోతేనే మేలు. □

# శ్రీకృష్ణ ఆవిర్భావ మహోత్సవం

శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తన జన్మ కర్మలు దివ్యములని, వాటిని యథార్థముగా తెలిసుకున్నవాడు భగవద్ధామాన్ని చేరుకోవడానికి శ్రీఘ్రమే యోగ్యుడవుతాడని తెలియజేసినాడు. భగవంతుని ఆవిర్భవము లేదా జన్మము సాధారణ మానవుని జన్మ వంటిది కాదు. సామాన్య మానవుడు గత కర్మలను అనుసరించి బలవంతముగా భౌతిక దేహాన్ని పొందవలసి ఉంటుంది. భగవానుడు తన ఇచ్ఛానుసారము ఆవిర్భవిస్తాడని అతని జన్మను గురించి రెండవ అధ్యాయములో చెప్పబడినది. భగవానుని ఆవిర్భవ సమయము అరుదెంచగానే నక్షత్రాలన్నీ పరమ మంగళకరము అయ్యాయి. రోహిణి నక్షత్ర ప్రభావం కూడ ప్రధానంగా ఉంది ఈ నక్షత్రము అత్యంత మంగళకరమైనదిగా భావించబడినదై నేరుగా బ్రహ్మ దేవుని పర్యవేక్షణలో ఉంటుంది. జ్యోతిష్గుణ ననుసరించి నక్షత్రాల సరియైన స్థితియే కాకుండ వివిధ గ్రహాల స్థానాలను బట్టి కూడ శుభాశుభ ఘడియలు ఇస్తాయి. శ్రీ కృష్ణ జనన సమయములో సమస్త గ్రహమండలము చక్కగా అమరి సమస్తాన్ని మంగళమయము చేస్తుంది. అన్ని దిక్కులలో అంటే తూర్పు పడమర ఉత్తర దక్షిణాలలో ప్రశాంత వాతావరణము నెలకొన్నది. శుభకర నక్షత్రాలు ఆకాశములో గోచరించాయి. సకల నగర గ్రామాలలో పచ్చిక బయళ్లలో ఎల్లరి మనస్సులలో శుభ చిహ్నాలు కనిపిం చాయి. నదులు జలపూర్ణముగా ప్రవహించాయి. సరోవరాలు కలువలతో సుందరంగా శోభిల్లాయి. అరణ్యాలు సుందరమైన పక్షులతో, నెమళ్లతో నిండిపోయాయి. అరణ్యాల్లోని పక్షులు తీయని గొంతులతో గానము చేయడము మొదలు పెట్టాయి. నెమ్మళ్ళు తమ జంటలతో నాట్యము చేయసాగాయి. వాయువు పుష్ప సౌరభాన్ని మోస్తూ మనోహరముగా వీచి సుఖస్పర్శను కలుగజేస్తుంది. బ్రహ్మణులు తమ గృహాలు యజ్ఞాలకు సుఖకరముగా అయినట్లుగా గమనించాయి.

**కృష్ణ భగవానుడి జననము ...** సర్వ జీవ హృదయాల్లో నివసించే విష్ణువు చీకటి రాత్రివేళ దేవత రూపిణియైన దేవకి ఎదుట ప్రకటితమయ్యాడు. ఆ సమయములో విష్ణు భగవానుని ఆవిర్భావాన్ని తూర్పు దిక్కున ఉదయించే పూర్ణ చంద్రోదయముతో పోల్చవచ్చును. శ్రీకృష్ణుడు కృష్ణపక్ష అష్టమి రోజు. శ్రీకృష్ణుడు చంద్రవంశములో ఆవిర్భవించాడని చెప్పడము దీనికి సమాధానము అవుతుంది. కనుక ఆ రేయి చంద్రుడు అసంపూర్ణముగా ఉన్నప్పటికీ తానే మూలపురుషుడైనట్టి చంద్రవంశములో భగవంతుని ఆవిర్భావ కారణముగా పరమానంద భరితుడయ్యాడు. కృష్ణానుగ్రహము వలన అతడు పూర్ణచంద్రుడిలాగా గోచరించాడు. చతుర్భుజములలో శంక చక్రగదాపద్మములను ధరించినవాడు,



**వసుదేవుడు బాలుడిని చూసి ఆశ్చర్యపోయినాడు:** ఆ బాలుని సాధారణ రూపాన్ని చూసి అతడు ఆశ్చర్య చికితుడయ్యాడు. అప్పుడే జన్మించిన బాలుడు అంతగా ఎట్లు అలంకృతుడు కాగలుగుతాడు? శ్రీకృష్ణుడు ఆవిర్భవించాడని వసుదేవుడు అర్థము చేసుకోగలిగాడు. భూలోకములో శిశువు ఎవ్వరు కూడా నాలుగు భుజములతో, చక్కని వస్త్రభరణభూషితడై, సమస్త లక్షణముతుడై జన్మించలేదు. పుత్రుడినే పదే పదే చూస్తూ వసుదేవుడు ఆ శుభమయ ఘడియలలో ఎటువంటి పండగ చేసుకోవాలో ఆలోచించసాగాడు. నేను బందీనై ఉన్నప్పటికి భగవంతుడు నా ఇంటిలో జన్మించాడు. అటువంటప్పుడు ఈ శుభోత్సవాన్ని నేను కోట్లానుకోట్ల సార్లు చేయవలసి ఉంటుందో కదా! అని వసుదేవడు అనుకున్నాడు. దేవాదిదేవుని ఆదేశముతో వసుదేవుడు తన పుత్రుని సూతికా గృహము నుండి తీసికొని వెళ్లడానికి సిద్ధపడ్డాడు. సరిగ్గా అదే సమయములో నంద యశోదనలకు ఒక పుత్రిక కలిగింది. ఆమె యోగమాయ. వసుదేవుడు తన పుత్రుని వర్షములో తీసుకొని పోతుండగా ఆదిశేషుడు సర్ప రూపములో అతని తల పైన పడగలనెత్తిపెట్టి వర్షం వలన ఆటకము కలగకుండా చేశాడు. యమునా తీరం చేరగానే నది పొంగుతూ నరుగుతో కనిపించింది. అంతటి భయంకర రూపంలోని నది అతడు దాటడానికి మార్గం ఇచ్చింది.

**వసుదేవుడు యమునా నదిని దాటడము:** వసుదేవుడు యమునా నదిని దాటడము వసుదేవుడు యమునా నదిని దాటి గోకులంలో నంద మహారాజు ఇంటికి వెళ్లాడు. అక్కడ గోపులందరు గాఢ నిద్రలో ఉన్నారు. ఆ అవకాశాన్ని వినియోగించుకుని అతడు నెమ్మదిగా యశోద గృహములోకి ప్రవేశించి, అక్కడ అప్పుడే జన్మించిన ఆడ శిశువుని తీసుకొని ఆమె స్థానంలో తన పుత్రుని ఉంచాడు. బాలిక స్థానంలో బాలుని ఉంచిన తర్వాత అతడు తిరిగి కంసుని కారాగార గృహానికి తిరిగి వచ్చి ఆ బాలికను దేవకిదేవి ఒడిలో ఉంచాడు. బృందావనంలో కృష్ణ జన్మోత్సవములో బ్రాహ్మణులు బాలుడికి మంగళమును చేకూర్చడానికి స్వస్తి వచనములు పలికారు. సూత, మగధ, వందీ, బిరుదావళి అనే నానారకాలైన గానములు కూడా వినవచ్చాయి. మంత్రములు,





గానముతోపాటు ఇంటా బయట భేరీ దుందుభులు మ్రోగించబడినాయి. ఈ సందర్భముగా ఆనంద తరంగాలు వ్రజమంతట ప్రతిధ్వనించాయి. తన పుత్ర జన్మోత్సవమును చేస్తున్నాడని వినగానే గోపులు ఆనంద పరవశులయ్యారు. విలువైన వస్త్రాలను కట్టుకొని, కర్ణకుండలములను కంఠాభరణములను ధరించి, పెద్ద తలపాగాలను పెట్టుకొని నానారకాలైన కానుకలతో నందుని ఇంటికి చేరారు. యశోదకు పుత్రుడు ఉదయించాడని వినగానే గోపవనితలు కూడా ఆనంద పరవశులయ్యారు. కానుకలను తీసుకొని అతి శీఘ్రముగా నంద మహారాజు ఇంటికి చేరారు. వారి కర్ణములు రత్న పథకములతో అలంకరించబడి ఉన్నాయి. వారి పెదవులు అదర రాగములతో కన్నులు కాటుకతో తీర్చిదిద్దపడ్డాయి. వారి చేతులు బంగారు గాజులతో అలంకరించబడ్డాయి. ఇంటికి చేరి శిశువును దీవిస్తూ 'చిట్టితండ్రి! నీవు చిరకాలము మ్మ పాలించెదుము గాక అన్నారు. ఆ విధంగా దీవెనలు అందిస్తూ వారు పసుపు, తైలము, పెరుగు, పాలు, జలము కలిపిన మిశ్రమాన్ని ఆ బాలుని మీద, అంతె కాకుండా అక్కడ ఉన్న వారందరి మీద చల్లారు. ఆ సమయంలో విచిత్రములైన వాయిద్యాలు మోగించబడ్డాయి. గొప్ప వనితలు వినోదాన్ని చూసిన గోపులు ఆనందించినవారై వారిపై పెరుగు, పాలు, వెన్న, నీళ్ల చల్లసాగారు. దానితో ఇరుపక్షాల వారు ఒకరిపై ఒకరు వెన్నను విసురుకున్నారు.

**బృందావన గ్రామములో సంబరాలు**: బృందావన గోపవనితలు వినోదాలను చూసి నంద మహారాజు ఎంతో సంతోషించాడు. అక్కడున్న గాయకులకు కానుకలను ఇచ్చాడు. ఆ గాయకులలో కొందరు ఉపనిషత్తులు, పురాణాల నుండి మంత్రోచ్ఛరణ చేశారు. కొందరు వంశచరిత్రను గానం చేశారు. మరికొందరు మధురమైన గానము చేశారు. అక్కడ విద్వాంసులైన బ్రహ్మణులు కూడా ఉన్నారు. పరమ సంతుష్టుడైన నందుడు వారికి నానారకాలైన వస్త్రాభరణాలను, గోవులను దానమిచ్చాడు. గోరక్షణతోనే బృందావన వాసులు ఎంత సంపన్నులైనారో ఈ సందర్భంలో గమనించదగిన విషయము. గోపులందరు వైశ్యవర్ణాన్ని చెందినట్టివారు. కృషి, గోరక్షణమే వారి కార్యాలు. చిన్న గ్రామంలో ఉన్నప్పటికీని వారు సంపన్నులై ఉండే వారిని వారి వస్త్రాభరణములు బట్టి తెలుస్తుంది. నానా రకాలైన పాలపదార్థాలు వారి వద్ద ఎంత పుష్కలంగా ఉండేవంటే ఎటువంటి నిర్బంధము లేకుండా వారు వెన్నను ఒకరిపై ఒకరు విసురుకున్నారు. పాలు, పెరుగు, వెన్న, పాలపదార్థాలే వారి సంపద, వ్యవసాయోత్పత్తుల విక్రయము ద్వారా వారు నానా రకాలైన వస్త్రాభరణ సంపదను పొందారు. ఆ విధంగా నందుడు అక్కడకు చేరిన వారందరి కోరికలను సంపూర్ణంగా తీర్చాడు. అందరిని గౌరవంగా ఆదరించి వారు అడిగినది దానముగా ఇచ్చాడు. ఇంకా నందమహారాజు తన పుత్రుడు ఎల్ల ప్పుడూ ఆనందంగా ఉండాలని ఏకైక కోరికతో ఆ సందర్భంలో విష్ణువును ఆరాధించాడు. అక్కడున్న జనులందరూ సంతోషపెట్టడానికి ప్రయత్నించాడు. ఆ బాలుడు విష్ణువుకే మూలమన్న సంగతి తెలియక నందుడు అతని రక్షణార్థమై విష్ణువును ప్రార్థిం చాడు. బల రాముని తల్లి అయిన రోహిణి దేవి మహా భాగ్యశాలి. వసుదేవుని ఆమె తనభర్తకు దూరంగా ఉన్నది. అయినా పుత్రజన్మదిన సందర్భంగా నందుని అభినందించడానికి ఆమె చక్కగా వస్త్రధారణ చేసింది. పూలమాలలతో కంఠాభరణాలతో ఇతర ఆభరణాలతో అలంకరించుకొని ఆమె అటుఇటు హడావిడిగా తిరిగింది. వైదికపద్ధతి ప్రకారం వనిత తన భర్త ఇంటిలో లేనప్పుడు చక్కగా అలంకరించుకోకూడదు. కానీ రోహిణి తన భర్త దూరంగా ఉన్నప్పటికిని జన్మోత్సవ వైభవం సందర్భంలో చక్కగా తయారైంది. కృష్ణ జన్మోత్సవ వైభవం బట్టిఆ సమయంలో బృందావనం అన్ని విధాల సంపన్నమై ఉన్నదని స్పష్టపడుతున్నది.కృష్ణుడు నంద యశోద ఇంటిలో ఆవిర్భవించాడు. కనుక లక్ష్మీదేవి బృందావనంలో తన వైభవాన్ని ప్రదర్శించడం మొదలుపెట్టింది. అంటే బృందావనం అప్పటికే లక్ష్మీదేవి విహారస్థానంలో అయినట్లుగా గోచరిస్తుంది.

**శ్రీరామ్ దాస్**

# అందమైన భుజోడి

హూందాగా,
సంప్రదాయంగా క నిపించే చీరల్లో
'భుజోడి' హ్యాండ్‌లూమ్ శారీస్ గురించి ప్రత్యేకంగా
చెప్పుకోవాలి. బెంగాలీ కాటన్ చీరలను మరిపించే
భుజోడి చీరలు మృదువుగా, సౌకర్యంగా హాయిగొలిపే
లేత రంగుల్లో తయారవుతూ ఉంటాయి.
అన్ని కాలాలకూ తగిన భుజోడి చీరలు







**చెలి చిట్కా** మజ్జిగపై పేరిననీళ్లను వృథాగా పారపోయకుండా చపాతీలపిండిలో పోసి కలపండి రుచిగా ఉం టాయి. □

# అందరికి నచ్చే దొండకాయ

దొండకాయ కూర చాలామందికి నచ్చదు. దాన్ని తినిపించాలంటే కొబ్బరి తురుము, అల్లం మిర్చి పేస్టు లాంటివి వేస్తుంటాను. వంకాయ కూరలు ఉల్లికారంతో, మసాలా దినుసులతో.. రకరకాలుగా చేస్తాం కదా! దొండకాయలతో మాత్రం అలా ఎందుకు చేయకూడదు అనిపించిందో రోజు. వెంటనే ప్రయత్నించా. బాగా కుదిరి, పిల్లలు ఇష్టంగా తిన్నారు. ఇదెంతో సులువు కూడా. ఎలా చేయాలంటే. అర కిలో దొండకాయలకు ఒక చిప్ప ఎండు కొబ్బరి, పావు కప్పు పల్లీలు, చారెడు జీలకర్ర తీసుకుని. నూనె లేకుండా వేయించాలి. కారం, ఉప్పు, పసుపు, వెల్లుల్లి రెబ్బలు జతచేసి నూరాలి. దొండకాయలను నింపుడు వంకాయల్లా చివర్లో తెగకుండా చీల్చినట్లు కోసి మరీ మెత్తగా అవ్వకుండా కాస్త ఉడికించి తీయాలి. సిద్ధం చేసుకున్న మసాలాని కాయల మధ్యలో కూరాలి. కడాయిలో కొద్దిగా నూనె వేసి సన్న సెగ మీద వేయించి, కొత్తిమీర చల్లితే సరి. ప్రత్యేకమైన రుచీ, సుమాసనలతో అందరికీ నచ్చేస్తుంది. □



# ఆరోగ్య భాగ్యం

# జీర్ణక్రియ మందగించడం -2



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

తిన్న వెంటనే చల్లనీళ్లు, కూల్‌డ్రింక్స్, డైరీ ప్రొడక్ట్స్ తీసుకోరాదు. అనవసర చింతలు వద్దు. రిలాక్సేషన్ చాలా అవసరం. ఎప్పటి కప్పుడు వండిన తాజా ఆహారం జీర్ణశక్తికి మంచిది. వేపుళ్ళు, అధిక నూనెవస్తువులు, జంక్‌ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ తీసుకోరాదు. జ్వరాలు, ఇన్ఫెక్షన్స్, ఆపరేషన్స్, ఆక్సిడెంట్స్, వ్యాధులు లోపం ఏర్పడుతుంది. రక్తహీనత, విటమిన్ల లోపం లేకుండా చూసుకోవాలి. జీర్ణశక్తి సరిగా లేకపోయినా, సమస్య ఉన్నా వెంటనే శరీరంపై తెలిసిపోతుంది. ఫుడ్ సెన్సివిటీని, ఎలర్జీని బట్టి వాటిని మానివేయాలి. **ఉదా:** వంకాయ, గ్రుడ్లు, చేపలు, గింజలు శరీరానికి ఎంత అయితే సరిపోతుందో అంతే ఆహారం తీసుకోవాలి. అవసరానికి మించి సంతృప్తి చెందిన తర్వాత కూడా తినడం జీర్ణశక్తిని మంచిది కాదు. కడుపునిండా తినరాదు. కడుపు సగం నిండేంత వరకు తిని, 1/4 భాగం నీళ్లు, 1/4 భాగం ఖాళీగా వదిలేయాలి. క్రింద కూర్చోని తినేవాళ్లు ప్రశాంతంగా కూర్చొని తినడం వల్ల కడుపు పై ప్రెషర్ పెరిగి త్వరగా జీర్ణ అవుతుంది. ఒకేసారి ఏది పడితే అది తినడం మంచిదికాదు. ఒకేసారి రెండు ఆహార పదార్థాలినన కలిపి తీసుకోవడం జీర్ణశక్తిపై ప్రభావం చూపుతాయి. ఉదా: పాలు+పండ్లు, చేపలు+పాలు, చల్లని+వేడి పదార్థాలు, అన్నం+చపాతి. ఆల్కహాల్, ధూమపానం, డ్రగ్స్, పాన్ పరాగ్‌లు, పొగాకు, కిళ్ళీలు ఎకునకవగా తీసుకోరాదు. బీన్స్,పప్పు ధాన్యాలు, గింజల్ని నానబెట్టి వండుకొని తినాలి. ఫైటిక్ ఆసిడ్ వల్ల త్వరగా జీర్ణం కావు. ఆపిల్, ఆరటి, పియర్స్, రాస్బ్రెర్రీలు, బొప్పాయి వంటి పండ్లు, పండ్ల రసాలు, సూప్స్, హెరబల్ టీ, పుదీనా, అల్లం, మసాలా టీ వంటివి తీసుకోవచ్చు. . ఆరోగ్యాన్ని చెడగొట్టే ఆహారాల్ని తింటే జీర్ణనరకియ పనితీరు దెబ్బతింటుంది. ఆహారం జీర్ణం కాక, తద్వారా శక్తి లభించక లేనిపోని అనారోగ్యాల వస్తాయి. ఎందుకంటే అందరికి అన్నీ అరగవు. ఒక్కొక్కరిలో జీర్ణక్రరియ ఒక్కో విధంగా ఉంటుంది.

**హోమియో చికిత్స :** చైనా: ఆకలి తక్కువగా ఉన్నా భోజనం దగ్గర కూర్చొని రెండు ముద్దలు తినగానే కడుపు నిండి పోతుంది. తిన్నది జీర్ణం కాక చిక్కిపోతుంటాయి.

**లైకో:** డయాబెటిస్, జీర్ణకోశ వ్యాధులున్నవారిలో కొంచెం తినగానే కడుపు నిండిపోతుంది. తిన్నది జీర్ణం కాక చిక్కిపోతుంటారు.

**లైకో:** డయాబెటిస్, జీర్ణకోశ వ్యాధులునన వారిలో కొంచెం తినగానే కడుపు నిండిపోతుంది. పొత్తికడుపులో పట్టేసినట్లు నొప్పి ఉంటుంది. పెద్ద శబ్దంతో అపాన వాయువులు వెళ్ళేవారికిది మంచి మందు.

**పల్స్:** కొంచెం తిన్నా అదే రుచి నోటిలో ఉంటుంది. కడుపులో బరువుగా ఉండి త్రేన్పులు వస్తుంటాయి.

**ఎబిస్ నైగ్రా :** తిన్న తర్వాత, టీ త్రాగిన తర్వాత కడుపులో బరువుగా గడ్డలాగా ఉన్నట్లుంటుంది.

కార్బొవెజ్: కడుపులో ఖాళీగా ఉండి కొంచెం తిన్నా గుండెలో మంట గ్యాస్ ట్రబుల్ , కడుపు నొప్పి ఎక్కువవుతుంది.

**ఇపికాక్ :** తిన్నా, చల్ల నీళ్ళు త్రాగినా పొట్ట వ్రేలాడి నట్టుండి వికారం, వాంతి వచ్చినట్లుంటుంది.

వక్స్ వామికా: మందులు ఎక్కువగా వాడేవారు, దురాల వాట్లున్నవారిలో, నిద్ర లేమిలో బాధపడే వారిలో ఆహారం జీర్ణం కాక ఇబ్బంది పడేవారికిది మంచి మందు. □

# సంతోషాన్ని ధరించండి . .

**మీ మనసు బాగోలేదా? ఏదో తెలియని వెలితిగా అనిపిస్తోందా? అసలేపనీ చేయాలనిపించట్లేదా? అయితే, ఓసారి డోపమైన్ నరడెస్సింగ్‌ను ప్రయత్నించండి. నూతనోత్సాహాన్ని తిరిగి పుంజుకుంటారు. అదెలా అంటే..**


మన చుట్టూ ఉన్న ప్రదేశాన్ని శుభ్రపరచుకున్నప్పుడు మనసంతా తేలికపడుతుంది కదా! అలానే మూడ్ బాగోలేదనుకున్నప్పుడూ, సమయం రొటీన్‌గా గడిచిపోతుందనుకున్నప్పుడూ మనల్ని మనం అందంగా తయారు చేసుకోవాలి. రెడీ అవడమంటే నగానట్రా పెట్టుకోవాలని కాదు. మనదగ్గరున్న దుస్తుల్లో మంచి రంగు, డిజైన్ ఉన్నవి ఎంపిక చేసుకుని వేసుకోవడమన్నమాట. దానికి నప్పేట్టుగా చిన్న చిన్న యాక్సెసరీలను సిద్ధం చేసుకోవాలి. ఓ మంచి పర్ఫ్యూమ్‌నూ చల్లుకోండి.. ఇలా మనకంటూ ప్రత్యేకంగా కొంత సమయం కేటాయించుకుని తయారవడం వల్ల మనలో డొపమైన్ హార్మోన్ విడుదల వుతుంది. మన ఆత్మీయులు మనకు ఏదైనా బహుమతి ఇస్తే ఎంత ఆనందిస్తామో, అలానే మన మెదడు కూడా ఫీలవుతుందట. దానివల్ల మానిసిక స్థితి మెరుగుపడుతుంది. సంతోషం, ఆత్మవిశ్వాసాలూ పెరుగుతాయి. దాంతో మనం చూడడానికి బాగుండడమే కాదు, మనసుకీ బాగుంటుంది. కలర్ సైకాలజీ ప్రకరం, ఎరుపు రంగు దుస్తులు బేసుకుంటే ఆకర్షణీయంగా కనిపిస్తామట. ఇక తెలుపు రంగు దుస్తులు, ఆలోచనా సామర్థ్యాన్ని పెంచితే, ఆకుపచ్చ రంగువి మనలో సృజనాత్మకతను పెంచుతాయట. పసుపు వర్ణ దుస్తులు సంతోషాన్ని, ఉత్సాహాన్నీ పంఎచితే, నీలం రంగు ప్రశ్శాంతతను అందిస్తాయట. కాబట్టి, మీకు నచ్చిన రంగు దుస్తులు వేసుకుని మరుసటి రోజు కోసం మరింత ఉత్సాహంగా సిద్ధమైపోండి మరి .□

# 'మల్టీ టాస్కింగ్' పేరులో..

**అమ్మాయి లంటేనే.. మల్టీ టాస్కింగ్ తేలిగ్గా చేసేస్తారు అని చాలామంది భావన. మనమూ అదే అనుకుంటాం. వంట చేస్తూనే ఫోన్ చూడడం, ల్యాప్‌టాప్‌లో ఈమెయిల్ చెక్‌చేస్తూ, న్యూ వినడం వంటివీ చేస్తాం. అంతెందుకూ..** ఉద్యోగా ప్రకటనల్లోనూ మల్టీ టాస్కర్ అయి ఉండాలి అన్న నియమాన్నీ కొన్ని కంపెనీలు పెడుతుంటాయి. అదెంత గొప్పో అనుకుంటాం కానీ, దీనివల్ల మనం మరింత ఉచ్చులోకి వెళ్తున్నామని తెలుసా ! అసలు 'మల్టీ టాస్కింగ్' అన్న పేరులోనే సరైన భావం లేదంటున్నారు నిపుణులు.

మామూలుగా ఒకేసారి రెండు మూడు పనులు చేయడం కుదరదు. అయినా, చేసునతన్నామంటే అందులో ఏదో ఒక పనిపై పూర్తి శ్రద్ధ పెట్టట్లేదని. అర్థమట. సాధారణంగా మనం ఏదైనా పని చేయాలనుకున్నప్పుడు మెదడులోని కాగిననటివ్ కంట్రోల్ నెట్‌వర్క్ అంతా కలిసి ఆ పని ఎలా చేయాలో అనదాని గురించి సమాచారాన్ని సేకరిస్తుంది. ఉదాహరణకు వంట చేయాలని అనుకుంటే అందుకు ఏం కావాల? ఎలా చేయాలి? అన్న సమాచారమంతా మెదడు విశ్లేషిస్తుంది. ఒకవేళ మనం చాలా పనులు ఒకేసారి చేయాలనుకుంటే, వాటనినంటికి సంబంధించిన సమాచారాన్నంతా ఒకేసారి విశ్లేషించలేక మెదడుపై తీవ్ర ఒత్తిడి పడుతుందట.

**మరింత నెమ్మదిస్తాం...** ఒకేసారి అనేక పనులు చేయాలనుకున్నప్పుడు మన పనిలో వేగం, కచినచతత్వం రెండూ తగ్గుతాయట. అంతేకాదు, కొన్ని పరిశోధనల ప్రకారం ఆ సమయంలో ఒత్తిడి మరింత పెరిగి, గుండె వేగం, రక్తపోటు, ఆందోళనలూ ఎరుగుతాయట. కుంగుబాటు, అధిక ఒత్తిడి కారణంగా భవిష్యత్తులో సెరిబ్రొవాస్క్యులర్ కాగ్నిటివ్ ఇంపెయిర్‌మెంట్ వంటివీ తలెత్తే అవకాశం ఉదంటున్నారు నిపుణులు సాధ్యమైనంత వరకూ ఒకసారి ఒకే పని చేయడానికి ప్రయత్నించండి. కనీసం 20 నిమిషాలపాటు అదే పనిలో ఉండేట్లు చూసుకోండి. . ఫోన్ నోటిఫికేషన్, ఈమెయిళ్లలాంటివి చెక్ చేసుకునేందుకు రోజులో ఒక నిర్ణీత సమయాన్ని పెట్టుకోండి. అనుకున్న పని పూరనతయ్యే వరకూ నోటిఫికేషన్లనుటర్న్‌ఆఫ్ చేసుకోండి. మన కళ్లెదురుగా పనికిరాని వస్తువులేమైనా కనిపిస్తున్నా కూడా దృష్టి వాటివైపు మళ్లుతుంటుంది. అలాకాకుండా ఉండాలంటే ఇంట్లో అనవసరపు వస్తువులను తీసేయండి. చుట్టూ వాతావరణం గజిబిజిగా లేకుండా ఉంటుంది. అప్పుడే చేసే పనిపై పూర్తి శ్రద్ధ పెట్టగలం. మల్టీటాస్కింగ్ చేయకుండా ఉంటాం. □





## శ్రీలంకపై స్వల్ప ఆధిక్యతలో ఇంగ్లాండ్

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌జట్టు 23 పరుగుల స్వల్ప ఆధిక్యంలో కొనసాగుతోంది. ఓల్డ్ ట్రాఫర్డ్ వేదికగా రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు 6 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. జేమీ స్మిత్ 72 పరుగులు, గస్ అట్కిన్సన్ 4 పరుగులతో క్రీజ్‌లో కొనసాగుతున్నారు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్ 18 పరుగులు, డేనియల్ లారెన్స్ 30 పరుగులు, ఓలీ పోప్ 6 పరుగులు, జోరూట్ 42 పరుగులు, హ్యారీ బ్రూక్ 56 పరుగులు, క్రిస్ వోక్స్ 25 పరుగులు చేశారు. ఇక లంక బౌలర్లలో అశిత ఫెర్నాండో 3 వికెట్లు, ప్రభాత్ జయసూర్య 2 వికెట్లు, విశ్వ ఫెర్నాండో ఒక వికెట్ పడగొట్టారు. అంతకు ముందుకు శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 236 పరుగులకు ఆలౌట్ అయింది. నిషన్ మధుష్క 4 పరుగులు, కరుణ రత్నే 2 పరుగులు, కుసాల్ మెండిస్ 24 పరుగులు, చండీమల్ 17 పరుగులు, ధనంజయ డిసిల్వ 74 పరుగులు, కమిందు మెండిస్ 12 పరుగులు, ప్రభాత్ జయ సూర్య 10 పరుగులు, మిలన్ రత్నాయకే 72 పరుగులు, విశ్వ ఫెర్నాండో 13 పరుగులు చేయగా, ఏంజెలో మాథ్యూత్ ఒక్క పరుగు కూడా చేయకుండా నిష్క్రమించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, సోయబ్ బషీర్ తలో 3 వికెట్లు, గస్ అట్కిన్సన్ 2 వికెట్టు, మార్క్ వుడ్ ఒక వికెట్ పడగొట్టారు.

## జపాన్ ఓపెన్‌లో ముగిసిన భారత్ షట్లర్ల పోరు

**న్యూఢిల్లీ:** జపాన్ సూపర్-750 బ్యాడ్మింటన్‌లో భారత్ షట్లర్లపై పెట్టుకున్న ఆశలు నీరిగారిపోయాయి. ఈ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ షట్లర్ల పోరాటం అర్ధంతరంగానే ముగిసిపోయింది. ఇప్పటికే ఈ టోర్నమెంట్‌లో భారత్ షర్లర్లు అందరూ పరాజయం పాలై ఇంటి దారి పట్టగా, ఒక్కడుముందుకెళుతున్న నేపథ్యంలో భారత్ విజయం సాధిస్తుందని వేసుకున్న అంచనాలు కూడా తల్లకిందులయ్యాయి. ఈ టోర్నీలో భారతనుండి ప్రీక్వార్టర్స్ చేరిన ఏకైక యువ షట్లర్ సతీష్ కుమార్ పోరాడి చివరకు ఓటమి చెందాడు. పురుషుల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో సతీష్ 2118, 1821, 1821తో కంట పోన్ వాంగ్‌చరొయెన్ చేతిలో ఓడిపోయాడు.

# టెస్టు క్రికెట్‌లో హీరోలు



### వరల్డ్ రికార్డు సృష్టించిన బ్యాట్స్‌మెన్
### టాప్ 5లో ఇద్దరు భారత్ ఆటగాళ్లు

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం క్రికెట్ టెస్టు మ్యాచ్‌ల సీజను నడుస్తోంది. ఒక వైపు పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కాగా, మరోవైపు ఇంగ్లండ్, శ్రీలంక మధ్య టెస్టు సిరీస్ కూడా స్టార్టయింది. ఇక టీమిండియా కూడా వచ్చే నెల నుండి బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యలంలో టెస్ట్ క్రికెట్‌చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ప్రపంచంలోని ఐదుగురు బ్యాట్స్‌మన్స్ జాబితాలో ఇద్దరు భారత్ వెటరన్ ఆటగాళ్లు కూడా ఉండటం దేశానికే గుర్తింపు వచ్చినట్లయింది. టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా టీమిండియా గ్రేట్ బ్యాట్స్‌మెన్ సచిన్ టెండూల్కర్ రికార్డు సృష్టించాడు. తన కెరీర్‌లో 200 టెస్టు మ్యాచ్‌లు ఆడగా, 329 ఇన్నింగ్స్‌లో 15,921 పరుగులు చేశాడు. ఈ సమయంలో సచిన్ 51 సెంచరీలు, 68 హాఫ్ సెంచరీలు సాధించాడు. అలాగే ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో అత్యంత విజయవంతమైన కెప్టెన్ రికీ పాటింగ్ తన దేశం కోసం 1995 నుండి 2012 వరకూ క్రికెట్ ఆడాడు. ఈ కాలంలో పాటింగ్ 168 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో 287 ఇన్నింగ్స్‌లో అతని పేరు మీద 13,378 పరుగులు నమోదయ్యాయి. ఇందులో అతని అత్యధిక స్కోరు 257 పరుగులుగా రికార్డయింది. ఈ కాలంలో పాంటింగ్ 41 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలు చేశాడు. ఇక దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు జాక్వెస్ కల్లిస్ 1995 నుండి 2013 వరకూ తనదేశం తరపున క్రికెట్ ఆడాడు. ఈ కాలంలో కల్లిస్ 166 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 288 ఇన్నింగ్స్‌లలో 13,289 పరుగులు చేశాడు. ఈ సమయంలో కల్లిస్ బ్యాట్ నుండి 45 సెంచరీలు, 58 అర్ధ సెంచరీలు నమోదయ్యాయి.

కాగా టీమిండియా మాజీ కెప్టెన్, ప్రధాన కోచ్‌గా వ్యవహరించిన రాహుల్ ద్రవిడ్ టెస్టు క్రికెట్‌లోని గొప్ప ఆటగాళ్లలో ఒకరుగా ఉన్నాడు. భారత్ తరపున 164 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ద్రవిడ్ 286 ఇన్నింగ్స్‌ల్లో 13,288 పరుగులు చేశాడు. ఇందులోద్రవిడ్ 36సెంచరీలు, 63హాఫ్ సెంచరీలు చేశాడు. ఇక టెస్ట్ క్రికెట్‌లో ప్రపంచంలోనే అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల టాప్ 5లో చివరి స్థానంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్ నిలిచాడు. తన క్రికెట్ కెరీర్‌లో మొత్తం 161 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 291 ఇనిన్నింగ్స్‌లలో కుక్ 12,472 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుండి 33 సెంచరీలు, 57 అర్ధ సెంచరీలు నమోదయ్యాయి.

## కెరీర్‌లో నీరజ్ చోప్రా అత్యుత్తమ ప్రదర్శన




### డైమండ్ లీగ్‌లో రెండో స్థానంలో స్టార్ త్రోయర్

**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా మరోసారి మెరిశాడు. తాజాగా జరిగిన లుసానె డైమండ్ లీగ్-2024లో రెండో స్థానంలో నిలిచాడు. ఈటెను 89.49 మీటర్లు విసిరిన నీరజ్ ఈ సీజనులోనే అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే ఎప్పటి లాగే ఈ సారి కూడా అతడి 90 మీటర్ల కల మాత్రం నెరవేర లేదు. గ్రెనెడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ 90.61 మీటర్లు ఈటెను విసిరి ఈ లుసానె డైమండ్ లీగ్‌లో అగ్ర స్థానాన్ని దక్కించుకున్నాడు. జర్మన్ అథ్లెట్ వెబర్ జులియన్ 87.08 మీటర్ల దూరం విసిరి మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. కాగా నీరజ్ చోప్రా రౌండ్‌ల వారీగా దూరాన్ని చూస్తే మొదటి రౌండ్‌లో 82.10 మీటర్లు ఈటెను విసిరి నాలుగో నిలిచాడు. ఆ తర్వాత వరుసగా 83.21 మీటర్లు, 83.13 మీటరులన, 62.34 మీటర్లు, 85.58 మీటర్ల ప్రదర్శన కనపరిచాడు. ఇక ఫైనల్ రౌండ్‌లో గ్రెనెడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ జావెలిన్‌ను 90.61 మీటర్లు విసరగా, నీరజ్ చోప్రా తన శక్తినంతా ఉపయోగించి 89.49 మీటర్ల దూరం ఈటెను విసిరాడు. ఇది నీరజ్ కెరీర్‌లో రెండో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. అంతకు ముందు స్టాక్ హోమ్ డైమండ్ లీగ్-2022లో 89జ94 మీటర్లు ఈటెను విసిరాడు. ఇప్పటి వరకూ అతడి కెరీర్‌లో ఈ స్టాక్ హోమ్ డైమండ్ లీగ్ ప్రదర్శనే అత్యుత్తమంగా నమోదైంది. కాగా రీసెంట్‌గా జరిగిన పారిస్ విశ్వ వ్యాప్త క్రీడలైన ఒలింపిక్స్‌లో ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన నీరజ్ పసిడి పతకాన్ని సాధిస్తాడని యావత్ భారత్ ఆశలు పెట్టుకుంది. కానీ అతడు 89.45 మీటర్లు ఈటెను విసిరి సిల్వర్ మెడల్‌కు పరిమితమయ్యాడు.




## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్ మహిళా రెజ్లర్ల పసిడి పంట

**న్యూఢిల్లీ:** సీనియర్ స్థాయిలోనే కాకుండా జూనియర్ స్థాయిలోనూ అంతర్జాతీయ వేదికపై భారత్ రెజ్లర్లు తమ పట్టు నిరూపించకుంటున్నారు. జోర్డాన్‌లోని అమ్మాన్ వేదికగా ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా మహిళల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్‌కు పసిడి పతకాల పంట పండుతోంది. ఈ విభాగంగాలో జరిగిన ఫైనల్స్‌లో బరిలోకి దిగిన భారత్ అమ్మాయిలు ఎదురులేని విజయాలు సాధించి బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు. 43 కేజీల విభాగంలో అదితి కుమారి, 57 కేజీల విభాగంలో నేహా, 65 కేజీల విభాగంలో పుల్కిత్, 73 కేజీల విభాగంలో మాన్సీ లాథెర్ ప్రపంచ ఛాంపియన్‌లుగా అవతరించారు. 45 కేజీల ఫైనల్లో అదితి 7-0తో గ్రీస్‌కు చెందిన మరియా లుజా జికికాపై గెలుపొనేహా టెక్నికల్ సుపీరియారిటీ పద్ధతిలో 10-0తో జపాన్ రెజ్లర్ సో సుత్సుయ్‌ను చిత్తు చేయడం విశేషం. 3 నిముషాల 59 సెకన్లలో నేహా జపాన్ రెజ్లర్‌పై 10 పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించింది. నిబంధనల ప్రకారం ప్రత్యర్థిపై 10 పాయింట్ల ఆధిక్యం సాధించిన వెంటనే ఆ రెజ్లర్‌ను టెక్నికల్ సుపీరియారిటీ పద్ధతిలో విజేతగా ప్రకటిస్తారు. ఇక 65 కేజీల విభాగంలో ఫైనల్స్‌లో పుల్కిత్ 6-3తో అంతర్జాతీయ తటస్థ రెజ్లర్ దరియా ఫ్రోలోవాపై నెగ్గింది. 73 కేజీల విభాగానికి సంబంధించి జరిగిన ఫైనల్స్‌లో మాన్సీ 5-0తో అంతర్జాతీయ తటస్థ రెజ్లర్ హనా పిర్స్‌కాయాపై గెలిచింది.

## 184కే భారత్ మహిళలు ఔట్
### 28 పరుగుల ఆధిక్యతలో ఆస్ట్రేలియా




**న్యూఢిల్లీ:** ఏకైక అనధికారిక టెస్టు, తొలి ఇన్నింగ్స్‌లో 184 పరుగులకే మహిళల టీమిండియా చాప చుట్టేయగా, ఆస్ట్రేలియా 28 పరుగుల ఆధిక్యత కొనసాగుతోంది. ఆస్ట్రేలియా 212 పరుగులకు ఆలౌట్ కాగా, టీమిండియా 184 పరుగులు చేసింది. ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి, లెగ్ స్పిన్నర్ ప్రియా మిశ్రా మాయాజాలానికి ఆస్ట్రేలియా ఎ జట్టు బ్యాటర్లు నిలబడలేకపోయారు. భారత్ ఎ మహిళల జట్టుతో మొదలైన ఏకైక అనధికారిక టెస్టులో ఆస్ట్రేలియా ఎ తొలి ఇన్నింగ్సలో 65.5 ఓవర్లఓ 212 పరుగులకే ఆలౌట్ అయింది. కెప్టెన్ మిన్ను మణి 54 పరుగులిచ్చి 5 వికెట్లు, ప్రియా మిశ్రా 58 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టారు. మరో వికెట్ ఎడమ చేతి వాటం స్పిన్నర్ మన్నత్ కశ్యప్ దక్కించుకుంది. ఆస్ట్రేలియా ఎ జట్టులో ఓపెనర్ జార్జియా వోల్ 71 పరుగులు, 12 ఫోర్లుతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. మైట్లాన్ బ్రౌన్ 30 పరుగులు, 2 ఫోర్లు, గ్రేస్ పార్సన్స్ 35 పరుగులు, 3 ఫోర్లుతో రాణించారు. అనంతరం బరిలోకి దిగిన భారత్ ఆస్ట్రేలియా కంటే ఘోరంగా 184 పరుగులకే చేతులెత్తేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో శ్వేత సెహ్రావత్ 40 పరుగులు, 3 ఫోర్లు, తేజల్ హసాబ్నిస్ 32 పరుగులు, 2 ఫోర్లతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేట్ పీటర్సన్ 5 వికెట్లు తీసి భారత్‌ను కోలులోలేని దెబ్బ కొట్టింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఏ జట్టు 28 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.

# ‘అనిల్’పై సెబి ఐదేళ్ల నిషేధం..

### రూ.25 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. ‘రిలయన్స్ హోమ్ ఫైనాన్స్’లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపచేస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. అనిల్ అంబానీపై సెబి రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. మరోవైపు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్‌ను కూడా సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆర్నెళ్ల పాటు నిషేధించింది. రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నిధులను మళ్లించారని సెబి తమ నివేదికలో ఆరోపించింది. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. ఆర్‌ఎఫ్‌హెచ్‌ఎల్ డైరెక్టర్ల బోరునడ నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ, వాటిని యాజమాన్యం బేఖాతరు చేసినట్లు తెలిపింది. అనిల్ ప్రభావంతో కీలక అధికారులు కావాలనే నిబంధనలను అతిక్రమించారని ఆరోపించింది. ఇతర సంస్థలు నిధుల గ్రహీతలుగా, మళ్లింపునకు మధ్యవర్తిగా వ్యవహరించాయని సెబి తెలిపింది. ఈ రుణాలు పొందిన చాలా కంపెనీలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యాయని వివరించింది. ఫలితంగా ఆర్‌ఎఫ్ హెచ్‌ఎల్ దివాలా తీసి ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం పరిష్కార ప్రణాళికకు వెళ్లాల్సి వచ్చిందని పేర్కొంది. తద్వారా పబ్లిక్ షేర్‌హెల్డర్ల పరిస్థితి దుర్భరంగా మారిందని వివరించింది. అనిల్ అంబానీతో పాటు మరికొందరు కీలక అధికారులపైనా సెబి భారీ జరిమానా విధించింది. మరికొన్ని సంస్థలపై రూ.25 కోట్ల అపరాధ రుసుము చెల్లింపునకు ఆదేశించింది. అక్రమంగా రుణాలు పొందడం లేదా రుణాలు జారీ అయ్యేందుకు సహకరించినందుకుగానూ వాటిపైచర్యలు





## లోటస్ చాక్లెట్ కంపెనీ షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 23:** లోటస్ చాక్లెట్ కంపెనీలో అంబానీ పెట్టుబడుల తర్వాత చాక్లెట్ షేర్లలో బలమైన పెరుగుదల ఉంది. శుక్రవారం ఇంట్రాడేలో కంపెనీ షేర్లు ఏకంగా 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.2,484.45కి చేరాయి. దీంతో కంపెనీ షేర్లు ఆల్ టైమ్ గరిష్టస్థాయికి చేరుకున్నాయి. గత నెల కాలంలో కంపెనీ షేర్లఓ 191 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను నమోదు చేసింది. అయితే కంపెనీ షేర్లు యేడాది కనిష్ట ధర రూ.213గా ఉంది. దీర్ఘకాలిక పనితీరును పరిశీలిస్తే, గతమూడేళ్లలో లోటస్ చాక్లెట్ షేర్లు 6300శాతానికిపైగా పెరిగాయి. 2021 ఆగస్టు 20న స్టాక్ ధర కేవలం ఒక్కోటి రూ.38.80గా ఉంది. అలాగే గత యేడాది కాలంలో షేర్లు 713 శాతం పెరిగాయి. దీంతో ఆగస్టు 23, 2023న కంపెనీ షేర్లు రూ.305.75వద్ద ఉన్న కంపెనీ షేర్ల ధర ప్రస్తుతం భారీర్యాలీ తర్వాత రూ.2400 స్థాయికి చేరుకున్నాయి. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 2023 మే నెలలో చాక్లెట్ కంపెనీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ అనేది ముఖేష్ అంబానీకి చెందిన అనుబంధ సంస్థ. లోటస్‌చాక్లెట్ కంపెనీ ప్రధానంగా చాక్లెట్లు, కోకో ఉత్పత్తులు, ఇతర సారూప్య ఉత్పత్తులను తయారు చేస్తోంది. అంబానీల కిందకు వచ్చిన తర్వాత చాక్లెట్ కంపెనీ వార్షిక లాభం రూ.4700 శాతం పెరిగింది. అలాగే కంపెనీఆదాయం 337.4 శాతం పెరుగుదలను చూసింది. మొదటి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.9.41కోట్లుగా నమోదైంది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో కంపెనీ లాభం కేవలం రూ.20 లక్షలుగా ఉంది. అలాగే మొదటి త్రైమాసి కంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.32.21 కోట్ల నుంచి రూ.141.31 కోట్లకు పెరిగింది.



## టిపిసి ఇన్ఫోటెక్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఆగస్టు 23:** టిపిసి ఇన్ఫోటెక్ కంపెనీ లిస్టింగ్ సమయంలో స్టాక్ ధర ఒక్కోటి రూ.290 వద్ద జాబితా అయ్యాయి. బంపర్ లిస్టింగ్ తర్వాత గత నెలలో షేర్లు భారీ పెరుగుదలను చూశాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ప్రస్తుతం కంపెనీ షేర్ ధర 550శాతానికిపైగా పెరిగి ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చేసింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు తమ యేడాది గరిష్ట ధర రూ.760కి చేరువలో ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. ప్రముఖభారతీయ పెట్టుబడిదారుడు విజయ్ కేడియా కంపెనీలో 11,47,500 షేర్లు ఉన్నాయి. ప్రస్తుతం కంపెనీలో కేడియాకు దాదాపు 3.65 శాతం వాటా ఉందని తెలుస్తోంది. ఈ సమాచారం ఏప్రిల్ 3 వరకు ఉన్న షేర్ హోల్డింగ్ ప్యాటర్న్ ప్రకారంగా ఉంది. ఐపిఓ సమయంలో ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందనను పొందిన ఐపిఓలో రిటైల్‌న ఇన్వెస్టర్ల కోటా 433.80 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీలో 768.89 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగం 141.29 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ప్రస్తుతం ఐపిఓ తర్వాత కంపెనీ షేర్లలో విపరీతమైన పెరుగుదలతో చాలా మంది ఇన్వెస్టర్లు పెట్టుబడి అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.




# వాణిజ్యం

## కళ తగ్గిన బులియన్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 23:** అమెరికా ఫెడ్‌రేట్ల తగ్గింపు ఊహాగానాలతో పెరిగిన గోల్డ్ సిల్వర్ ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఈ క్రమంలో శ్రావణ మాసంలో శుభకార్యాలు జరుగుతున్న వేళ ప్రజలు విరివిగా పసిడి, వెండి కొనుగోళ్లను కొనసాగిస్తున్నారు. షాపింగ్ చేసేముందు తప్పక రిటైల్ విక్రయ ధరలను అందరూ తెలుసుకోవడం ముఖ్యం. శుక్రవారం 22 క్యారెట్ల 100 గ్రాములకు ఏకంగా రూ.2000 తగ్గింపును నమోదు చేశాయి. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను గమనిస్తే, గ్రాముకు చెన్నైలో రూ.6660, కేరళలో రూ.6660, ఢిల్లీలో రూ.6675, కోల్‌కతాలో రూ.6660, బెంగళూరులో రూ.6660, కేరళలో రూ.6660, వడోదరలో రూ.6665, జైపూర్‌లో రూ.6675, మంగళూరులో రూ.6660, నాసిక్‌లో రూ.6663, అయోధ్యలో రూ.6675, బళ్లారిలో రూ.6660, గురుగావ్‌లో రూ.6675, నోయిడాలోరూ.6675 వద్ద కొనసాగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు రూ.2200 తగ్గింపును నమోదు చేసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో తగ్గిన విక్రయ ధరలను గమనిస్తే గ్రాముకు చెన్నైలో రూ.7265, ముంబైలో రూ.7265, ఢిల్లీలో రూ.7280, కోల్‌కతాలో రూ.7265, బెంగళూరులో రూ.7265, కేరళలో రూ.7265, వడోదరలో రూ.7270, జైపూర్‌లో రూ.7280, మంగళూరులో రూ.7265,నాసిక్‌లో రూ.7268, అయోధ్యలో రూ.7280, బళ్లారిలో రూ.7265గా నమోదయ్యాయి. ఇక



హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.6660గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7265గా ఉన్నాయి. అయితే వెండి కిలో రూ.300 తగ్గి రూ.91,700గా ఉన్నాయి.

## ఎయిరిండియాకు రూ.90 లక్షల పెనాల్టీ


**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఎయిరిండియా విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ శుక్రవారం పెద్దమొత్తంలో జరిమానా విధించింది. రోస్టరింగ్ విధానంలో లోపాల కారణంగా అర్హత లేని సిబ్బందితో విమాన సర్వీసులు నడిపినందుకు గానూ ఆ సంస్థకు రూ.90 లక్షల జరిమానాను విధిస్తున్నట్లు డిజిసిఎ తెలిపింది. దీంతో పాటు ఎయిరిండియా ఆపరేషన్స్ డైరెక్టర్‌కు రూ.6 లక్షలు, ట్రైనింగ్ డైరెక్టర్‌కు రూ.3 లక్షలు జరిమానా విధించింది. ఈ లోపాలపై సంస్థ ఇచ్చిన స్వచ్ఛంద నివేదికను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిజిసిఎ ఓ ప్రకటనలో వెల్లడించింది. జులై 9వ తేదీన ఎయిరిండియా ముంబై నుంచి రియాద్‌కు ఓ విమానం నడిపింది. ఆ



విమానంలో ఓ ట్రైనింగ్ కెప్టెన్‌తో కలిసి ట్రైనీ పైలట్ విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే ట్రైనింగ్ కెప్టెన్ అనారోగ్యానికి గురికావడంతో రోస్టరింగ్ విధానంలో నార్మల్ లైన్ కెప్టెన్ విధుల్లోకి వెళ్లారు. ట్రైనీ పైలట్‌కు శిక్షణ ఇచ్చే అర్హత ఈ కెప్టెన్‌కు లేదు. సిబ్బంది నిర్వహణ వ్యవస్థలో లోపాల కారణంగా ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన ట్రైనీ పైలట్, కెప్లెన్ స్వచ్ఛందంగా బేస్ మేనేజర్‌కు రిపోర్ట్ చేశారు. అనంతరం ఎయిర్‌లైన్ దీనిపై డిజిసిఎకు వాలంటరీగా నివేదిక సమర్పించింది. దీన్ని పరిశీలించిన ఏవియేషన్ రెగ్యులేటరీ, ఎయిరిండియాకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాంతాన్ని స్వల్ప లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపించాయి. దీనికి తోడు ఐటి రంగ షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీలను ఒత్తిడికి గురిచేశాయి. దీంతో ఆద్యంతం తీవ్ర ఒడుదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు చివరకు స్వల్పంగా లాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 33.02 పాయింట్లు పెరిగి 81,086.21 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 11.65 పాయింట్లు పెరిగి 24,823.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.89గా ముగిసింది. ఆటోమొబైల్ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ఐటి, లోహ, రియాల్టీ, మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 0.5శాతం నుంచి 2.5 శాతం మేర కుంగాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, కోల్ ఇండియా, టాటా మోటార్స్, సన్ ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడగా, విప్రో, ఒఎన్‌జిసి, దివీస్ ల్యాబ్స్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిసాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.